ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 26 పేజీలు: 16 వెల: 6.50

## శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన రాష్ట్ర ప్రభుత్వం

2లో



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కరచాలనం చేస్తున్న ప్రధాని మోడీ, నెతన్యాహు

## ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు బాసట

### హమాస్ దాడి అత్యంత హేయం

ముంబయి దాడులు కూడా అటువంటివే

ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ

గాజా శాంతి చర్చలకు మద్దతు- మోడీ గొప్ప స్నేహితుడు: నెతన్యాహు

**జెరూసలెం, ఫిబ్రవరి 25:** ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రెండేళ్లక్రితం జరిగిన హమాస్‌దాడి అత్యంత అమానవీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో కీలకప్రసంగం చేసిన మోడీ ఇజ్రాయెల్, భారత్‌లమధ్య ప్రాచీనకాలం నాటి సంబంధాలు పెనవేసుకుని ఉన్నాయని అన్నారు. హమాస్‌దాడిలో ప్రాణాలు పోయిన పౌరులందరికీ భారత్ తరపున ప్రగాఢ సంతాపసానుభూతి తెలియజేసేందుకు మాటలు చాలవని ఇలాంటి అమా నవీయమైన ఉగ్రదాడి అక్టోబరులో జరిగిందని, మీ బాధలు మాకు తెలుసునని, ఆ

>>2

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

పెద్దదోర్నాల వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు

లక్షలాది ఎకరాలకు సాగునీరు లక్ష్యం

రూ.456 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం

రైతుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న సిఎం



బుధవారం వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు. పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమంలో రైతులతో ముఖ్యమంత్రి ఇంట్రాక్షన్ అయ్యారు. అధికారులు సైతం వెలుగొండ ప్రాజెక్టు పట్ల శ్రద్ధ వహించి పనులు చేస్తున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పలు పర్యాయాలు వెలిగొండ ప్రాజెక్టు సందర్శించి అధికారులను, కాంట్రాక్టు సంస్థలను అప్రమత్తం చేశారు. వెలుగొండ పనులుకూడా వేగవంతంగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ పి. రాజ బాబు వెలుగొండప్రాజెక్టు పురోగతిని ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన అధికారులు, ప్రజా ప్రతినిధులు:** వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ ఎస్.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి దంపతులు తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలికాప్టర్లో 1.32గంటలకు ఫీడర్ కెనాల్ వద్దకు చేరు కోగానే రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి,

>>2



బుధవారం మార్కాపురంలో బహిరంగసభలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

సూపర్ సిక్స్ సూపర్ హిట్: సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాను. ఈ ఏడాది జూలైలోనే వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. పశ్చిమ ప్రాంత కరువు కాటకాలను సమూలంగా పారద్రోలాలని సంకల్పంతో 1996 మార్చి 5వ తేదీన వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేయడం ద్వారానే తమ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా వ్యవస్థలన్నీ నాశనమైపోయాయన్నారు. ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసి పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టును జూలైలోపు పూర్తి చేసి కృష్ణచలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తామన్నారు. పెండింగ్ పనులకు, నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి మరో రెండువేల కోట్ల రూపాయలు అవసరమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాజెక్టు కుశంకుస్థాపన చేసిన తానే పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తానన్నారు. మార్కాపురం జిల్లాలో జల జీవన మిషన్ ద్వారా రూ.1300 కోట్ల ఖర్చు పెట్టి నల్లమల సాగర్ ద్వారాఇంటింటికి తాగునీరు అందించే

>>2

## పోక్సో కేసు: నిందితునికి నాలుగేళ్ల జైలు

**శింగనమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అనంతపురంజిల్లా శింగనమల మండలం చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన ముత్యాల సంపత్ (29) ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం 4 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. అదేవిధంగా బాధితురాలికి రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**కేసు వివరాలు :** 2020 జూన్ 01 తేదీ ఉదయం సుమారు 8గంటల సమయంలో ముత్యాల సంపత్ అనే యువకుడు ఓ 15 సంవత్సరాల మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నీళ్ల అడగడం పేరుతో ఇంట్లోకి ప్రవేశించాడు. బాలిక నీళ్ల తీసుకురావడానికి లోపలికి వెళ్లిన సమయంలో నిందితుడు తలుపులు మూసి, గడియ పెట్టి ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక అరవడానికి ప్రయత్నించగా, నోరు మూసి చంపుతానని బెదిరించాడు. అనంతరం బాలిక అతని నుండి తప్పించుకుని బయటకు వచ్చి జరిగిన విషయాన్ని తన పిన్నమ్మకు తెలిపింది. వారి తల్లి దండ్రులు కూలి పనుల నుండి ఇంటికి చేరుకున్న తర్వాత అదే రోజు శింగనమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

>>2

## లండన్‌లో పెద్దాపురం విద్యార్థి మృతి



బిల్డింగ్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకొన్న యువకుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఎంబీఏ విద్యాభ్యాసం చేసేందుకు లండన్ కి వెళ్ళిన ఆంధ్ర విద్యార్థి మంటల్లో చిక్కుకొని మృతి చెందిన విషాదసంఘటన బుధవారం చోటు చేసుకుంది. పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన ఎంబీఏ చదువుతున్న అభిషేక్ (26) ఆకస్మిక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మూడు సంవత్సరాల క్రితం ఉన్నత విద్య అభ్యసించేందుకు అభిషేక్ లండన్ వెళ్ళాడు. తాను నివాసం ఉంటున్న బిల్డింగ్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకోవడంతో ఆ మంటల్లో చిక్కుకుని మృతి చెందాడు. అతనితోపాటు అదే అపార్ట్‌మెంట్లో నివాసముంటున్న వేరొక యువకుడు మంటల నుంచి ప్రాణాలతో

>>2

## గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులను 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

ఉత్తర్వులు తక్షణం అమలు చేయాలని హైకోర్టు ఆదేశం

కోర్టుకు హాజరైన సిఎస్ విజయానంద్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం హాజరయ్యారు. గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టులలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హైకోర్టుకు హాజరయ్యారు. నేడు చీఫ్ సెక్రటరీను కోర్టు ముందు హాజరు కావాలని ధర్మాసనం నిన్న ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయలేదని భావిస్తున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తాము ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టుల గురించి వివరణ కోరుతూ పిటిషన్ ఫైల్ చేశామని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు చెప్పారు. చట్టంలో ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టులు అనే వివరణ లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. డిక్షనరీ నిర్వచనం ప్రకారం చేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలు అమలు చేస్తారా? లేదా? చెప్పాలని చీఫ్ సెక్రటరీను హైకోర్టు ప్రశ్నించింది. ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని హైకోర్టు స్పష్టం చేసింది. రీజనబుల్ టైమ్ లో అమలు చేస్తామని సీఎస్ విజయానంద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వం 15 రోజులు సమయం అడిగింది. రెండు రోజులు సమయం కూడా ఇవ్వలేమని ధర్మాసనం చెప్పింది. రేపటిలోగా అమలు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రేపటిలోగా అమలు చేస్తే కోర్టుకు రావాల్సిన అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అమలు చేయకపోతే కోర్టుకు రావాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 27/2018నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్1జవాబుపత్రాల మూల్యాంకనంలో

>>2

## హెరిటేజ్‌కు, వీఎస్ఆర్ ఏవియేషన్‌కు సంబంధం లేదు



అజిత్ పవార్ ఎక్కిన విమానంతో మాకు సంబంధం ఏముంటుంది?: మంత్రి లోకేష్

**విజయవాడ.ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎటువంటి సంబంధం లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్‌కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారని బొత్స చేసిన వ్యాఖ్యలపై జగన్ గజదొంగ అని బొత్స చెబుతున్నారా

>>2

## రాష్ట్రంలో గ్రూప్-1 అధికారుల బదలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హైకోర్టు ఆదేశాలతో రాష్టంలో 26 మంది గ్రూప్ 1 అధికారులను జీఏడీకి అటాచ్ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 26 మంది అధికారులను జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో వివిధ జిల్లాల్లో పరిపాలనలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఆదేశాలతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలు బదిలీ అయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు హెడ్ క్వార్టర్స్ కు బదిలీపై వెళ్లానున్నారు.

>>2

## పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలు 20%పెంపు

**విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులకు 20% మేర జీతాల పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రాట్యుటీ రూ.2లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచనుంది. ప్రతి ఉద్యోగికి రూ.5 లక్షల కవరేజీతో కూడిన సమగ్ర గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు పీఏసీఎస్ సంఘాల నేతలు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో పీఏసీఎస్ సంఘాల నేతలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఆర్‌సీఎస్ అహ్మద్‌బాబు,

>>2

## రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో ఆధునిక గోడౌన్ల నిర్మాణం

గ్రామీణ వ్యవసాయానికి నూతన శకం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో ఆధునిక గోడౌన్లు నిర్మిస్తున్నట్లు అసెంబ్లీలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఎఐఎఫ్) కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్)ను బహుళార్థ సాధక సౌకర్య కేంద్రాలు (ఎంపిఎఫ్సీ) లుగా అభివృద్ధి చేసే కార్యక్రమంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమగ్రంగా సమాధానం ఇచ్చారు. జూన్ 2020లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రైతు భరోసా కేంద్రం (ఆర్ఎస్కే) స్థాయిలో నిల్వ. ఆరబెట్టే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా గోడౌన్లు, డ్రైయింగ్ యార్డుల నిర్మాణం జరుగుతోందని, మొత్తం రూ.504.42 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలవుతోందని పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ సదుపాయం కల్పించబడుతుందని, పిఎసిఎస్ లకు 4 శాతం వడ్డీపై 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని, 90 శాతం రుణం. 10 శాతం మార్జిన్ మనీ విధానంలో ప్రాజెక్టులు అమలవుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ మనీ కింద రూ.50.4 కోట్లు మంజూరు చేసి అందులో రూ.20 కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని, 33 సంవత్సరాల పాటు ఏడాదికి రూ.1 నామమాత్రపు అద్దెకు ప్రభుత్వ భూమి లీజుకు ఇస్తున్నట్లు, రిజిస్ట్రేషన్ ఫీజు మరియు స్టాంపు డ్యూటీ మినహాయింపు కల్పించినట్లు చెప్పారు. ఈపథకం కింద రుణాలకు ప్రభుత్వ హామీ ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 1005 ఎంపిఎఫ్సీ గోడౌన్ల పనులు ప్రారంభమై, 717 గోడౌన్లు ,అనుబంధ డ్రైయింగ్ యార్డులు పూర్తయ్యాయని, 572 గిడ్డంగుల్లో 1111 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి తేమ మీటర్లు, తూనిక బ్యాలెన్స్‌లు, డెస్క్‌టాప్‌లు సరఫరా చేసినట్లు తెలిపారు. 232 పిఎసిఎస్ లలోని 462 అసేయింగ్ కేంద్రాలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు అందించామని చెప్పారు.

26-2Pg2exHNWMJQE.qxd:26-2Pg2exHNWMJQE.qxd 1/1/02 7:23 AM Page 1





బుధవారం వెలుగొండ ప్రాజెక్టు వద్ద రైతులు అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సువరం గండి వీరారెడ్డితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

>> కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మీ, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జల వనరుల శాఖ ఉన్నతాధికారులు తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కల శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అక్కడ నుండి ఫీడర్ కెనాల్‌లోకి నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెలుగొండ ప్రాజెక్టులో జరుగుతున్న టన్నెల్ పనులు, ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల గురించి వివరించారు. ఫీడర్ కెనాల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుచుకుంటూ కెనాల్ రిటైలింగ్ వాల్ పనులను పరిశీలించారు. రోజుకు ఎంత దూరం కాలువ వాల్ పనులు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల నాణ్యత గురించి ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫీడర్ కాలువలో రైతులతో పాటు నడుచుకుంటూ రైతులు అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(పెద్దోడు), సురవరంగండి వీరారెడ్డిలతో మాట్లాడారు. బొమ్మలాపురం గండిచెరువు కింద 4500 ఎకరాల ఆయకట్టు ఉందని, గతంలో 1500 అడుగులు బోరు వేసిన నీరు ఉండేది కాదని, ఇప్పుడు 150 అడుగులకే నీరు పడుతున్నాయని, మిరప, అరటి, బొప్పాయి పంటలు పండిస్తున్నామని వివరించారు. వెలుగొండ ప్రాజెక్టు నమూనాను పరిశీలించారు. గిద్దలూరు, పోరుమామిళ్లకు వెళ్లే నీటి వివరాలను ఎస్పీ అబుతాలిం ముఖ్యమంత్రికి వివరించారు. కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, కొమరోలు మీదుగా కడప జిల్లాలోకి కృష్ణ జలాలు వెళ్తాయని అధికారులు తెలిపారు. నల్లమలలోని గుండ్ల బ్రహ్మేశ్వరం ప్రాజెక్టు గురించి కూడా సీఎం అధికారులతో చర్చించారు.



వెలుగొండప్రాజెక్టు వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

>> బాధ్యత తీసుకుంటామన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.మార్కాపురం జిల్లా ఇచ్చాం.వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం, మార్కాపురం జిల్లాను.. ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దు కామన్నారు మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్య కూడా ఉందనీ. గత పాలకులు వివాదాలతో భూ కబ్జాలకు పాల్పడ్డారని, అటువంటి సంఘటనలో పునరావతం కాకుండా రి సర్వే చేపట్టామన్నారు. రైతుల రికార్డులను తారుమారు చేస్తే సంబంధిత అధికారులను తాటతీస్తామన్నారు. వివాదం లేకుండా ల్యాండ్ రికార్డుల ప్రక్షాళన చేస్తున్నామని ఇప్పుడు సర్వే చేయించి రాజముద్రతో పాస్ పుస్తకాలు రికార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు అత్యంత భద్రంగా తయారు చేస్తున్నామన్నారు సర్వే రాళ్లపై కూడా గత పాలకులు ఫోటోలు వేసుకున్నారు. తప్పుడు రికార్డులు చేస్తే ఎవరిని ఉపేక్షి ంచం రూ.50 కోట్లతో మార్కాపురం జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు ప్రజల జీవన ప్రమాణాలు పెంచటంతో పాటు మెరుగైన పాలన కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయనీ. యువత మన దగ్గరే ఉద్యోగాలు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం రాష్ట్ర చరిత్ర మార్చాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, వరద జలాలు సముద్రంలోకి వృధాగా పోకుండా భూగర్భజలాలు పెంచుతున్నానన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా చర్యలు చర్యలు తీసుకుంటున్నామని,చెత్త నుంచి సంపద సృష్టిస్తూ అన్నీ సద్వినియోగం చేసుకునే పరిస్థితి రావాలన్నారు... 10 లక్షల పేద కుటుంబాలను ఆదుకునేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో నైవేద్యం పెట్టారు.. కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి విక్రయించారు. .. ఏ సంబంధం లేని హెరిటేజ్ పై ఇప్పుడు నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.



బుధవారం మార్కాపురంలో జరిగిన బహిరంగసభకు హాజరైన ప్రజానీకం

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, దామచర్ల జనార్దన్ రావు, బి .ఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, పలువురు జిల్లా అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

>> అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. ఈ దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్‌కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. **వారిని ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ :** ఎంపికై ఉద్యోగాలుచేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహా రంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్1 జవాబు పత్రాల మూల్యాం కనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది. అయితే గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టులలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు హైకోర్టుకు హాజరయ్యారు.

# హెరిటేజ్‌కు, విఎస్ఆర్ ఏవియేషన్‌కు సంబంధం లేదు

>> అని, జగన్‌ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్ మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్యబట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని, మంత్రులకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలన్న లోకేశ్ ఈ ఓరియెంటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చం ద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు,ఎంపీలతో జరిగే మీటింగ్‌లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే జరుగుతుందని,రాజకీయ ప్రస్తావనలేదని మంత్రిచెప్పారు.

# పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలు 20%పెంపు

>> ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ తదితరులు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పెంచిన ప్రయోజనాల అమలును ఉన్నతస్థాయి కమిటీ త్వరలో ప్రకటిస్తుందని వివరించారు. పీఏసీఎస్ ఉద్యోగుల ఇతర డిమాండ్లను కూడా కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని చెప్పారు. పీఏసీఎస్ కంప్యూటరీకరణ, ఈఆర్‌పీలో రియల్‌టైమ్ లావాదేవీలు, డైనమిక్ ఈవోడీ ప్రక్రియలు, హెచ్‌ఆర్‌ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లింపు తదితర కీలక బాధ్యతల్ని ఉద్యోగులు నిబద్ధతతో నిర్వహిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగులు విజయవాడలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసి సత్కరించారు.

# రాష్ట్రంలో గ్రూప్-1 అధికారుల బదలీ

>> సంబంధిత అధికారులను తక్షణమే విధుల నుంచి రిలీవ్ చేసి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ బదిలీల నేపథ్యంలో జిల్లాకు చెందిన అమలాపురం ఆర్‌డిఓ కొత్త మాధవి, రామచంద్రపురం ఆర్ డి ఓ దేవరకొండ అఖిల, కొత్తపేట ఆర్‌డిఓ పి శ్రీకర్ బదిలీ కానుండడంతో పరిపాలనలో తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు బాసట

>> బాధల్లో భాగం పంచుకుంటామని ప్రధానిమోడీ అన్నారు. అమాయక పౌరులను హత్యచేయడాన్ని ఈ వ్యవస్థ కూడా సమర్థించబోదని ఉగ్రవాదాన్ని ఏ సంస్థ ఏదేశంకూడా సమర్థించబోదని స్పష్టంచేసారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. గాజా శాంతి కార్యాచరణ రెండుదేశాలమధ్య సామరస్య వాతావరణానికి బాటలు వేస్తుందని, ఈప్రాంతంలోని అన్నివర్గాలకు శాంతి నెలకొనాలన్న ఆకాంక్షను నెరవేరుస్తుందన్నారు. అయితే అదేమీ అంత సులువైన మార్గం కాదని, సవాళ్లతోకూడుకుని ఉన్నదని, అయితేభారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, శాంతి సుస్థిరతకోసం చర్చలకు ప్రాధాన్యం ఇస్తుందని మోడీ అన్నారు. తాను 1950 సెప్టెంబరు 17వ తేదీన జన్మించానని, అదేరోజు భారత్ ఇజ్రాయెల్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించిందని హర్షం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్‌పై హమాస్‌చేసిన దాడులు ముంబయిలో 26/11లో జరిగిన దాడులకు పోలిక ఉన్నదని మోడీ గుర్తుచేసారు. ఆనాడు భారత్‌లో 175 మంది చనిపోగా ఇజ్రాయెల్‌లో 1200 మందికిపైగా చనిపోయారని ఆందోళన వ్యక్తంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న రక్తసంబంధాలు త్యాగాలకు ప్రతీకలని ప్రధాని అన్నారు. హిందూలోయ, జోర్డాన్‌లోయలమధ్య ఉన్న ప్రాచీన నాగరికతలకు చిహ్నంగా ఈ రెండుదేశాలు కొనసాగాయన్నారు. ఇజ్రాయెల్‌లో ఉన్న ఐరన్‌డోమ్ తరహాలోనే భారత్‌లో అన్ని వాతావరణాల్లోను శత్రుక్షిపణులు, దాడులను తట్టుకునేందుకువీలుగా సుదర్శన చక్రనిర్మాణం సాగుతోందని, ఇందుకు ఇజ్రాయెల్ పరిజ్ఞానాన్ని కూడా తోడుగా తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యప్రాచ్యం, భారత్, తూర్పు యూరోప్ ఆర్థిక కారిడార్‌ను గుర్తుచేస్తూ చైనా బెల్ట్‌రోడ్ కార్యాచరణకు ధీటుగా ముందుకు వెళుతున్నదని గుర్తుచేసారు. కొత్త ప్రపంచ మార్గాలను నిర్మిస్తున్నామని, ఇంధన పైపులైన్లు, డిజిటల్‌మౌలికవనరులు మిత్రదేశాలమధ్య కొనసాగించడమే భారత్ లక్ష్యమని అన్నారు. అంతకుముందు ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీని ఇజ్రాయెల్‌పార్లమెంట్ నెస్సెట్‌కు తోడ్కొని వెళ్లారు. ఇజ్రాయెల్‌కు గొప్పస్నేహితుడు భారతప్రధాని మోడీ అని అభివర్ణించారు. ఇజ్రాయెల్ ఇండియన్ కూటమిలో గొప్ప ఛాంపియన్ అని అన్నారు. ప్రపంచవేదికపై గొప్పనేతగా మోడీ ప్రకాశించారని కొనియాడారు. భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను గుర్తుచేసిన నెతన్యాహు ప్రధానిమోడీ తనకు స్నేహితుడికంటే ఎక్కువని ఒక సోదరుడి వంటి వారని పేర్కొన్నారు. అక్టోబరు ఏడోతేదీ జరిగిన దాడులపరంగా ఇజ్రాయెల్‌కు మద్దతుపలికిన భారత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోడీ ఇపుడు రికార్డు నెలకొల్పారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, దివంగత ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలైయాలు ప్రసంగించారు.



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# విద్యార్థి మృతి

>> తప్పించుకుని బయటపడ్డాడు ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకుడి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ విషాద ఘటనలో అభిషేక్‌కు ఊపిరాడక మృతి చెందాడని తెలియడంతో కొండయ్య పేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. అభిషేక్ తండ్రి భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఎంబీఏ పట్టా చేత పట్టుకుని తిరిగి స్వదేశానికి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు మంటల్లో చిక్కుకుని అభిషేక్ మృతి చెందాడని తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## పోక్సో కేసు: నిందితునికి నాలుగేళ్ల జైలు

>> ఫిర్యాదు మేరకు సింగనమల పిఎస్‌లో సిఆర్ నెంబర్ 137/2020, యు/ఎస్ 354(ఎ), 506 ఐపిసి, సెక్షన్ 7 ఆర్/డబ్ల్యూ 8 ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్‌హెచ్‌ఓ రాంభూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ మస్తాన్ గౌరవ ఫోక్సో ప్రత్యేక సెషన్స్ న్యాయస్థానం, అనంతపురంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు:** అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు న్యాయమూర్తి చిన్నబాబు ఈ కేసులో మొత్తం 7 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో 25.02.2026న నిందితుడికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.4,000 జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి రూ.50,000 పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును స్పెషల్ పి.పి ఎస్. లక్ష్మినారాయణ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

**పోలీసు అధికారుల కృషి:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సిఐ ఎస్.విజయ భాస్కర్ గౌడ్, శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసులు, కానిస్టేబుల్ బి.రామ మోహన్, శింగనమల ప్రాసెస్ పిసి సి.గంగాధర్ సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచి, నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేశారు. వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## వారం - వర్జ్యం

26-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
దశమి రా.12.34
మృగశిర మ.12.11
వర్జ్యం : రా.8.07-9.37
దు.ఉ.10.24-11.11, 2) మ.3.07-3.54
శుభసమయం : ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పువహించుట చాలా అవసరము. వ్యాపారములకు ప్రోత్సాహము.

**వృషభం:** విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. పనుల యందు శ్రద్ధాసక్తులు.

**మిథునం:** వినోదమును, సౌకర్యమును కలిగించే వస్తువులను, పూజలకు, దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

**కర్కాటకం:** ఎంతోకాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కారమవుతాయి. ప్రకటనలు లాభిస్తాయి.

**సింహం:** మీ ఆలోచనలు కార్యరూపాన్ని సంతరించుకుంటాయి. ఆర్థికపరమైన అంశాలు కొంతమేర ఆశాజనకంగా ఉంటాయి.

**కన్య :** వృత్తిలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళే సంపూర్ణంగా న్యాయం చేయరు.

**తుల:** కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కారదశకు చేరుకుంటాయి.

**వృశ్చికం:** చిన్నచిన్న సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కళాత్మక వస్తువులకు అధిక వ్యయం చేసి కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** వ్యాపారములో చేసే మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. స్థిరాస్తు లను కొనుగోలు చేసే ఆలోచన ఫలిస్తాయి.

**మకరం:** వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు. ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యము పొందుతారు.

**కుంభం:** కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారము అనుకూల దిశలో పయనిస్తాయి.

**మీనం:** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించ వలసి వస్తుంది. మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పునర్వికకు మంత్రి లోకేశ్ అండ చిన్నారికి భారీ సాయం

**విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఎంఏ టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్వికకి ఆంధ్రప్రదేశ్ విద్య. ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రూ.6 కోట్ల సమష్టి సాయం ప్రకటిం చారు. గత కొన్ని రోజులుగా చిన్నారి పునర్విక ఆరోగ్యం కోసం సోషల్ మీడియాలో లక్షలాది మంది ఒక మానవతా సైన్యంగా ఏర్పడి నిధులు సమకూరుస్తున్నారు. పోస్టుల ద్వారా పునర్విక కుటుంబానికి నైతిక మద్దతు తెలుపుతున్నారు. శీలీతి టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక ఎంతో ధైర్యంగా ఈ వ్యాధితో పోరాడుతోంది. చిన్నారిని రక్షి ంచుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఇంజక్షన్. చిన్నారి పట్ల స్పందించిన ప్రతి హృదయం రూ.10 కోట్ల విరాళాలు సేకరించింది. ఇంకా కావాల్సిన రూ.6 కోట్లు మంత్రి నారా లోకేశ్ సమకూరుస్తామని ప్రకటించారు. పున ర్విక పాప ఆరోగ్యం కోసం విరాళాలు ఇచ్చిన వారు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన వారు, ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పునర్విక తల్లిదండ్రులకు తనవంతు సహాయం రూ.6కోట్లు అందజేసి, చిన్నారి పరిపూర్ణఆరోగ్యవంతురాలుఅయ్యేందుకు జరిగే చికిత్సకు సహకరించే చర్యలుతీసుకోవాలని తన సిబ్బందికి మంత్రి లోకేశ్‌ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజారోగ్యంలో అలసత్వం వద్దు

## నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు

## శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిరక్ష ్యం వహించొద్దని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో అలసత్వంతో వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.బుధవారం సీఎం చంద్రబాబు తన మజిలీ కార్యాలయం నుంచి శ్రీకాకుళం జిల్లాలో డయేరియాపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామన్నారు. వీరిద్దరి వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డయేరియా వ్యాధి నివారణకు ప్రజారోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గానే సమీక్షలో పాల్గొని కీలక సమాచారంతెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీనింగ్ చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షణ, సర్వే చేయడం, వ్యక్తిగత శుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి నారాయణ వర్చువల్ సమావేశంలోనే సీఎం చంద్రబాబుకు వివరించారు. డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు పరామర్శించామని సీఎం చంద్రబాబుకు వివరించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీకాకుళం డయేరియా ఘటనని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఆ నగర మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు వేసింది.

విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించి డయేరియా ప్రబలడానికి కమిషనర్ కారణమయ్యారని చర్యలు తీసుకుంది. ఉన్నతాధికారుల నివేదిక తర్వాత కమిషనర్ కూర్మారావును సస్పెండ్ చేస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన 3 రోజుల్లో 76 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట పరిసర ప్రాంతాల్లో డయేరియా విజృంభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం 76 మంది ఆసుపత్రుల పాలయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరిది అనుమానాస్పద మృతిగా అధికారులు చెప్తున్నారు.

# 25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న 26 మంది డీఎస్పీలను ప్రభుత్వం వెనక్కు రప్పించింది.వీరందరు రాజధానిలోని పోలీసు హెడ్ క్వార్టర్‌లో రిపోర్టు చేయాలంటూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.వీరంతా 2018లో గ్రూప్-1 సర్వీసు ద్వారా నేరుగా డీఎస్పీ(సివిల్)లు నియమితులయ్యారు.అయితే హైకోర్టు గ్రూప్-1 సర్వీసులపై విచారణలో ఉన్న ఒక కేసులో భాగంగా వీరందరిని అంతగా ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమించాలని ఆదేశించింది.ఈ ఆదేశాలు అమలు చేయలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను బుధవారం న్యాయస్థానానికి పిలిపించింది. గురువారం లోగా తమ ఆదేశాలను పాటించకుంటే మరో కోర్టు రావాలని ఆజ్ఞాపించింది.దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.భాను ప్రకాశ్ రెడ్డి(విజయవాడ),గీతారెడ్డి(గూడురు), శ్రీకాంత్ ఎలిశెట్టి( రాజమండ్రి), వల్లెం విష్ణు స్వరూప్(పరవాడ), పైడికాల్వ సాయి ఈశ్వర యశ్వంత్, పెసరు సింధు ప్రియ, దేవినేని పవన్‌కుమార్(విజయవాడ), బలగా హేమంత్‌కుమార్(ధర్మవరం) గుంద్రే భవ్యారెడ్డి(బొబ్బిలి), బిట్రా రఘువీర్(రామచంద్రాపురం), సయ్యద్ మోహ్మద్ అజీర్(నగరి), గుండదేసి భానోదయ (గుంటూరు), కె.అరవింద్(గుంటూరు), జీఎస్ సాయిప్రశాంత్( రామచంద్రాపురం), బిఎల్ఎన్ జగదీశ్,తాళ్లూరి విద్యాశ్రీ(అవనిగడ్డ), జీ,శ్రీవేద(నర్సాపురం),పి.భావన(పీసీఎస్), రాజా చప్పిడి( మచిలీపట్నం),ఎస్ఎస్ అహ్మద్), కాశీబుగ్గ, కొలికిపూడి ప్రమోద్(ఆళ్ళగడ్డ),వీసా ధీరజ్ వినీల్(గుడివాడ),ఎ.బి.ఎస్ పృద్వీతేజ, మద్రిపాటి హేమలత(ఆదోని),సాకే మహేంద్ర (మదనపల్లి)లను పోలీసు ప్రధాన కార్యాలయానికి వచ్చి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000025474, విన్నామల చెంగమ్మ, విన్నామల రాఘవయ్య | 16-ఆగస్టు-24 8,60,131/- రూపాయలు ఎనిమిది లక్షల అరవై వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట ఉప జిల్లా, పెళ్లకూరు మండలం, ఇంగారంపేట గ్రామ పంచాయతీ, మోదుగులపాలెం గ్రామం, గ్రామ నాథం S.No. 501 ఆ స్థలంలో నిర్మించబడిన RCC ఇంటి అసెస్‌మెంట్ నెం.274, విద్యుత్ సర్వీస్ నెం.361142000197, D.No. 3/274 మరియు 28 అంకణాలు లేదా 224 చదరపు గజాల మధ్య ఉన్న ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించబడిన RCC ఇల్లు 514 చదరపు అడుగులు మరియు ఆ ఇల్లుకు అమర్చిన తలుపులు తలుపు ఫ్రేములు, వెంటిలేషన్లు, అన్ని గృహోపకరణాలు మరియు ఆ ఇంటి ప్రవేశ ద్వారం మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు. తూర్పు: రోడ్డు, పడమర: స్మర్తి మజెమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: గోను రఘు ఇంటి స్థలం, దక్షిణం: గంధం రాజు ఇంటి స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000041263, చెంబేటి మారయ్య, చెంబేటి చెంగమ్మ | 29-ఏప్రిల్-25 10,67,177/- రూపాయలు పది లక్షల అరవై ఏడు వేల నూట డెబ్బై ఏడు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి రెవెన్యూ జిల్లా నాయుడుపేట ఉప జిల్లా పొల్యూరు మండలం చెన్నప్పనాయుడుపేట గ్రామ పంచాయతీ చెన్నపనాయుడుపేట రెవెన్యూ గ్రామం నల్లగుండ్ల కండ్రిగ గ్రామ నాథం సర్వే నం. 148-2 ఆ ఇంటి స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం అసెస్‌మెంట్ నం. 289 విద్యుత్ సర్వీస్ నం. 0069 కొలత 33 అంకణాలు లేదా 268 చదరపు గజాల స్థలంలో నిర్మించిన భవనం 546 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఆ భవనం 546 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమర్చిన తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు వెంటిలేషన్లు అలమరాలు విద్యుత్ వైరింగ్ సాధారణ ప్రవేశం మరియు నిష్క్రమణ అన్నీ ఈజ్‌మెంట్ హక్కులు మరియు అన్నీ భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు దానిపై తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: నిండలి కృష్ణయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660002287403 & 22660001082188 ఎలిక ఈశ్వరమ్మ, ఎలిక సింగ రాజు | 27-ఆగస్టు-25 2,69,589/- రూ. రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై తొమ్మిది మాత్రమే & 7,78,945/- రూ. ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల ఆర్‌ఓ. గవినివారిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం గవినివారిపాలెం గ్రామం డోర్ నెం 274 విస్తీర్ణం ఎక. 0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల స్థలం అసెస్‌మెంట్ నెం 886 సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉన్న ఇల్లు మరియు స్థల ఆస్తి విస్తీర్ణం ఎకరాల 0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాలు లేదా 162.62 చదరపు మీటర్ల స్థలం అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో కూడిన 420 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: యెలికా వీరయ్య ఇంటి స్థలం, ఉత్తరం: యెలికా పెద్ద వీరయ్య ఇంటి స్థలం, దక్షిణం: యెలికా పెద్ద వీరయ్య ఇంటి స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 21660000651457, వెందోటి సుధ, వెందోటి శ్రీనివాసులు రెడ్డి | 22-ఆగస్టు-25 11,87,611/- రూ. పదకొండు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల పదకొండు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి ఉప జిల్లా, బాలయపల్లి మండలం జయంపు గ్రామ పంచాయతీ, జయంపు గమనాథం, జయంపు గ్రామ రెవెన్యూ సర్వే నం. 169, RCC బిల్డింగ్ అసెస్‌మెంట్ నం. 11 మరియు ఆ భవనంపై ఉన్న స్థలం 224 చదరపు గజాలు లేదా 28 అంకణాల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు ఆ ఇంటి విద్యుత్ మీటర్, ముఖ్యమైన గృహోపకరణాలు, ఇంటి తలుపు నం. 2-425, విద్యుత్ సర్వీస్ నం. 3621112001147, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 425 మరియు ఆ భవనంపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు. (రిజిస్టర్డ్. రెక్టిఫికేషన్ డీడ్ తేదీ 24-09-2019/డాక్యుమెంట్ నం. 2509/2019 ప్రకారం శ్రీ వి. శ్రీనివాసులుకు అనుకూలంగా) తూర్పు: నాగూరు బాషా ఇల్లు ప్రస్తుతం రోడ్డు, పశ్చిమం: వెందోటి సుబ్బారామిరెడ్డి ఇల్లు, ఉత్తరం: అయినపర్తి రఘుస్వామి ఇల్లు, దక్షిణం: వెందోటి అశోక్ రెడ్డి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 21660000719161, జయంపు రమేష్, వి అరుణ | 18-జులై-24 9,19,666/- రూపాయలు తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల అరవై ఆరు మాత్రమే 17-జులై-24 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేదీ 01-11-2020/డాక్యుమెంట్ నం. 993/2020 ప్రకారం శ్రీ రమేష్ కు అనుకూలంగా) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా వెంకటగిరి ఉప జిల్లా బాలాయపల్లి మండలం జయంపు గ్రామ పంచాయతీ జయంపు గ్రామం సర్వే నం. 169 పాత అసెస్‌మెంట్ నం. 193 కొత్త అసెస్‌మెంట్ నం. 278 ఇల్లు మరియు ఖాళీ స్థలం సరిహద్దులో ఉంది. 25 అంకణాలు లేదా 200 చదరపు గజాల మధ్య ఖాళీ స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన ఎసిసి ఇంటి కొలత 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఆ ఇంటి విద్యుత్ సర్వీస్ నం. 3621112000087 తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు అన్ని సౌలభ్య హక్కులు మరియు ప్రస్తుతం డోర్ నంబర్. 3-15 విద్యుత్ సర్వీస్ నం. 3621112000087 మరియు ఆ ఇంటి అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు దానిపై ఉన్నాయి. తూర్పు: పోకూరు సాయిరాం ఖాళీ స్థలం, పశ్చిమం: వేందోటి చిన్న మల్లారెడ్డి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వెడిచర్ల రామచంద్రయ్య ఖాళీ స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 22660000129649 & 22660001430174, గట్టినేని పూర్ణిమ, గట్టినేని శ్రీనివాస రావు | 27-మే-25 9,57,491/- రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల తొంభై ఒకటి మాత్రమే 26-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు Sd H/O నాగులుప్పలపాడు గ్రామం ఓబనపాలెం పంచాయతీ ప్రాంతం S No 254 ప్రస్తుతం D No 149 ఆస్తి సరిహద్దుల పరిధిలో 0-07 1½ సెంట్లు లేదా 363 చదరపు గజాల స్థలం తూర్పు: పోలినేని కోటయ్య భూమి, పశ్చిమ: పంచాయతీ రోడ్, ఉత్తరం: ఉప్పటూరి వెంకట్రావు స్థలం, దక్షిణం: మాచవరం డొంక

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 22630000044848, ద్వారం రామి రెడ్డి, ద్వారం ఆదిలక్ష్మి | 28-మే-25 9,60,847/- రూపాయలు తొమ్మిది లక్షల అరవై వేల ఎనిమిది వందల నలభై ఏడు మాత్రమే 27-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా ఒంగోలు Rd అమ్మనబ్రోలు Sd చిన్నగంజాం మండలం చిన్నగంజాం గ్రామం H/O రాజు బంగారుపాలెం పంచాయతీ ఏరియా ఎస్.నెం 295/1 ఆస్తి సరిహద్దుల పరిధిలో ఎక.0-01 1½ సెంట్లు లేదా 72.6 చదరపు గజాల స్థలంలో అన్ని హక్కులు కలిగి ఉంది. ఐటమ్ నం.2: ప్రకాశం జిల్లా, ఒంగోలు Rd, అమ్మనబ్రోలు ఎస్‌డి చిన్నగంజాం మండలం చిన్నగంజాం గ్రామం H/O రాజు బంగారుపాలెం పంచాయతీ ప్రాంతం ఎస్.నెం 295/1 డోర్ నెం 3-82 దగ్గర Ac 0-01 1½ సెంట్లు లేదా 72.6 చదరపు గజాల స్థలం సరిహద్దుల లోపల ఎక.0-01 1/2 సెంట్లు లేదా 72.6 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పున Ac 0-01 1/2 సెంట్లు లేదా 72.6 చదరపు గజాల స్థలం: 1) R మరియు B రోడ్డు 2) R మరియు B రోడ్డు, పశ్చిమం: 1) వాటంబేటి ఐసవయ్య ఖాళీ స్థలం కొంత ఇంటి గోడ వరకు 2) వాటంబేటి ఐసవయ్య ఇల్లు, ఉత్తరం: 1) వాటంబేటి ఐసవయ్య ఇల్లు, ఉత్తరం: 1) వాటంబేటి 2) ద్వారం రామిరెడ్డి స్థలం, దక్షిణం: 1) ద్వారం ఆది లక్ష్మి స్థలం 2) శ్రీరాములు ఆలయం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 22660001010605, ఉప్పుగుండూరి రాంబాబు, ఉప్పుగుండూరి శ్రీదేవి | 27-మే-25 14,60,957/- రూపాయలు పద్నాలుగు లక్షల అరవై వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే 26-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా-ఒంగోలు ఆర్.డి-అమ్మనబ్రోలు ఎస్.డి-నాగులుప్పలపాడు మండలం-ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ ప్రాంతం ఎస్.నం. 85/2-డోర్ నెం. 11-114-అసెస్‌మెంట్ నెం. 1382-ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 189.5 చదరపు గజాల స్థలం, దీనిలో 915 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: గుమ్మడి శ్రీహరి కోస్తం - ఈ వైపు 36.6 అడుగులు, పశ్చిమం: గ్రామ పంచాయతీ రోడ్డు - ఈ వైపు 36.6 అడుగులు, ఉత్తరం: షేక్ పుల్లా సాహెబ్ ఖాళీ స్థలం - ఈ వైపు 46.6 అడుగులు, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు - ఈ వైపు 46.6 అడుగులు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 22630000067584, షేక్ సిలార్ సా, షేక్ మదార్ సాహెబ్ షేక్ మారీమ్ బీ | 24 అక్టోబర్-25 6,25,209/- రూ. ఆరు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల తొమ్మిది మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పల్నాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రీ జిల్లా పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లిమిట్స్ దాచేపల్లి మండలం తంగెడ గ్రామ పంచాయతీ ప్రాంతం పరిధి తంగెడ రెవెన్యూ గ్రామం 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న సెమీ ఫినిష్ ఆర్‌సిసి పైకప్పు రెసిడెన్షియల్ భవనం, తంగెడ రెవెన్యూ గ్రామం యొక్క డి నెం 111/5ఎ మరియు 1020/1లో సరిహద్దుగా ఉంది: తూర్పు: బీరవల్లి రామకృష్ణారెడ్డి ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: బొల్లా పెద లచ్చిరెడ్డి స్థలం, దక్షిణం: సాలి లక్ష్మయ్య స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 23660000428094 & 24660002206036, మడిగని విజయలక్ష్మి, మడిగని సునీల్ | 15 -మే-25 8,18,594/- రూపాయలు ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల తొంభై నాలుగు మాత్రమే 15-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చీరాల S.R.O, తేది: 29-01-2022 యొక్క ఆస్తి నెం.680/2022) బాపట్ల జిల్లా-చీరాల S.D-చీరాల మండలం -ఈపురుపాలెం గ్రామం S.No 240/3 -ఈపురుపాలెం పంచాయతీ పాత బ్లాక్ నెం.6-డోర్ నెం. 6-31-అసెస్‌మెంట్ నెం.940-ప్రస్తుత డోర్ నెం.5-117-అసెస్‌మెంట్ నెం. 1117 ఆస్తి సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల A.C.0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాలు లేదా 161.84 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 1000 చదరపు అడుగుల అస్బెస్టాస్ ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్, పశ్చిమం: కొమ్మనబోయిన కోటేశ్వరమ్మ స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: కొమ్మనబోయిన మంగమ్మ స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 23660000558169, సూరద కృపావతి, సూరద జగన్నాదం | 11-జూన్-25 6,22,897/- రూపాయలు ఆరు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల తొంభై ఏడు మాత్రమే 04-జూన్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల S.R.O యొక్క ఆస్తి నెం. 1921/2023, తేదీ 07-03-2023 బాపట్ల జిల్లా బాపట్ల R.D-అడవి గ్రామ పంచాయతీ-అడవి గ్రామం డి.నం. 488/1A1B విస్తీర్ణం 0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు-డోర్ నెం. 8-3బి-అసెస్‌మెంట్ నెం. 521-Rcc ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల విస్తీర్ణం Ac 0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.4 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 221 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు మరియు 180 చదరపు అడుగుల Ac సిట్ అవుట్ మరియు 36 చదరపు అడుగుల Ac బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో. తూర్పు: ఉనవిల్లి దానియేల్ ఇంటి స్థలం, పశ్చిమం: నీలం బుజ్జి బాబు ఇల్లు, ఉత్తరం: మైలిపిలి వెంకన్న ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001164533, ఏనుమల వెంకటేశ్వరమ్మ, ఏనుమల మహేశ్వరరావు | 06 ఆగస్టు-25 7,78,850/- రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(బాపట్ల S.R.O, Dt.09-06-2023 యొక్క నం.4831/2023 కలిగిన స్థిరాస్తి యొక్క మొత్తం అదంతా) బాపట్ల జిల్లా-బాపట్ల R.D. -గోవినివారిపాలెం గ్రామ పంచాయతీ D.No. 86/12 విస్తీర్ణం 266.2 చదరపు గజాల స్థలం-ఇక్కడ డోర్ నం. 2-71-2 అసెస్‌మెంట్ నం. 1091-అక్కడి ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 266.2 చదరపు గజాల విస్తీర్ణం లేదా 233.608 చదరపు మీటర్ల విస్తీర్ణం, దీనిలో 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఇల్లు మరియు 66 చదరపు అడుగుల విస్తీర్ణం Ac బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: ఖాళీగా ఉన్న యెన్నల సునీత స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: యెమ్మల వెంకటేశ్వరమ్మ ఇంటి స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001288809, లామ శేఖర్ బాబు, లామ నిరీక్షణ | 27-మార్చి -25 7,87,208/- రూపాయలు ఏడు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల ఎనిమిది మాత్రమే 26-మార్చి-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(అమ్మనబ్రోలు S.R.O Dt.22-05-2023 యొక్క Regd. సెటిల్‌మెంట్ డీడ్ నెం.1126/2023 ప్రకారం) ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు S.D-నాగులుప్పలపాడు మండలం -మట్టిగుంట గ్రామ పంచాయతీ-మట్టిగుంట గ్రామం S.No. 151/3-డోర్ నెం. 1-34-అసెస్‌మెంట్ నం.29-RCC హౌస్ మరియు సైట్ సరిహద్దులు: సరిహద్దుల పరిధిలో 145.2 చ.గజాల సైట్, ఇందులో 763 Sq.Ft Roc బిల్డింగ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్యం హక్కులతో. తూర్పు: ACC హౌస్, రావూరి యేసుదాసు సైట్, పశ్చిమం: లామా సుబ్బారావు యొక్క ACC హౌస్, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: RCC హౌస్, రావూరి జాన్ సైట్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001691730, కొండిపాక రత్నయ్య, కొండిపాక రత్నమ్మ | 22-ఆగస్టు-25 6,82,683/- రూ. ఆరు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల ఎనభై మూడు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా-వెంకటగిరి సబ్-రిజిస్ట్రేషన్-డక్కిలి మండలం-డి.ఉప్పరపల్లి పంచాయతీ మరియు గ్రామం-సర్వే నం. 15-ఆర్.సి.సి. ఇల్లు అసెస్‌మెంట్ నంబర్ 176-ఎ.సి.సి. షీట్ వరండా మరియు ఖాళీ స్థలంలో హెచ్‌డి నం.1-176 ప్రకారం సరిహద్దులో: 92.88 చదరపు గజాల విస్తీర్ణం లేదా 11.61 అంకణాల స్థలం, దానిలో నిర్మించబడిన ఆర్.సి.సి. ఇల్లు 208 చదరపు అడుగులు మరియు 368 చదరపు అడుగులు ఎ.సి.సి. షీట్ వరండా నిర్మాణాలు మరియు ఫిక్చర్లతో సహా తూర్పు: వీధి, పడమర: వీధి, ఉత్తరం: చేమూరు రామూర్తి ఇల్లు, దక్షిణం: చేమూరు వెంకటేశ్వర్లు ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001970835, అద్దూరి యేసుబాబు, అద్దూరి సునిత | 08 అక్టోబర్-25 5,77,110/- రూ. ఐదు లక్షల డెబ్బై ఏడు వేల నూట పది మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం ప్రకాశం D అమ్మనబ్రోలు Sd చినగంజాం గ్రామం సర్వే నం 290-8 చినగంజాం సబ్ అర్బ్ రాజుబంగారుపాలెం గ్రామం డోర్ నెం 1-60-1 అసెస్‌మెంట్ నెం 1010 ఆర్‌సిసి భవనం మరియు సైట్ సరిహద్దుల లోపల 132 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన ఆర్‌సిసి భవనం 216 చదరపు అడుగులు తూర్పు: రోడ్డు, పడమర: ఒంటినేని శ్రీను ఆస్తి, ఉత్తరం: బాపట్ల సుబ్రహ్మణ్యం ఆస్తి, దక్షిణం: కుప్పల నాగార్జున రెడ్డి ఆస్తి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002069714, మంచాల వెంకటరావు, మంచాల రమాదేవి | 08 అక్టోబర్-25 5,83,280/- రూ. ఐదు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల ఎనభై మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(అమ్మనబ్రోలు S.R.O, Dt.26-09-2023 యొక్క రిజి.సెటిల్ డీడ్ నం. 2463/2023 షెడ్యూల్ ప్రకారం) బాపట్ల జిల్లా-చినగంజాం మండలం - ప్రకాశం D-అమ్మనబ్రోలు Sd-చినగంజాం గ్రామం సైట్. నెం. 290-8-చినగంజాం శివారు రాజుబంగారుపాలెం గ్రామం డోర్ నెం. 2-103-అసెస్‌మెంట్ నెం. 164-Rcc భవనం మరియు సైట్ సరిహద్దులో 132 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన Roc భవనం తూర్పు: రోడ్డు, పడమర: యల్లమొల్లి సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: మంచాల దుర్గా ప్రసాద్ ఆస్తి, దక్షిణం: అద్దూరి పోలయ్య ఆస్తి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002188420, పమిడి నాగరాజు, పమిడి రంగనాథ్, పమిడి పద్మావతి, పమిడి సరళ | 07 మార్చి-25 10,65,463/- రూపాయలు పది లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు మాత్రమే 24-ఫిబ్రవరి-2025 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి ఉన్న ఇంటి నెం. 19-344 ఉరవకొండ గ్రామం & మండలం ఉరవకొండ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉంది. ఇంటి నెం. 19-344 సర్వే నెం. 510 విస్తీర్ణం Ac. 69 29 చదరపు గజాలు. తూర్పు నుండి పడమర వరకు కొలతలు 36.9 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 16.9 అడుగులు. మొత్తం వైశాల్యం Ac. 69.29 చదరపు గజాలు. తూర్పు: రాస్తా, పశ్చిమం: సందు రాస్తా, ఉత్తరం: డ్రైవర్ సంజన యొక్క D. నెం. 19-344 ఇల్లు, దక్షిణం: రేణుకమ్మ బహిరంగ స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002406562, తోటపల్లి యలమంద, తోటపల్లి అంజనా దేవి | 22-ఆగస్టు-25 6,92,440/- రూ. ఆరు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల నలభై మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా-ఒంగోలు ఆర్‌డి అమ్మనబ్రోలు S.D-నాగులుప్పలపాడు మండలం-అమ్మనబ్రోలు గ్రామ పంచాయతీ హరిజనవాడ ఏరియా S.No. 700-డోర్ నం. 7-114-ఇల్లు మరియు సైట్ సరిహద్దులు: 242 చదరపు గజాల స్థలం, ఇందులో 748 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లుతో అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో. తూర్పు: అల్లం సరోజిని ఇల్లు, పశ్చిమం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: అవులూరి రమాదేవి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: తోటపల్లి రవి ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 23660002405873, సయ్యద్ జానీ బాషా, సయ్యద్ మాలిన్ | 18-ఆగస్టు-25 7,07,320/- రూ. ఏడు లక్షలు ఏడు వేల మూడు వందల ఇరవై మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా-ఒంగోలు ఆర్.డి. అమ్మనబ్రోలు ఎస్.డి.-నాగులుప్పలపాడు మండలం-అమ్మనబ్రోలు గ్రామం S.No. 214/2A2-అమ్మనబ్రోలు గ్రామ పంచాయతీ-ముస్లిం ప్రాంతం - సరిహద్దుల లోపల బౌండ్ ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం Ac.0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాల స్థలం, దీనిలో 576 చదరపు అడుగుల Acc ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో తూర్పు: సయ్యద్ మున్నా ఇల్లు, పశ్చిమం: ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం, ఉత్తరం: ప్రభుత్వ భూమి, దక్షిణం: పంచాయతీ రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000378275, కొండా రెడ్డి రాజేష్, కొండా రెడ్డి రత్నకుమారి | 11-జూన్-25 7,17,348/- రూపాయలు ఏడు లక్షల పదిహేడు వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే 04-జూన్-25 నాటికి. | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా-బాపట్ల R.D-H/O గవినివారిపాలెం కావూరివారిపాలెం గ్రామ పంచాయతీ - గవినివారిపాలెం గ్రామం D.No.94/2- విస్తీర్ణం 98 చదరపు గజాల స్థలం డోర్ నెం.2-00 అసెస్‌మెంట్ నెం. 1068-Rcc ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 98 చదరపు గజాల విస్తీర్ణం లేదా 81.93 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 460 చదరపు అడుగుల Roc భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: పంచాయతీ రోడ్డు ఇంటి ఆనుకుని ఉన్న కుంచల శ్రీనివాస రెడ్డి స్థలం ఈ వైపు 21 అడుగులు, పశ్చిమం: కావూరి సుబ్బారెడ్డి, కుంచల వెంకటేశ్వర్లు ఆస్తి ఈ వైపు 21 అడుగులు, ఉత్తరం: ఇల్లు, ఈ వైపు కుంచల వెంకటేశ్వర రెడ్డి స్థలం 42 అడుగులు, దక్షిణం: ఈ వైపు కుంచల శ్రీనుబాబు స్థలం 42 అడుగులు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000008824, బోద సుబ్బారావు, బోద కోటేశ్వరమ్మ | 28-నవంబర్-25 5,92,219/- రూ. 28-నవంబర్-25 నాటికి ఐదు లక్షల తొంభై రెండు వేల రెండు వందల పంతొమ్మిది మాత్రమే | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పల్నాడు జిల్లా నరసరావుపేట రోడ్డు క్రోసూర్ ఎస్‌ఆర్‌ఓ. కోసూర్ మండలం దొడ్లేరు గ్రామ పంచాయతీ దొడ్లేరు గ్రామ సర్వే నం. 221 అసెస్‌మెంట్ నం. 459 డోర్ నెం. 3-59 స్థల విస్తీర్ణం 291.66 చదరపు గజాలు లేదా 244.99 చదరపు మీటర్ల స్థలం మరియు 910 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నివాస గృహం తూర్పున సరిహద్దు: పంచాయతీ బజార్ 35 అడుగులు, పశ్చిమాన: పంచాయతీ బజార్ 35 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 75 అడుగులు, దక్షిణం: షేక్ బుడే ఇల్లు 75 అడుగులు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000662561, గొల్లేపల్లి సత్తిబాబు, గొల్లేపల్లి దేవి | 08-అక్టోబర్-25 9,99,202/- రూ. తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల రెండు మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
121 చదరపు గజాలు లేదా 106.64 చదరపు మీటర్ల స్థలం, ఇంటి బేరింగ్ D నం. 5-177/1 (అఫిడవిట్ ప్రకారం) గ్రామకంఠం సర్వే నం. 327/2లో సమీప తలుపు నం. 5-118, కాట్రావులపల్లి గ్రామ పంచాయతీలో ఉంది. జగ్గంపేట మండలం గతంలో తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సరిహద్దుగా ఉంది. 121 చదరపు గజాలు లేదా 106.64 చదరపు మీటర్ల స్థలం, సాధారణ మార్గాలు మరియు నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఇల్లు మొదలైనవి తూర్పు: 33 అడుగుల స్థలం తవిటి అర్జునుడికి చెందినది, పశ్చిమం: 33 అడుగుల స్థలం కంచుమర్తి పాపా మరియు ఇతరులకు చెందినది, ఉత్తరం: 33 అడుగుల స్థలం రొయ్య చంద్రరావుకు చెందినది, దక్షిణం: 33 అడుగుల స్థలం మాసా చిన్నికి చెందినది

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000637209, దేవరకొండ రత్న కుమార్, దేవకొండ సుసన్నా | 11-జూన్-25 9,00,530/- రూ. తొమ్మిది లక్షల ఐదు వందల ముప్పై మాత్రమే 04-జూన్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(బాపట్ల S.R.O D1.21-02-2024 యొక్క Regd. సెటిల్‌మెంట్ డీడ్ నెం.6858/2024 ప్రకారం) బాపట్ల జిల్లా-బాపట్లర్ ఎస్‌డి-బాపట్ల మండలం -స్వర్ణపురం గ్రామ పంచాయతీ -మురుకొండపాడు గ్రామం D.No.862/1B. 278.3 గజాలు-తలుపు నెం. 10-11-అసెస్‌మెంట్ నెం. 736-ఆర్‌సిసి ఇల్లు మరియు సైట్ సరిహద్దు. సరిహద్దుల లోపల 278.3 చదరపు గజాలు లేదా 233.772 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 754 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం మరియు 54 చదరపు అడుగుల ఎసిసి బాత్రూమ్ అన్ని ఫిక్చర్‌లు మరియు సౌకర్య హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: ఇల్లు, మొగిలి కోటేశ్వరరావు స్థలం, ఉత్తరం: ఇల్లు, దేవరకొండ పిచ్చయ్య స్థలం, దక్షిణం: అవుల చిన్నయ్య స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000928602, అతి మునలా రెడ్డి, అతి తిరుపతమ్మ | 08-జులై-25 6,17,130/- రూ. ఆరు లక్షల పదిహేడు వేల నూట ముప్పై మాత్రమే 08-జులై-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(Regd. Settlement Deed No. 4774/2024 Of Chirala SRO D1. 07-03-2024) బాపట్ల జిల్లా చీరాల S D చీరాల మండలం వాడరేవు గ్రామ పంచాయతీ వాడరేవు గ్రామం S. No. 937/1 అసెస్‌మెంట్ నెం. 236 డోర్ నెం. సరిహద్దుల పరిధిలో 215.33 చ.గజాలు లేదా 108.04 చ.అ 755.2 చ.అ అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో షీట్ ఆఫ్ ACC హౌస్. తూర్పు: పల్లేటి శ్రీను ఆస్తి, పడమర: మోక బుజ్జి ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మారుబోయిన శివా రెడ్డి ఆస్తి పీసుకుల శివ కృష్ణ

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 24660001438656, పులి వెంకటేశ్వర్లు, పులి కృష్ణ కుమారి | 01-సెప్టెంబర్-25 9,24,007/- రూ. తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల ఏడు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా ఒంగోలు RD అమ్మనబ్రోలు SD నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామం S నం 78 డోర్ నెం 15-59 RCC ఇల్లు మరియు స్థలం సరిహద్దులలో 132 చదరపు గజాల విస్తీర్ణంలో 132 చదరపు గజాల స్థలంలో సరిహద్దులుగా ఉంది, ఇందులో 1193 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC భవనంతో పాటు అన్ని కుడి భవనాలు ఉన్నాయి. తూర్పు: కాడిబోయిన శ్రీనివాసరావు RCC ఇల్లు, పశ్చిమం: ఏసిసి హౌస్ ఆఫ్ నక్కల అంకమ్మ, ఉత్తరం: బజార్, దక్షిణం: బజార్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000071903, పాయల వీరాంజనేయులు, పాయల విజయలక్ష్మి | 29-అక్టోబర్-25 9,35,912/- రూ. తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థలం పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, సత్తెనపల్లి ఎస్‌ఆర్‌ఓ, రాజుపాలెం మండలం, ఉప్పలపాడు గ్రామ పంచాయతీ, ఉప్పలపాడు గ్రామ సర్వే నం. 117-1, అసెస్‌మెంట్ నం. 851, డి.నం. 3-851, స్థల విస్తీర్ణం 258.33 చదరపు గజాలు లేదా 215.98 చదరపు మీటర్లు, 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC రూఫ్ రెసిడెన్షియల్ హౌస్, విద్యుత్ మీటర్, విద్యుత్ ఫిక్చర్లు, కలప మరియు అన్ని గృహ సంబంధిత ఉపకరణాలతో సహా సరిహద్దులు: పూర్తిగా 2324.97 చదరపు అడుగుల కొలతలు. అడుగులు వర్తమానం మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు తూర్పు: గాలం రమణ యొక్క సైట్, పశ్చిమం: పాలెటోయిన నాగపోలయ్య యొక్క సైట్, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: ఉగ్గం నరసింహారావు యొక్క సైట్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000767165, తురక లక్ష్మమ్మ, తురక పెద్ద పెంచలయ్య | 06-ఆగస్ట్-25 9,67,978/-రూ. తొమ్మిది లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 05-ఆగస్ట్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆ స్థలం అంతా మరియు స్థిరాస్తి మొత్తం అదంతా, శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, మనుబోలు మండలం, చెరుకుమిడి గ్రామ పంచాయతీ ప్రాంతం, చెరుకుమిడి గ్రామం, వాడిపాలెం ప్రాంతం సర్వే నం. 576, దానిలో 86.33 చదరపు గజాలు దానిలో స్థల అసెస్‌మెంట్ నం. 76, ఇల్లు & స్థలం, ఈ సరిహద్దులలో 777 చదరపు అడుగులు లేదా 86.33 చదరపు అడుగులు లేదా 72.174 చదరపు అడుగులు లేదా 10 అంకణం 57 చదరపు అడుగులు, ఖాళీ స్థలం, దానిలో 278 చదరపు అడుగులు, ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు మరియు 85 చదరపు అడుగులు, ఎ.సి.సి. షీట్లు వంటగది మరియు 140 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నగా.జి.జి. షీట్లు ఉన్న ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్, అన్ ఫీట్ సైట్, కరెంట్ సర్వీస్ ఎ.నా.జ నం. 3112105000283, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్లు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ వాల్స్, హ్యాండ్ పంప్, మొదలైనవి, అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: పాసేజ్, పడమర: పంచాయతీ వీధి, ఉత్తరం: తురక వెంకట రామణయ్య ఇల్లు కొంత విస్తీర్ణంలో, ఉమ్మడి పాసేజ్ స్థలం, దక్షిణం: తురక సిద్ధయ్య ఖాళీ స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000047352, సాతునూరి కిషోర్, సాతునూరి కనకరత్నం, సాతునూరి దానియేలు | 06-ఆగస్టు-25 5,74,517/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల పదిహేడు మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రీ ఆఫీస్ దేవులపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ దేవులపల్లి పంచాయతీ R S నం. 258-3 కింది సరిహద్దులు మరియు కొలతలలో RCC భవనంతో 83 చదరపు గజాల స్థలం తూర్పు: తూర్పు పంచాయతీ రోడ్డు, పశ్చిమం: కట్టూరి ధర్మయ్య పశ్చిమ స్థలం, ఉత్తరం: ఉత్తరం కట్టూరి వీర వెంకయ్యహ స్థలం, దక్షిణం: దక్షిణం ఇల్లు మరియు స్థలం కనిపెట్టి అంజనేయులు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001140740, దూలపల్లి శ్యామ్ బాబు, దూలపల్లి నాగమణి | 27-ఆగస్ట్-25 రూపాయలు 7,08,740/- రూ. ఏడు లక్షల ఎనిమిది వేల ఏడు వందల నలభై మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్ఎస్ నం.38/4 లో 243-0 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం. 5-165 బొప్పరామన్నగూడెం రెవెన్యూ గ్రామం గవరవరం పంచాయతీ కొయ్యలగూడెం మండలం జంగారెడ్డిగూడెం సబ్ వద్ద ఉంది రిజిస్ట్రీ ఏలూరు జిల్లా కింది సరిహద్దులలో తూర్పు: కొడమంచిలి రవి స్థలం మరియు గడ్డి ఇల్లు కొంత విస్తీర్ణం దాబా ఇల్లు మరియు కొడమంచిలి కృష్ణ స్థలం, పశ్చిమం: పంచాయక్ రోడ్డు, ఉత్తరం: ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలం, దక్షిణం: దాబా ఇల్లు మరియు తగరం ఆశీర్వాదం స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001785153 ఃు 22660001360005, వర శ్రీను, వర జయలక్ష్మి | 12-సెప్టెంబర్-25 2,29,859/- రూ. రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది మాత్రమే ఃు 7,09,317/- రూ. ఏడు లక్షల తొమ్మిది వేల మూడు వందల పదిహేడు మాత్రమే 10-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లాలో స్థిరాస్తి ఉన్న సమాచారం. గోపాలపురం మండలం, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నందిగూడెం గ్రామం, సంజీవపురం పంచాయతీ R.S.No. 109-1 పరిధిలో 290 చదరపు గజాల స్థలం, D.No. 3-120 పరిధిలో RCC భవనంతో, ఈ క్రింది సరిహద్దులలో: తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పోలిశెట్టి స్థలం రాధాకృష్ణ, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: వర రాము స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000065718, పాలెపోగు వెంకటరావు, పాలెపోగు మరియమ్మ | 24-అక్టోబర్-25 6,86,753/- రూ. ఆరు లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల యాభై మూడు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా దర్శి సీనియర్ తాళ్లూరు మండలం మాధవరం గ్రామ పంచాయతీ ప్రాంతం మాధవరం గ్రామకంఠం నా సం 101 దగ్గర డోర్ నెం 2-110 ఎస్‌సీ కాలనీ మరియు సరిహద్దుల లోపల ఉన్న స్థలం 2206 చదరపు లింకులు లేదా 106.77 చదరపు గజాల స్థలం తూర్పున: పాలెపోగు యేసురాజు ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పెర్ల అబ్రహాం ఆస్తి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000264920, కసునూరి శ్రీను, కసునూరి రమణ | 27-మే-25 8,53,068/- రూపాయలు ఎనిమిది లక్షల యాభై మూడు వేల అరవై ఎనిమిది మాత్రమే 26-మే-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తుల మొత్తం భాగం మరియు మొత్తం భాగం మరియు అదంతా ప్రకాశం జిల్లా-ఒంగోలు ఆర్.డి-చీమకుర్తి ఎస్.డి-చీమకుర్తి మండలం-చీమకుర్తి నగర పంచాయతీ ప్రాంతం-చీమకుర్తి గ్రామం-రామ్‌నగర్-కొత్త చాకలిపాలెం ప్రాంతం-బ్లాక్ నెం.4-డోర్ నెం. 4-197-అసెస్‌మెంట్ నెం. 1149002057-చీమకుర్తి ఎస్.నం. 160/1-ఇల్లు మరియు స్థలం సరిహద్దులో 96.33 చదరపు గజాలు లేదా 80.91 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 462 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులతో. తూర్పు: కురిచేటి కొండలు ఇల్లు-ఈ వైపు 17 అడుగులు, పశ్చిమం: ఈ వైపు పంచాయితీ బజార్ 17 అడుగులు, ఉత్తరం: ఈ వైపు కసునూరి వెంకట సుబ్బారావు ఇల్లు 51 అడుగులు., దక్షిణం: ఈ వైపు కుసం కోటేశ్వరరావు ఇల్లు 51 అడుగులు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000002836, నేలపూడి శ్రీనివాసులు, నేలపూడి కామాక్షమ్మ | 31-జనవరి-25 9,85,537/- రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తుల మొత్తం మరియు మొత్తం మరియు అదంతా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వెంకటాచలం మండలం, సర్వేపల్లి బిట్-I గ్రామ పంచాయతీ, సర్వేపల్లి బిట్-I రెవెన్యూ, జోసఫ్‌పేట గ్రామం, సర్వే నం. 1369, 27 అంకనాలు లేదా 216 చదరపు అడుగుల విస్తీర్ణం. ఖాళీ స్థలం యొక్క గజాలు, ఇనిట్ అసెస్‌మెంట్ నం.894, ఇల్లు, దీని సరిహద్దులు: ఈ సరిహద్దులలో 27 అంకనామ్స్ 216 చదరపు గజాలు ఖాళీ స్థలం యొక్క గజాలు, ఇనిటన్ 432 చదరపు అడుగుల RCC స్లాబ్ హౌస్, అన్ని ఫిట్టింగ్‌లు & ఫిక్చర్‌లతో పాటు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో, దానిలోని అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. తూర్పు: మెనాటి శేషయ్య ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పోకపూడి మంగమ్మ ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000520651 & 24660002598296, సందమూరి రాంబాబు, సందమూరి లక్ష్మి | 17-అక్టోబర్-25 6,50,800/- రా. ఆరు లక్షల యాభై వేల ఎనిమిది వందల మాత్రమే ఃు 4,02,623/- రూ. నాలుగు లక్షల రెండు వేల ఆరు వందల ఇరవై మూడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఏలూరు జిల్లా జంగారెడ్డి మండలం పరిధిలోని జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం టెక్కినవారిగూడెం గ్రామపంచాయతీ H/O లక్కవరం గ్రామం రూ. 530-4 N విస్తీర్ణంలో 159 చదరపు గజాల స్థలంలో RCC రూఫ్‌తో కూడిన నివాస భవనం D No 2-36 భవనాలు నిర్మించబడ్డాయి. ఇ.నం. 2-36 సరిహద్దులలో తూర్పు: 42-8 అడుగుల పోతన నాగరత్న పొంద ఇల్లు, పశ్చిమం: 43.0 అడుగుల పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 33-0 అడుగుల ఇల్లు విజ్జి రాంబాబు, దక్షిణం: చదువుల వెంకటేశ్వరరావు యొక్క 33-7 అడుగుల ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000036002, కోలా సుబ్బారావు, కోలా గంగారత్నం | 29-అక్టోబర్-25 8,28,078/- రూ. ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల డెబ్బై ఎనిమిది మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కొవ్వూరుపాడు గ్రామం మరియు పంచాయతీ పరిధిలో రూ. 154/3 ??విస్తీర్ణంలో 155.83 చదరపు గజాల స్థలం ప్రతిపాదిత RCC భవనం నిర్మాణంతో గ్రౌండ్ ఫ్లోర్ బేరింగ్ D నం. 1-524 పై సరిహద్దుల లోపల 155-83 చదరపు గజాల స్థలం ప్రతిపాదిత రెక్ భవనం నిర్మాణంతో గ్రౌండ్ ఫ్లోర్ బేరింగ్ D నం. 1-524 పాసేజ్ వే డ్రైనేజ్ వే మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: 31-0 అడుగుల జాయింట్ దారి మార్గం 1 1/2 గజాల వెడల్పు, పశ్చిమం: 29-0 అడుగుల తోట మల్లేశ్వరరావు మరియు పసుపులేటి వీరయ్య ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: 49-0 అడుగుల స్థలం తోట మల్లేశ్వరరావు, సౌత్: 44-6 ఎగ్రిక్యూలెంట్ మరియు ఇల్లు మరియు కోలా వెంకటేశ్వరరావు యొక్క మిగిలిన స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000982660, కుదుముల రామయ్య, కుదుముల వెంకటేశ్వర్లు కుదుముల హజరతమ్మ | 03-అక్టోబర్-25 8,19,890/- రూ. ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా-బుచ్చిరెడ్డిపాలెం ఉపజిల్లా నాగాయగుంట గ్రామ పంచాయతీ పరిధి రేబాల మజర -నాగాయగుంట గ్రామం - సర్వే నెం. 775-అసెస్‌మెంట్ నెం. 317-ఖాళీ సైట్-బౌండెడ్: ప్రకటన 18 అంకనాములు లేదా 144 చ.మీ. గజాల స్థలం మరియు దానిలో 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి హౌస్ నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నంబర్ 3251220000254, మొదలైనవి. తూర్పు: మర్లపాటి హజరతయ్య ఇల్లు మరియు స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: పోలూరు పెంచలయ్య ఇల్లు మరియు స్థలం, దక్షిణం: వేగూరు వెంకయ్య ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001190333, తంగిరాల రమేష్, తంగిరాల సంధ్యా రాణి | 13-నవంబర్-24 9,51,301/- రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ఒక్కటి మాత్రమే 14-అక్టోబర్-24 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్‌డి పొదిలి ఎస్‌డి తర్లుపాడు మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీ జగన్నాథపురం గ్రామం చదరపు ఎస్.నం. 50 విస్తీర్ణం 249.33 చదరపు గజాల స్థలం డోర్ నెం. 1-85 అసెస్‌మెంట్ నెం. 172 సరిహద్దుల్లో ఉన్న ఇల్లు మరియు స్థలం 249.33 చదరపు గజాల స్థలం, దీనిలో 1110 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: రోడ్డు, పడమర: ముక్కర జయరాజ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ముక్కర నాగయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001272849, దోసూరి చిన గంగా, దోసూరి సీతారామ ప్రసాదు | 08-జులై-25 6,37,626/- రూపాయలు ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే 08-జులై-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జంగారెడ్డిగూడెం పట్టణం మరియు మునిసిపాలిటీ RS నం. 618/2 పరిధిలో ఆర్‌సిసి నివాస భవనంతో 122 చదరపు గజాల స్థలం పైన పేర్కొన్న సరిహద్దులతో కూడిన సరిహద్దుల లోపల D నం. 3-1-122 RCC నివాస భవనంతో 122 చదరపు గజాల స్థలం D నం. 3-1-22 అసెస్‌మెంట్ నంబర్. 1142000457 పాసేజ్ వే మరియు అన్ని సాధారణ మరియు సౌకర్య హక్కులు తూర్పు: దేరంగుల రామ స్థలం, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గంపల వెంకటేశ్వరరావు స్థలం, దక్షిణం: దేరంగుల చిన్న ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001479460, మర్లపాటి రాంబాబు, మర్లపాటి రాధిక | 12-సెప్టెంబర్-25 7,67,744/- రూ. ఏడు లక్షలు అరవై ఏడు వేల ఏడు వందల నలభై నాలుగు మాత్రమే 10-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం ఉప జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం రెవెన్యూ మండలం నాగాయగుంట గ్రామ పంచాయతీ రేబాల మజార నాగాయగుంట గ్రామం సర్వే నెం 886-1 అసెస్‌మెంట్ నెం 358 సరిహద్దుల కొలత: 17 అంకణం లేదా 136 చదరపు గజాల స్థలం మరియు దానిలో 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు మరియు 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం 3251220000290 మొదలైనవి తూర్పు: రాజవీధి, పడమర: కుదుముల రామయ్య ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: కత్తి రవిచంద్ర ఇల్లు మరియు స్థలం, దక్షిణం: పోలూరు లక్ష్మమ్మ ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001970275, విజయకుమారి పర్వత, మంచాల సనత్ కుమార్ | 01-ఫిబ్రవరి-25 10,13,896/- రూపాయలు పది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై ఆరు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా చిలకూరు మండలం ఏరూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల సైట్ నం. 173-ఎ ఆర్‌సిసి హౌస్ అసెస్‌మెంట్ నం. 299 ప్రకారం 42 అంకణం లేదా 336 చదరపు గజాల ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి తూర్పు: కె. జయమ్మ ఇల్లు, పశ్చిమం: కాలిబాట, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఎం. వినోద్ కుమార్ ఇల్లు

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పత్రికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002వ సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పత్రికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 25/02/2026 స్థలం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క.

-జాన్సన్

# అన్నదాతకు 'అకాల' కష్టాలు

కాలంకాని కాలంలో పొద్దుపొడిచినా, వాన కురిసినా, చీకటి విస్ఫారినా విచిత్రమే. అంతే కాదు వరుణదేవుని కరుణాకటాక్షాలకోసంఎదురు చూసి నిరుత్సాహపడే రైతుకు పంట పనమీదనో, పండు చెట్టుకో వేలాడుతున్నప్పుడు వరుణుడు కాస్సేపు బీభత్సం సృష్టించినా మిగిలేది దుఃఖమే. ఆ దుఃఖప్రాప్తికి కారణం వాతావరణ మార్పులే. నిన్న,మొన్న తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విరివిగా కురిసాయి. పంట పరిపక్వ దశలోనూ, దిగుబడులు వచ్చే సమయంలో చిన్నపాటి చినుకయినా పంట ఊపిరి తీస్తుంది. అదే జరిగింది. పగటి పూట ఎండలున్నా రాత్రిపూట తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. కొన్ని చోట్ల ఈదురు గాలులు వీచాయి. ఈదురు గాలికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడి బాగా విద్యుత్ అంతరాయమయ్యింది. తెలంగాణలోని కాళేశ్వరం, పూస్కపల్లి, మజీద్ పల్లిలో అక్కడక్కడ చేలో ఆరబోసిన మిరపపంట తడిసిపోయింది. మజీద్ పల్లిలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేల కొరిగింది. వాతావరణ మార్పులకు మామిడిపూత రాలి పోతోంది. ఇప్పుడే మామిడి సీజన్. ఈ సీజన్‌లో వాతావరణంలో తేడా వచ్చి పూత రాలిపోతే మామిడి రైతును ఆ దేవుడు కూడా రక్షించలేడు. చెన్నూరు మండలంలోని కన్నెపల్లి గ్రామానికి రహదారిలో ఎల్లబోయిన్ మల్లేష్‌కి ఐదెకరాల మామిడితోట ఉంది. మంచి దిగుబడి, సస్య రక్షణ కోసం ఎంతో ఖర్చుచేశాడు. తీరా వాతావరణంలోని మార్పులు మామిడి పూత మీదపడింది. దాంతో ఇంట్లో పురుగుమందు తాగగా ఆదివారం మృతి చెందాడు. మరెందరో మామిడి రైతులు అకాల వర్షానికి భీతిచెంది ఆందోళనగా ఉన్నారు. ఖానాపూర్ మండలంలో భారీ ఎత్తు మామిడి పూత రాలిపోయింది. నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన పసుపుకొమ్ములు తడిసాయి. మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తీసుకొచ్చిన పసుపు పంట తడిసింది. కాగా రైతులు టార్పలిన్‌లు కప్పాలని ప్రయత్నించే లోపు బాగా తడిసి, నీరు నిల్వ ఉండిపోయింది. జిల్లాలో 24వేల ఎకరాల్లో పసుపు సాగు జరిగింది. మొత్తమంతా వాన దేవుడిపరమే. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు చాలా నష్టమైంది. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో పంటలు నేలనంటాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోని వికారాబాద్, తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసాయి. గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అకాలవర్షాలు రైతులే కాదుచిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. జొన్న, పత్తి మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. వరి,నువ్వు, శనగ, పెసర,మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈసారి వాతావరణ మార్పు ఏ ప్రాంతాన్నో కాకుండా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ అకాల వర్షాలు చుట్టుముట్టాయి. దక్షిణ కర్ణాటక నుంచి మరట్వాడ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ గ్యాంగ్‌టక్ ప్రాంతం నుంచి తూర్పు కోస్తాంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా మరో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. చినుకులు ఉండేది రెండే రోజులైనా వాన బీభత్సం పంటలను వర్షార్పణం చేసింది. వర్షం వస్తున్నప్పుడు వచ్చే శబ్దాలేమిటో తెరిపిచ్చాక కానీ తెలియదు. పంట నష్టమూ అంతే. అకాల వర్ష పర్యవసానం ఎన్నో వృక్షాలను నేలకూల్చింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం మామిడి రైతు పరిస్థితి దుర్భరంగా మారింది. చలి తీవ్రత వలన పూత ఆలస్యమైంది. తీరా పూత మొదలయ్యాకపండయ్యే సమయంలో ఎలాంటి అకాల వర్షాలు వచ్చినా రైతునెత్తి మీద పిడుగుపడినట్లే. నవంబర్‌లో రావాల్సిన పూత జనవరిలో వచ్చింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో పూత మెరుగ్గాఉంది. ఇక తాజా వాతావరణ మార్పులతో చీడపీడలు ఆశించి బూజు పట్టి పిందెలు రాలిపోతున్నాయి. తెలంగాణ జిల్లాల్లో మొన్న రాత్రి మంచి వర్షం కురిసింది. మామిడి దిగుబడులు బాగా తగ్గిపోతాయని రైతాంగంలో ఆందోళన బయలు దేరింది. ఇదిలా ఉంటే ఆయా ప్రాంతాలలో వ్యవసాయ అధికారులు తక్షణమే రైతుకు ఊరటకలిగించే సహాయ సహకారాలు అందించాల్సిన తరుణం ఆసన్నమైంది. తక్షణమే పంట నష్టాలను అంచనా వేసి ఆర్థిక సహాయం అందచేయడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. దీనస్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకుంటే తప్ప మరో పంటపై దృష్టి పెట్టలేడు. చేతికొచ్చిన పంట నేల కొరిగి తడిసిపోయిన కారణంగా మళ్లీ వాటిని ఒబ్బిడి చేసుకునేందుకు తాత్కాలిక సహాయం అందించే నిర్ణయం తీసుకోవాలి. మంగళవారం హైదరాబాద్ నగరంలో కూడా అకాలవర్షం ముంచెత్తింది. నగరమంతా ట్రాఫిక్ జామ్, దాటుకుని ఇల్లు చేరడానికి నగరవాసులకు చాలా కష్టమైంది. కొన్ని ఆరుతడి పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు ఆనందపడ్డున్నారు. తెలంగాణలోని జంటనగరాలు ఆరెంజ్ అలర్ట్ నీడన ఉన్నాయి. మరో రెండురోజులు వర్షాల తప్పవన్నసంకేతమిది.ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కుదామన్నా మళ్లీ వాన రాకడ సమాచారంతో రైతు మళ్లీ వర్షమొస్తే ఎలారా భగవంతుడా! అని ఆకాశం కేసి చూస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతునిక ప్రభుత్వమే ఆదుకోవాలి.



ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.

హెచ్.లాంగ్‌ఫెలో



ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.

బెర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కల్తీ పాల వైపరీత్యం

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడడం, ఇంకోనలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండడం,మరి కొంతమంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉండడం తీవ్ర బాధాకరం. ఒక వ్యక్తి ఇంటింటికీ తిరిగి పోసినపాలలో జరిగిన కల్తీ,100కు పైగా ఖాతాదారులైన కుటుంబాలకు అనారోగ్య హేతువుగా మారినట్లు తెలుస్తోంది. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారిలో వారిమూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణజరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్తుణ్ణి శిక్షించడం ఒక్కటే చాలదు. వ్యవస్థాగత సంస్కరణలు అవసరం.

- డా. డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ప్రభుత్వ సూచనలు పాటించాలి

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న శాంతి చర్చలు ఫలించక రాబోయే ముప్పు దృష్ట్యా ప్రవేశ భారతీయులను వారి సొంత నివాసాలకు వెంటనే రావాలని భారతీయ ఎంబసీ సరైనసూచలను,సలహాలను ఇవ్వడందేశ పౌరుల పట్ల బాధ్యత సూచకమే. వారిలో చదువుకోసం వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అందరికీ బాధాకరం. ఇది వారి భావి జీవిత సమస్య. యాత్రికులు,పర్యాటకులకు ధనం, సమయం వృథా. ఏదో కుటుంబ మెరుగు కోసం వెళ్ళే వారికి కుటుంబ పోషణ సమస్య. దేశాల మధ్య ఉమ్మడి సహకార, సంఘీభావం, శాంతిఎంతో అనివార్యం.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### బృహత్తర అవకాశం

ఈయూ ఒప్పందంభారత ఔళిరంగానికి బృహత్తర అవకాశం కానుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. 2000లో 6.6 శాతమున్న ఉత్పత్తులు ఇప్పుడు 2023 నాటికి 4.4 శాతానికి తగ్గినాయి. ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత భారత్, బాంగ్లాదేశ్ మధ్య కుదిరిన ఒప్పందం స్వేచ్ఛయుత వాణిజ్యఒప్పందం అయితే బాంగ్లాదేశ్‌లో ఉన్న మత చందసవాదా పరిస్థితులు కూడా బంగ్లా ఉత్పత్తిదారు హోదా ను కోల్పోవడానికి కారణమైంది. ఆ అవకాశాన్నిభారత్ అంది పుచ్చుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం. దీనివలన దాదాపు 8లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది. ఇదేరీతిలో సింగరేణి డిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాం. ప్రస్తుతం 40,000 రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి8 లక్షల బీమాసౌకర్యం కల్పిస్తున్నారు.అయితే కొన్నిదీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్‌పేషంట్ వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో కొత్తగా పుట్టుకవస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లిపోతున్నారు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### పర్యాటక రంగం ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగం కేవలం వినోద సాధనం మాత్రమే కాదు, అది ఆర్థిక వ్యవస్థకుఊపిరిపోసే శక్తివంతమైనయంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు,తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్నికలిగిఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్ల నిర్మించడమే కాకుండా, మెరుగైనరవాణా,పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం. ముఖ్యంగా పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో స్థిరమైన టూరిజం నమూనాలను అనుసరించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హెల్త్ పాలసీ వర్తింపజేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు,రిటైర్డ్ఉద్యోగులకు త్వరలో ప్రవేశపెడుతున్న హెల్త్ పాలసీని పెన్షన్ లేని ఎన్‌పీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలి.ఈ మధ్యకాలంలో పాత పెన్షన్ విధానాన్నిరద్దుచేసి ఎన్.పి.ఎస్.విధానంలో ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ సమయంలో ఇస్తున్నారు. వీరికిపెన్షన్ రావడంలేదు. కాబట్టి రిటైర్డ్ ఉద్యోగులు అందరికీ,ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారికి,పాతపెన్షన్ విధానంలో వారికి, హెల్త్ పాలసీని వర్తింపజేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి
ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలల సృజనాత్మకతకు గొడుగు పడదాం

**సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం. కుటుంబం జాగృతమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా.**

మేకిరి దామోదర్

ప్రశ్నలే పురోగతికి పునాది,ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక ఆలోచనాపరుడు దాగి ఉంటాడు. ఒక చిన్నారి మొదటిసారి ఎందుకు?" అని అడిగే క్షణం నుంచే ఆలోచన ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే తపన, చూసినదాన్ని విచారించాలనే స్వభావం, తెలియని దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఇవే మానవ మేధస్సుకు పునాది. చిన్న పిల్లలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక చీమ నడుస్తుంటే దాన్ని ఎందుకు చూస్తుందో, ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో, పక్షులు ఎగరగలుగుతాయో వారి ప్రశ్నలకు అంతం ఉండదు. ఈ ప్రశ్నల వెనుక ఉన్నది అల్లరి కాదు, అది సృజనాత్మక మేధస్సు. కానీ సమాజం, కుటుంబం, వ్యవస్థ ఈమూడింటిలో ఎక్కడో ఒకచోట ఆ ప్రశ్నల ప్రవాహం అడ్డుకుంటూ పోతుంది. ఇంత ప్రశ్నలు అడగకు, నిశ్శబ్దంగా ఉండు, ఇది అలాగే ఉంటుంది. అనే సమాధానాలు చిన్నారి ఆలోచన తలుపులు మూసేస్తాయి. ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పుడేమో మరో సవాలు మన ముందుంది డిజిటల్ ప్రపంచం. ఇది జ్ఞానానికి ద్వారం కూడా. అదే సమయంలో మేధస్సును మాయలో ముంచే శక్తి కూడా దానిదే. అందుకే ఈ ప్రశ్న తప్పనిసరిగా అడగాలి. డిజిటల్ యుగంలో మన పిల్లల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడాలి?. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని మన చేతిలోపెట్టింది. సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. విద్య, వినోదం, సంభాషణ అన్నీ ఒకే పరికరంలో అందుబాటులోకి రావడం వల్ల ఈ సౌలభ్యం మానవ జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. నేటి పిల్లలకు ఆడుకునే మైదానం కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ ఆకర్షణీయంగా మారుతోంది. కథల పుస్తకం కంటే వీడియో ఎక్కువ ఆసక్తికరంగా కనిపిస్తోంది. శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నది ఏమిటంటే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యక్ష సంభాషణ, కథలు, పాటలు, అనుభవాత్మక ఆటలు అత్యవసరం. ఇవి మెదడులోని నాడీకణాల అనుసంధానాలను బలపరుస్తాయి. భాషా నైపుణ్యం, జ్ఞాపకశక్తి, భావ వ్యక్తీకరణ సంబంధాల ద్వారానే మెరుగుపడతాయి. కానీ అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో కొన్ని సమస్యలు పెరుగుతున్నాయని అనేక అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఏకాగ్రత లోపం ఆందోళన, చిరాకు నిద్రలేమి సామాజిక వేరుపాటు తక్షణ ఫలితాలపై ఆధారపడే అలవాటు డిజిటల్ కంటెంట్ ఎక్కువగా వేగవంతంగా, రంగుల మయంగా, తక్షణ స్పందనలతో రూపొందించబడుతుంది. దీనివల్ల పిల్లల మెదడు నిరంతరం ఉత్తేజిత స్థితిలో ఉంటుంది. నెమ్మదిగా ఆలోచించడం, లోతుగా చదవడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలు



తగ్గే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు ఈ అంశాన్ని గంభీరంగా పరిగణిస్తున్నాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ డిజిటల్ సేవల చట్టం ద్వారా పిల్లల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఆస్ట్రేలియా వయోపరిమితి అమలులో కఠిన విధానాలు తీసుకొస్తోంది. దక్షిణ కొరియా ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. చైనా మైనర్లకు గేమింగ్ సమయాన్ని పరిమితం చేసింది. ఈ చర్యలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. సాంకేతికతను నిరాకరించడం కాదు, దాన్ని నియంత్రించడం అవసరం. పిల్లల డిజిటల్ అలవాట్ల నియంత్రణ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు చెప్పిన మాటల కంటే చూసిన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో మునిగితే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరించడం సహజం. కాబట్టి కుటుంబం నుంచే నియంత్రణ ప్రారంభం కావాలి. ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. భోజనం, నిద్ర సమయంలో పరికరాలను దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులంతా కలిసి సంభాషణకు, పుస్తక పఠనకు, బహిరంగ ఆటలకు సమయం కేటాయించాలి. పిల్లలతో సోషల్ మీడియా గురించి తెరవెనుక చర్చించాలి. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వారు స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి. భయం కాకుండా అవగాహన కలిగించాలి. నియంత్రణ కాకుండా దిశానిర్దేశం చేయాలి. పాఠశాలలు కూడా బాధ్యత వహించాలి. డిజిటల్ సాక్షరతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. ఆన్‌లైన్ భద్రత, సమాచార విశ్లేషణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను బోధించాలి. ప్రభుత్వాల స్థాయిలో కూడా కఠిన చర్యలు అవసరం. వయస్సు, ధృవీకరణ విధానాలను కచ్చితంగా అమలు చేయాలి. హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కృత్రిమ మేధస్సు (ఎఐ) విద్యలో ఒక సాధనంగా ఉపయోగపడాలి. కానీ అది స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు. విద్యార్థి ఆలోచించాలి, సాంకేతికత సహాయం చేయాలి. సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం.కుటుంబం జాగృతమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు.ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా. •

# వృద్ధతరం భారం కాదు.. హారమే!

మర్రాపు వసుంధరా దేవి

భారతదేశం అంటేనే నవయవ్వనానికి చిరునామా. ప్రపంచమంతా ముసలితనంతో వణికిపోతుంటే, మన దేశం మాత్రం తన 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' (యువశక్తి)తో దూసుకుపోతుందని మనం ఇప్పటివరకు గర్వంగా చెప్పుకున్నాం. కానీ, తెర వెనుక దృశ్యం వేగంగా మారిపోతోంది. వెండి వెలుగుల వెనుక ముంచుకొస్తున్న చీకటిలా.. భారత్లో వృద్ధుల జనాభా పెరగడం, జననాల రేటు తగ్గడం అనేది రానున్న రెండు దశాబ్దాల్లో దేశం ఎదుర్కోబోయే అతిపెద్ద సామాజిక, ఆర్థిక సవాలు కానుంది. గడిచిన దశాబ్ద కాలంలో దేశంలో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) గణనీయంగా పడిపోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్5) లెక్కల ప్రకారం, భారత సగటు సంతానోత్పత్తి రేటు ఇప్పుడు 2.0కు చేరుకుంది. అంటే, జనాభా స్థిరంగా ఉండటానికి అవసరమైన 2.1 శాతం కంటే ఇది తక్కువ. దీని అర్థం ఏమిటంటే, భవిష్యత్తులో మన దేశంలో పిల్లల సంఖ్య తగ్గి, వయసు పైబడిన వారి సంఖ్య అమాంతం పెరగబోతోంది. గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, 2021 నాటికి దేశ జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారు సుమారు 10.1 శాతంగా ఉండగా, 2036 నాటికి ఇది 15 శాతానికి, 2050 నాటికి ఏకంగా 20 శాతానికి చేరుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మెరుగైన వైద్య సదుపాయాలు, పెరిగిన ఆయుర్దాయం ఒక రకంగా శుభపరిణామమే అయినా, దానికి తగ్గట్టుగా మన సామాజిక వ్యవస్థలు సిద్ధంగా లేకపోవడమే అసలైన ఆందోళన. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల నీడలో వృద్ధాప్యం హాయిగా, భరోసాగా గడిచేది. కానీ నేడు సమాజం పూర్తిగా 'అణు కుటుంబాల' (న్యూక్లియర్ ఫ్యామిలీస్) మయమైపోయింది. ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం యువత పట్టణాలు, విదేశాలకు తరలిపోతుండటంతో పల్లెల్లోనూ, నగరాల్లోనూ వృద్ధులు ఒంటరివారవుతున్నారు. ఈ క్రమంలోనే 'ఎమ్టీ నెస్ట్ సిండ్రోమ్' అనే మానసిక రుగ్మత నేడు భారతీయ ఇళ్లలోకి నిశ్శబ్దంగా ప్రవేశిస్తోంది. పిల్లలు దూరమయ్యాక ఖాళీ అయిన ఇళ్లలో, ఒంటరితనంతో కుమిలిపోతున్న వృద్ధుల సంఖ్య పెరగడం భవిష్యత్తులో తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ విపత్కర పరిస్థితుల్లోనే 'సిల్వర్ ఎకానమీ' అనే సరికొత్త ఆర్థిక కోణంపై చర్చ మొదలవ్వాలి. వృద్ధులను కేవలం



సామాజిక భారంగా చూడకుండా, వారి అవసరాలను ఒక ఆర్థిక చోదక శక్తిగా మలచుకోవడమే ఈ వ్యవస్థ ఉద్దేశ్యం. తల నెరిసిన వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల వారి కోసం ప్రత్యేకమైన ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. జపాన్, జర్మనీ వంటి దేశాలు ఇప్పటికే వృద్ధాప్యానికి అనువైన గృహ నిర్మాణాలు, ప్రత్యేక ఆరోగ్య పరికరాలు, వృద్ధులకు సరిపడే పౌష్టికాహారం,వినోద సాధనాల ద్వారా భారీ ఎత్తున 'సిల్వర్ మార్కెట్'ను సృష్టించాయి. భారత్ కూడా వృద్ధులను కేవలం పెన్షన్ల మీద ఆధారపడే వర్గంగా కాకుండా, ఉత్పాదక రంగంలో భాగస్వాములుగా మార్చాలి. శారీరక శక్తి ఉన్నంత వరకు వారి అనుభవాన్ని వాడుకోవడానికి ప్రభుత్వాలు 'రీస్కిల్లింగ్' కార్యక్రమాలను చేపట్టాలి. ఆర్థిక కోణంలో చూస్తే యువత శాతం తగ్గడం వల్ల దేశ ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉంది. పన్నులు కట్టే శ్రామిక శక్తి తగ్గి, ప్రభుత్వం నుండి సాయం ఆశించే వృద్ధుల సంఖ్య పెరిగితే ఖజానాపై మోయలేని భారం పడుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం వల్ల, ఉత్తరాది కంటే ముందే దక్షిణాది రాష్ట్రాలు వృద్ధాప్యం వైపు అడుగులు వేస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన వంటి రాజకీయ అంశాల్లోనూ అసమానతలు తలెత్తవచ్చు. వైద్య రంగంపై ఒత్తిడి కూడా ఊహాతీతం కానుంది. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధుల కోసం ప్రత్యేకమైన 'జెరియాట్రిక్ కేర్' (వృద్ధాప్య వైద్యం) వ్యవస్థలు మన దగ్గర ఇప్పటికీ శైశవ దశలోనే ఉన్నాయి. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్రమైన జాతీయ వృద్ధాప్య విధానాన్ని (నేషనల్ పాలసీ ఫర్ ఓల్డర్ పీపుల్స్) పటిష్టం చేయాలి. కేవలం పెన్షన్ నిధులు పెంచడం పరిష్కారం కాదు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ అత్యాధునిక వృద్ధాశ్రమాలు, డేకేర్ సెంటర్లు, హోమ్‌కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. సామాజికంగా చూస్తే, వృద్ధులను భారంగా కాకుండా ఒక 'జ్ఞాన నిధి'గా చూసే సంస్కృతిని పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో పెంపొందించాలి. యువత కొరతను అధిగమించేందుకు పరిశ్రమల్లో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి. జనాభా లాభం (డెమోగ్రఫీ డివిడెండ్) అనేది ఎల్లకాలం ఉండదు. అది 'జనాభా భారం' (డెమోగ్రఫీ బర్)గా మారకముందే మేల్కొనడం మనందరి బాధ్యత. మనసున్న సమాజంగా మనం వృద్ధాప్యానికి భరోసానిచ్చినప్పుడే, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారమవుతుంది. •

# 'పద్మవ్యూహం'లోకి కవిత అడుగులు!



పురుషోత్తం నారగౌని

రాజకీయాలు ఎప్పుడూ పూల పాన్పు కావు, అది నిరంతరం సాగే ఒక చదరంగం.ఒకప్పుడు అధికార దర్పంతో, ప్రజాభిమానంతో వెలుగొందిన నాయకులు సైతంఅనూహ్యమైన కష్టకాలంలో పడటం, ఆటుపోట్లను ఎదుర్కోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కోకొల్లలు. సరిగ్గా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా అచ్చం ఇలాంటిదే. ఇది కవిత రాజకీయ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం అని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. అయితే, ఒక నాయకురాలి రాజకీయ ప్రస్థానాన్ని కేవలం ఒక పరాజయం లేదా ఒక సంక్షోభం ఆధారంగా మాత్రమే బేరీజు వేయడం అసంపూర్ణ విశ్లేషణే అవుతుంది. ఆమె ప్రస్తుత పరిస్థితిని, భవిష్యత్ వ్యూహాలను అర్థం చేసుకోవాలంటే ఆమె రాజకీయ ఉదంతాన్ని, క్షేత్రస్థాయిలో ఆమెకున్న అనుభవాన్ని కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. కవిత కేవలం ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా రాజకీయాల్లోకి పారాచూట్ ద్వారా దిగిన నాయకురాలు కాదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సాంస్కృతిక అస్తిత్వాన్ని ఒక రాజకీయ ఆయుధంగా మలచడంలో ఆమె చూపిన చొరవను ఎవరూ కాదనలేరు.'తెలంగాణ జాగృతి' అనే సంస్థను స్థాపించి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడమే కాకుండా, మహిళలను, యువతను ఉద్యమంవైపు నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆ క్షేత్రస్థాయి నెట్‌వర్క్ సంస్థాగత నిర్మాణమే ఆమెను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలిగా, ఆ తర్వాత శాసనమండలి సభ్యురాలిగా చట్టసభల్లోకి అడుగుపెట్టేలా చేసింది. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఆమె పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అత్యంత క్రియాశీలకమైన, బలమైన నాయకురాలిగా చెరగని ముద్ర వేశారు. కానీ,కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. గెలుపు ఒక మాయ అయితే, ఓటమి ఒక గుణపాఠం. ఒకప్పుడు ఆమె కనుసన్నల్లో నడిచిన అధికార యంత్రాంగం, ఆమె చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణం నేడు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని బీఆర్ఎస్ నాయకత్వం వేసిన అడుగులు అనూహ్యంగా బెడిసికొట్టాయి. ఆ జాతీయ వ్యూహాల వైఫల్య ప్రభావం నేరుగా కవిత రాజకీయ భవిష్యత్తుపై తీవ్రంగాపడింది. ముఖ్యంగా ఢిల్లీమద్యం కుంభకోణం ఆరోపణలు, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ విచారణలు,ఎవరూ ఊహించని విధంగా తీహార్ జైలు జీవితం గడపాల్సి రావడం ఆమె ఇమేజ్‌ను, ప్రతిష్టను మూలమట్టంగా కుదిపేశాయి. ప్రజాజీవితంలో ఉన్న ఒక నాయకురాలికి ఆర్థికపరమైన ఆరోపణలు రావడంఅనేది అతి పెద్ద అవరోధం. తన నాయకత్వ లక్షణాలను మరింతగా నిరూపించుకోవాల్సిన తరుణంలో, ఇలాంటి న్యాయపరమైన చిక్కుల్లో కూరుకుపోవడం ఆమె కెరీర్‌కు ఊహించని బ్రేక్‌వేసింది. దీనికి తోడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంఆమె



కల్వకుంట్ల కవిత

సంక్షోభాన్ని రెట్టింపు చేసింది. అధికారంలో ఉన్నప్పుడు వెన్నంటి నడిచిన వారు, పదవులు అనుభవించిన వారు సంక్షోభ సమయంలో దూరంజరగడం లేదా మౌనం వహించడం రాజకీయాల్లో సహజమే. ఆ కఠినవాస్తవాన్ని ఇప్పుడు ఆమె స్వయంగా అనుభవిస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ పథకాలతో ప్రజల్లో బలం పెంచుకునే ప్రయత్నం చేస్తుం డగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇక్కడ ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ రెండు జాతీయ పార్టీలమధ్య, బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ఇలాంటి సంక్లిష్టమైన తరుణంలో, కవిత తన వ్యక్తిగత రాజకీయ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కత్తిమీద సాము లాంటిదే. ఆమెముందున్న దారి పూలపాన్పు కాదు, పక్కా పద్మవ్యూహం.ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె ప్రాధాన్యత అంతా క్రియాశీలక రాజకీయాల కంటే ముందు, తన చుట్టూ బిగుసుకున్న న్యాయపరమైన ఉచ్చునుంచి సురక్షితంగా బయటపడటం పైనే ఉండకతప్పదు. కోర్టుకేసుల నుంచి క్లీన్‌చిట్ సాధించకుండా, మళ్లీ పాత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పూర్వవైభవం సాధించడం అనేదిఆచరణాత్మకంగాఅసాధ్యం. తెలంగాణ ఉద్యమ సమయంలో సాధించిన సానుభూతి ఇప్పుడు ఆమెకు శాశ్వతరక్షణ కవచంగా నిలిచే అవకాశం లేదు.ఎందుకంటే, నేటి ఓటర్లుగతాన్ని పక్కనపెట్టి, ప్రస్తుత వాస్తవాల ఆధారంగా, జవాబుదారీతనం ఆధారంగా నాయకులను అంచనా వేస్తున్నారు. అయితే, ఇంతటి సంక్షోభం ఆమె రాజకీయ జీవితానికి ముగింపు అని భావిస్తే అది విశ్లేషకుల పొరపాటే అవుతుంది. నిజానికి, ఒక నాయకుడి అసలైనసామర్థ్యం అధికారంలో ఉన్నప్పుడు కాదు, అధికారానికి దూరమైనప్పుడు, ఇలాంటి కష్టకాలంలోనే బయటపడుతుంది.కవిత ముందు ఇప్పుడు ఒక స్పష్టమైన లక్ష్యంఉంది. గత వైభవం మీద ఆధారపడకుండా, వాస్తవాలను అంగీకరించి, కొత్త రాజకీయ వ్యూహాలతో ఆమె అడుగులు వేయాల్సి ఉంటుంది. న్యాయపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూనే, చెదిరిపోయిన పార్టీ కేడర్‌ను తిరిగి కూడగట్టుకుని, ప్రతిపక్షంలో ఒక బలమైన గొంతుకగా తనను తాను పునరావిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. ఆమె తనలోని పాత ఉద్యమకారిణిని మళ్లీ మేల్కొల్పి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే, భవిష్యత్తులో మరింత పరిణతి చెందిన, రాటుదేలిన నాయకురాలిగా మారే అవకాశం మెండుగా ఉంది. రాజకీయాల్లో ఎవరూ శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు, అలాగే శాశ్వత పరాజయాలు కూడా ఉండవు. ఇది ఆమెకు కేవలం అగ్నిపరీక్ష మాత్రమే కాదు, భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి సరికొత్త పునాది వేసుకునే ఒక గొప్ప అవకాశం. ఈపద్మవ్యూహాన్ని ఆమె ఎలా ఛేదిస్తారు,ఎలాంటి పోరాట పటిమను ప్రదర్శిస్తారు అనే దానిపైనే తెలంగాణ రాజకీయాల్లో ఆమె భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. •

(రచయిత:సీనియర్ జర్నలిస్ట్)

26-2P g5exHMNWJQEKTPR.qxd:26-2P g5exHMNWJQEKTPR.qxd 1/1/02 6:31 AM Page 1



# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఎపి

- రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్‌గా ఎపి నిలవబోతోంది
- మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి
- బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం
- రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్‌షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర




ఎపిలో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రంలోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్‌లో బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, శాశ్వత అయస్కాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్లీ పణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరిం చారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లా డుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడి దారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణ యాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది.

# తిరుమల సమాచారం

## నకిలీ వెబ్‌సైట్లతో అప్రమత్తంగా ఉండాలి

### - అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్స్ చేయాలి



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి నిర్వహించే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే తిరుమలలో వసతి, దర్శనం సౌకర్యం పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. తిరుమలలో గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై టిటిడి అప్రమత్తమైంది. కేరళకు చెందిన భక్తుడు సి.కె. సురేష్ బాబు తిరుమలలో "కర్ణాటక ప్రవాసి సౌధ" పేరుతో గదులు ఏర్పాటు చేస్తామని చెప్పిన వ్యక్తి చేత మోసపోయిన ఘటనపై ప్రభుత్వానికి ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, టిటిడి పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్లు గుర్తించారు. గూగుల్ సెర్చ్‌లలో ఈ నకిలీ వెబ్‌సైట్లు కనిపిస్తూ, భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలింది. దీంతో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు టిటిడి ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిటిడి చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను 'టిటిడి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిడిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్' ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## 3న అన్నప్రసాద వితరణ కేంద్రాల మూసివేత



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం తిరుమల, తిరుపతి, తిరుచానూరులోని టిటిడి ఆధ్వర్యంలోని అన్నప్రసాద వితరణ కేంద్రాలను మూసివేయనున్నారు. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్స్‌లో ఉన్న ఎస్వీ నిత్య అన్నప్రసాద భవనం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి విశ్రాంతి భవనంలోని క్యాంటీన్, అలాగే శ్రీనివాసం, విష్ణునివాసం వసతి సముదాయాల్లో భక్తులకు అందించే ఉచిత అన్నప్రసాద వితరణను తాత్కాలికంగా నిలిపివేస్తారు. అంతేగాక తిరుపతిలో ప్రభుత్వ వైద్యశాలలు, వివిధ ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులు, వారి సంరక్షకులకు అందించే అన్నప్రసాదాలను ముందస్తుగా పంపిణీ చేయనున్నారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, ఇతర ప్రాంతాల్లో ఫుడ్‌కౌంటర్లను మూసివేసి భక్తులకు పులిహోర వితరణ చేస్తారు.

## 2నుండి ఆన్‌లైన్‌లో వస్త్రాల వేలం

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన, పాక్షి కంగా దెబ్బతిన్న (287) లాట్ల ఆర్ట్ సిల్క్ చీరలు, హాఫ్ సారీస్, సిల్క్ చీరలు ఆర్డినరీ చీరలు ఆన్‌లైన్‌లో టిటిడి వేలం వేయనుంది. మార్చి 2వ తేదీ నుండి 9 తేదీ వరకు టిటిడి ఆన్‌లైన్‌లో ఇఎ ఐడి ఎన్‌ఓఎస్ 25597 నుండి 25602, 25604 నుండి 25609 ద్వారా ఈ వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అయిన ఆసక్తి కల్గిన బిడ్డర్లు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) ఎఇఒ (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో 0877 2264429 / 9959988470 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.

## 'వెంకటపతి విద్యా దీవెన'తో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పేద, వెనుకబడిన వర్గాల యువత రాష్ట్ర, కేంద్ర సివిల్ సర్వీసుల్లో ప్రవేశించేందుకు ఉచితంగా మూడు సంవత్సరాలపాటు కోచింగ్ అందించనున్న 'వెంకటపతి విద్యా దీవెన' అందరూ వినియోగించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిదులు భాగవతుల రవికుమార్, చెన్ను రమేష్, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య గ్రూప్ సంస్థల గౌరవ చైర్మన్ డాక్టర్ పి.వి. లక్ష్మయ్య, ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మార్గదర్శకత్వంలో సివిల్స్ పరీక్షలు రాసినట్లు సిఎండి శివశంకర్ తెలిపారు. వ్యక్తిత్వం, పేదల పట్ల ఉన్న మక్కువ, సమాజ సేవా దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంపై ఎటువంటి అపోహలు లేకుండా ఉండేందుకు అనేక ప్రశ్నలు అడిగి స్పష్టత పొందారు. డాక్టర్ లక్ష్మయ్య ప్రతీ ప్రశ్నకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం యువతీ యువకులకు కలిపి మొత్తం 200 మందికి అందించబడుతుందన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలోని పిపిఆర్ ఎడ్యుకేషన్ సిటీలో బాలురకు పరీక్ష కేంద్రంగా, బాలికలకు సిబిఆర్ ఎడ్యుకేషన్ సిటీ, కేతన కొండ విజయవాడలో పరీక్షాకేంద్రం ఉంటుందాన్నరు. బాలురు దరఖాస్తులకు మార్చి 31 తుది గడువుగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 5న జరుగుతుంది. బాలికలకు దరఖాస్తుల చివరి తేదీ మార్చి 10, ప్రవేశ పరీక్ష మార్చి 15న ఉంటుందన్నారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో చేరలేని పేద సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. నమోదుకోసం 78420 54669కు మెసేజ్ చేయాలన్నారు.

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ



శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ భరోసా కల్పించారు. డయేరియా ప్రబలిన దమ్మలవీధి, కంద్రవీధిలోని బాధిత కుటుంబాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌లతో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన మండల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. డయేరియాతో బాధపడుతున్న దమ్మలవీధి గోల్కొండ వీధికి చెందిన కెల్లి రమణమ్మను పరామర్శించి వాంతులు విరేచనాలు అవుతున్నాయా లేదా అని అడుగగా తగ్గినట్లు రమణమ్మ చెప్పారు. ఆరోగ్యం బాగుందా లేదా అని మంత్రి అడుగగా ప్రస్తుతం బాగానే ఉన్నట్లు రమణమ్మ మంత్రికి వివరించారు. వేడి చేసిన నీటిని మాత్రమే త్రాగాలని మంత్రి సూచించారు. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, అధైర్యం పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్ సస్పెన్షన్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం ఇందుకు కార్పొరేషన్ కమిషనర్ హనుమంతు కూర్మారావుపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు.

# కూతుర్ని చంపేసింది!

- తిరుపతిలో దారుణ ఘటన
- పోలీసుల విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: వివాహేతర సంబంధం చివరకు నవమాసాలు మోసి కన్నపేగును కూడా దారుణంగా చిదిమేసింది. అల్లారుముద్దుగా ఓలలాడించి అన్నంతినిపించాల్సిన చేతులతోనే దారుణంగా హత్యచేసి ఆపై ఏమీతెలియనట్లు బుకాయించింది. అమ్మమ్మ ఫిర్యాదుతో ఈ విషాద ఘటనను తిరుపతి తూర్పుపోలీసులు తమదైన శైలిలో చేధించి వెలుగు లోకి తీసుకువచ్చారు. తూర్పు పోలీసుల వివరాల మేరకు ఆటోనగర్‌లో నివాసముంటున్న నాగ రత్నమ్మకు రంగాతో వివాహమైంది. వీరికి ఆశాలత(19) ఉంది. ఆమెకు రాజేశ్‌తో వివాహమైంది. దుర్గ రెండున్నరేళ్ళ పాప ఉంది. కొంత కాలం క్రిందట కుటుంబ కారణాలతో భర్తతో విడిపోయిన ఆశాలత తిరుపతి పోస్టల్ కాలనీలో నివసిస్తోంది. కొంతకాలం క్రిందట ఆమెకు ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్‌తో పరిచయం ఏర్పడింది. అది సహజీవనానికి దారితీసింది. అతనిని పెళ్లి చేసుకోవాలని ఆశాలత నిర్ణయించుకుంది. తమకు చిన్నారి అడ్డుగా ఉంటుందని, తన కొత్త జీవితానికి దుర్గ అడ్డంకిగా మారుతుందని భావించి అమానుష నిర్ణయం తీసుకుంది. ఆపై ఏమీ తెలియనట్లు ఎరిగింది. ఈ విషయం తెలుసుకున్న అమ్మమ్మ నాగరత్నమ్మ మనవరాలి గురించి ఆరా తీసింది. అయితే మనవరాలు కనబడుటలేదని నాగరత్నమ్మ ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు అనుమా నంతో తల్లి ఆశాలతను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. పోలీసుల విచారణలో కూతురిని హత్య చేసి, స్వర్ణముఖి నది సమీపంలో పాతిపెట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించింది. దీంతో ఆమెను తూర్పు పోలీసులు లోతుగా విచారణ చేశారు. కేవలం వివాహేతర సంబంధం అడ్డుకావడంతోనే కన్నకూతురిని హతమార్చిందని తేలింది. ఈ దారుణ ఘటన వెలుగుచూడటంతో సమాజంలో మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రియుడి వ్యామోహంలో పడి చిన్నారిని ప్రాణం తీసిన తల్లికి తగిన శాస్తిచేయాలని, కఠినంగా శిక్షించాలని మహిళలు డిమాండ్ చేశారు. తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు ఈ కేసును మరింతగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ విషాదఘటనకు కారణమైన రెడ్డికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వైద్యులు మానవత దృక్పథాన్ని కలిగి ఉండాలి

## గవర్నర్ అబ్దుల్ నజీర్



వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: వైద్యులు తప్పనిసరిగా మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలంలోని కోంద్రుపాడు గ్రామ పరిధిలో ఉన్న కాటూరి మెడికల్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. కాటూరి మెడికల్ కళాశాలను అద్భుతంగా నిర్మించారని, ఇక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మాదిరిగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. పేద, ధనిక అనే ఇద్దరు రోగులు ఉంటారని వైద్యం కోసం ధనవంతులు డబ్బు చెల్లిస్తే, పేదలు ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు. ఏఐ అనేది వైద్య వృత్తిలోకి ప్రవేశించిందని, నైతిక విలువలు, బాధ్యతలతో ఏఐని వైద్య రంగంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వారందరూ జీవితకాలం కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉండాలని పేర్కొన్నారు.

కాటూరి మెడికల్ కళాశాలలో వేలాదిమంది వైద్యులను తయారు చేసి సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు అన్నారు. వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారని, అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని తెలియజేశారు. అన్ని వృత్తుల్లో కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని చెప్పారు. గుండె చికిత్స ఆపరేషన్ థియేటర్‌ను గవర్నర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇక్కడి క్యాథ్ ల్యాబ్ అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నందుకు మెడికల్ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతి గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కాటూరి మెడికల్ కళాశాల యాజమాన్యం మెమొండో, శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు గవర్నర్ తన చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెడికల్ కళాశాల చైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ స్వైర రావు, సూపరిండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్, మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ చల్లా మోహన్రావు హెచ్వోడీలు, అధ్యాపకులు, మెడిసిన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# భక్తితో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయి

## శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ సిఎం వైఎస్ జగన్



వేంపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భక్తి మార్గం ద్వారా శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ బుధవారం నందిపల్లిలో వెలసిన నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితుల నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనం తరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని, దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయల ప్రతికలని వెల్లడించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకీ నిదర్శనమన్నారు. నందీశ్వరుడి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షి ంచారు. కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేంపల్లె మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, శ్రీనందీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, ఇతరత్రా ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో చిక్కిన రూరల్ సిఐపై మరో కేసు

పులివెందుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రెండు లక్షలు డిమాండ్ చేసి ఎసిబి వలలో చిక్కిన పులివెందుల రూరల్ సిఐ ఎన్వీ రమణపై ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు మరో కేసు నమోదు చేశారు. సింహాద్రిపురంలో మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ కేసుకు సంబంధించి మోటార్ బైక్ విక్రయదారుడైన అనంతపురం జిల్లా కదిరికి చెందిన వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వాహకుడు బ్రహ్మాం వద్ద నుండి ఈనెల 23న సింహాద్రిపురం ఎస్.ఐ అనిల్ కుమార్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డి.ఎస్పీ సీతారామారావు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో సి.ఐ ఎన్వీరమణ ఇంట్లో నిర్వహించిన సోదాల్లో 20 తులాల బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలు, విలువైన ఆస్తి పత్రాలు, 59 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాలలో డూప్లెక్స్ ఇళ్లు వున్నట్లు గుర్తించారు. కీలక ఆధారాలను ఏ.సి.బి అధికారులు సేకరించారు. సిఐ ఇంట్లో నుంచి పత్రాలు తీసుకెళ్తున్న హోంగార్డును అదుపులో తీసుకున్నారు. అతని వద్ద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సి.ఐ ఎన్వీ రమణ ఇంట్లో 59 మద్యం బాటిళ్లు లభించడంతో ఎక్సైజ్ శాఖ తరపున కేసు నమోదు చేసినట్లు పులివెందుల ఎక్సైజ్ సి.ఐ చెన్నారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని సి.ఐ చెన్నారెడ్డి తెలిపారు.



# 'సేవ్ పునర్వికా' సక్సెస్

- చికిత్సకు అవసరమైన డబ్బు వచ్చినట్లే... ఇక ఎవరూ విరాళాలు ఇవ్వొద్దు
- తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించే చాన్స్
- కర్నూలులో పోలీసులను కలిసిన పాప తండ్రి సురేష్

కర్నూలు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: పసిపాప ప్రాణం కాపాడే ఆపరేషన్ 'సేవ్ పునర్వికా' కార్యక్రమం సక్సెస్ అయ్యింది. తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల వరకు దాతలు స్పందించారు. ఎందరో దాతలు వారికి తోచిన సహాయం అందించారు. పాప చికిత్సకు అవసరమైన డబ్బు సమకూరింది. ఆసుపత్రిలో ఉన్న చిన్నారి పునర్వికకు అవసరమైన రూ.16 కోట్ల విలువచేసే జోల్ జెన్ స్మా ఇంజక్షన్ అందించనున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి సురేష్ కర్నూల్‌కి వచ్చారు. చికిత్సకు, విదేశాల నుంచి మందుల కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పనుల్లో అధికారులను కలిశారు. అదే క్రమంలో పోలీస్ అధికారులను కలిసి పాప చికిత్సకు సేకరించిన విరాళాలపై వివరణ ఇచ్చారు. అంతేగాక తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరిస్తుండడంతో విరాళాలు ఇవ్వడం ఆపేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రకటించినట్లు పోలీసులకు చెప్పారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె పేరు పునర్వికశ్రీ. 2025 మే 12న జన్మించింది. ఆ చిన్నారి ఆరు నెలలైనా తన శరీరాన్ని కదిలించలేకపోయేది. తల్లిదండ్రులు వెంటనే కర్నూలులోని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన డాక్టర్లు.. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని చెప్పారు. ఈ సమస్య ఉన్నవారి వెన్నెముకలోని కణాలు దెబ్బతిని కండరాల బలహీనత, క్షీణత ఉంటుంది. అందుకే ఆ పాప తన శరీరాన్ని కదిలించలేకపోయింది. ఈ వ్యాధికి సంబంధించి ఒకే ఒక్కసారి జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని విలువ అక్షరాలా రూ.16 కోట్లు. చిన్నారి పునర్వికశ్రీ తండ్రి సురేష్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న షాపులో సెలూన్ నిర్వహించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి కనీసం వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి. ఏకంగా రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం కష్టమైన పని. పాపం ఆ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. సురేష్ దంపతులు పాపను బతికించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిని కలిసి సహాయం కోరారు. ఆమె పిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50 లక్షలు సహాయం తెప్పించింది. మంత్రి టిజి భరత్‌ను కలిసి సాయం చేయమని కోరగా ఆయన సాయం కోసం ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అమరావతికి వెళ్లి అధికారుల్ని కూడా కలిసి తమ బిడ్డను బతికించేందుకు సాయం చేయమని అడిగారు. అలాగే ఫండ్ రైజింగ్ కూడా చేశారు. అలా కొంత డబ్బు వచ్చింది. పునర్వికకు వచ్చిన కష్టం గురించి తెలిసి తెలుగు రాష్ట్రాలకు చెందిన సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లు చలించిపోయారు. అందరూ కలిసి సేవ్ పునర్వికా పేరుతో ఫండ్ కలెక్ట్ చేసేందుకు క్యాంపెయిన్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సేవ్ పునర్వికా పేరుతో హ్యాష్‌ట్యాగ్ వైరల్ అయ్యింది. పెద్ద వాళ్ల నుంచి స్కూల్ పిల్లల వరకు అందరూ తమకు తోచిన సాయం చేశారు. తన కూతురి ప్రాణాలు కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది చేస్తున్న ప్రయత్నాన్ని చూసి పునర్వికా తండ్రి సురేష్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం పాప వైద్యానికి అవసరమైన డబ్బు దాతల నుంచి వచ్చిందని సురేష్ ప్రకటించారు. కాగా సేవ్ పునర్వికా పేరుతో తప్పుడు వ్యక్తులు ఫండ్ రైజింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున సేవ్ పునర్వికా ఫండ్ రైజింగ్‌ను ఆపేయాలని తాను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశానని వివరించారు. ఏది ఏమైనా తన పాప చికిత్స కోసం సహకరించిన అందరికీ ఆయన పాదాభివందనాలు తెలియజేశారు.

## జెఇఇ మెయిన్ బిలో ఎపి టాపర్‌గా తిరుమల విద్యార్థి హార్షాదిత్య

### తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్క్, బి ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులోని తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ టాపర్‌గా నిలిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.

బి ప్లానింగ్ విభాగంలో పైలా హార్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఆంధ్రప్రదేశ్ టాపర్ గా నిలిచాడని, గొల్లా ప్రభవ్ తేజ 99.92 పర్సంటైల్, గన్నమనీడి వాత్సల్య 99.57 పర్సంటైల్, గెడ్డం రాజ నవీన్ తేజ 99.42 పర్సంటైల్, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ సాధించారని ఆయన తెలిపారు. 95 పర్సంటైల్ పైన 51 మంది, 90 పర్సంటైల్ పైన 123 మంది విద్యార్థులు సాధించారని ఆయన అన్నారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వీ.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# ఎపి పర్యాటకానికి మహర్దశ

● పారిశ్రామిక హోదా కల్పన ● 18 నెలల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు ● కేంద్ర పథకాల ద్వారా రూ.429.06 కోట్లు మంజూరు ● రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక సర్క్యూట్లు, హోమ్ స్టేలు ఏర్పాటు ● శాసనమండలిలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలిచ్చిన మంత్రి ● విపక్ష సభ్యుల తీరుపై మంత్రి దుర్గేష్ ఆగ్రహం ● పర్యాటక శాఖ వివరాలు పారదర్శకంగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచామని వివరణ ● సరైన డిపిఆర్, బ్రాండింగ్ కంపెనీలతో వస్తే పార్టీలకతీతంగా సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తద్వారా భారీస్థాయిలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. బుధవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన, స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 39,264 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడం వల్ల గత 18 నెలల్లోనే రూ.20,088 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, ఇది ఒక విప్లవాత్మక మార్పు అని ఆయన అభివర్ణించారు. ఇందులో రూ.9,445 కోట్లతో సుమారు 7,348 గదుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామన్నారు. అంతర్జాతీయ వేదికపై ఏపి బ్రాండ్‌ను పెంపొందించేందుకు కృషి చేశామన్నారు. తద్వారా పర్యాటక రంగంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా సిఐఐ సమ్మిట్‌లో పెట్టుబడులు వెల్లువెత్తాయని ఎంఓయూలు కుదుర్చుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని పిల్గ్రిమ్ రెజువనేషన్ అండ్ స్పిరిచువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్(ప్రసాద్), స్వదేశీ దర్శన్ 2.0, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (సిబిడిడి), స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్స్ (శాస్కి) తదితర పథకాల కింద రాష్ట్రానికి రూ.429.06 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి దుర్గేష్ వివరించారు. శాస్కి ద్వారా అఖండ గోదావరికి రూ.94.44 కోట్లు, గ్రాండ్ క్యానియన్ ఆఫ్ ఇండియా అయిన గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, అరకులోయ బొర్రా గుహల ఎక్స్ పీరియన్స్ సెంటర్ అభివృద్ధికి రూ.29.88 కోట్లు, సిబిడిడి ద్వారా అహోబిలం అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రపంచస్థాయి బౌద్ధగమ్యస్థానంగా నాగా ర్జునసాగర్ బౌద్ధ వారసత్వ కేంద్రాల అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రసాద్ ద్వారా అన్నవరం, సింహాచలం వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాల్లో నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.54.04 కోట్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయని వివరించారు.

**కొత్త ప్రతిపాదనలు - పర్యాటక సర్క్యూట్లు**

ఇప్పటికే కేంద్రానికి మరిన్ని ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రసాద్ పథకం క్రింద గుంటూరు జిల్లాలో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, శ్రీ గ్రుమల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామన్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద మచిలీపట్నం బీచ్ ను వైబ్రాంట్ బీచ్ గా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని వివరించారు. ఇవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్‌ను కలిసి డీపీఆర్‌లు అందించామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. విశాఖ-అరకు, విశాఖ- సింహాచలం -అరసవల్లి, రాజమహేంద్రవరం సర్క్యూట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ప్రత్యేక సర్క్యూట్, అమరావతి, తిరుపతిలలో వివిధ రకాల సర్క్యూట్ లు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కోనసీమలో హోమ్‌స్టే పాలసీ తీసుకొచ్చి హోమ్ స్టేలను పెంపొందిస్తున్నామన్నారు.

**పారదర్శకత - పెట్టుబడిదారులకు ఆహ్వానం**

పర్యాటక ప్రాజెక్టుల కోసం అందుబాటులో ఉన్న భూముల వివరాలను (సర్వే నంబర్లతో సహా) పర్యాటక శాఖ వెబ్‌సైట్‌లో బహిరంగంగా ఉంచామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిబంధనల ప్రకారం డిపిఆర్‌లతో, బ్రాండింగ్ కంపెనీలతో వస్తే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇవేవీ తెలుసుకోకుండా కొందరు సభ్యులు పర్యాటక శాఖపై నిందలు వేయడం తగదన్నారు. దరఖాస్తు చేసుకునే ఉద్దేశముంటే పార్టీలకతీతంగా సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. ఈ సందర్భంగా అధికారుల స్పందనపై కొందరు శాసన మండలి సభ్యులు లేవనెత్తిన అంశాలపై స్పందిస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తో పాటు మంత్రి అచ్చెన్నాయుడు కూడా స్పష్టం చేశారు. శాసనమండలి సభ్యులు సత్యదూరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. అటవీ, పర్యాటక, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖల మధ్య సమన్వయం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సిఎం చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ నిరంతరం సమీక్షి స్తోందని, తద్వారా పర్యాటక రంగాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.



## అలిగి వచ్చిన బాలుడు... సురక్షితంగా అప్పగింత

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి వచ్చిన బాలుడ్ని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద టిటిడి భద్రతా సిబ్బంది గుర్తించి తల్లిదండ్రులకు సురక్షి తంగా అప్పగించారు. తెలంగాణ ఘట్‌కేసర్‌కి చెందిన లావేటి రఘునందన్, మానస దంపతుల కుమారుడు లావేటి సుజిత్ కుమార్ ఈనెల 14న ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి చేరుకున్నాడు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న బాలుడిని గమనించిన టిటిడి భద్రతా సిబ్బంది అక్కున చేర్చుకున్నారు. వెంటనే బాలుడ్ని పలకరించి వివరాలను సేకరించారు. ఆపై అతని తల్లిదండ్రులను సంప్రదించి సమాచారం అందించారు. బుధవారం ఉదయం తిరుపతికి చేరుకున్న తల్లిదండ్రులకు బాలుడ్ని సురక్షి తంగా అప్పగించారు. తమ కుమారుడు క్షేమంగా దొరకడంతో కుటుంబ సభ్యులు టిటిడి అలిపిరి ఎవిఎస్ఓ రమేశ్ కృష్ణ, భద్రతా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా ప్రయాణికుల సంఖ్య 65శాతానికి పెరిగింది

● 47 కోట్ల ఉచిత ప్రయాణాలు ● రూ.1660 కోట్ల సబ్సిడీ ● మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిలో మహిళా ప్రయాణికుల సంఖ్య 65శాతంకి పెరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు. అసెంబ్లీలో బడ్జెట్ డిమాండ్‌పై చర్చలో మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత ప్రయాణంపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రవాణా శాఖలో ఆటోమేషన్-ఎడిటీటీ. ఎటీఎస్‌లను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 15-08-2025న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సిటి ఆర్డినరీ, సిటి ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు సహా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 47 కోట్ల ప్రయాణాలు జరగగా, రూ.1660 కోట్ల సబ్సిడీ ప్రభుత్వం భరించిందన్నారు. ఈ పథకం అమలుతో మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 65కు పెరిగిందని, రోజుకు సగటున 25 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా 2025-26లో 2,90,669 మంది డ్రైవర్లకు రూ.436 కోట్లు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. డోన్ (కర్నూలు), దర్శి (ప్రకాశం)లలో డ్రైవర్ల శిక్షణ పరిశోధన సంస్థలు (ఐడిటిఆర్) నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విశాఖ పట్నం గంభీరంలో రూ.16.50 కోట్లతో ఐసి సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పిఎంఈ బస్ సేవ ద్వారా 750 కొత్త బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, సిఎన్‌జి, ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## పరిశ్రమల కాలుష్యంపై చర్యలు తీసుకోండి

● అసెంబ్లీలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌ల చొరవతో పరిశ్రమలు భారీగా వచ్చాయి. అయితే ఆ పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు రోగాల పాలౌతున్నారు. పలువురు కిడ్నీవ్యాధులతో సతమతమౌతున్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శాసన సభలో సభ దృష్టికి తెచ్చారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమలు, కంపెనీలు తమ పరిశ్రమలను స్థాపించుకుంటున్నాయి. కానీ యువతకు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. ఉద్యోగాలన్నీ పొరుగు రాష్ట్రాల వారికి అందిస్తూ మా యువతను నిర్లక్ష్యం చేస్తున్నారని రాబోవు రోజుల్లో పరిశ్రమల్లో స్థానికులకు సంబంధించిన స్పష్టమైన ప్రణాళిక రూపొం దించాలని స్థానిక యువకులకు ఇన్ని ఉద్యోగాలని ప్రణాళిక రూపొందించాలని సుధీర్‌రెడ్డి కోరారు. పరిశ్రమల వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. దీనివల్ల తొట్టంబేడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. అయితే వాతావరణ కాలుష్య శాఖకు తాను పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని సభ దృష్టికి తెచ్చారు. కాబట్టి స్పష్టమైన ఆదేశాలు జారి చేయాలని కోరారు. పరిశ్రమలు గ్రామాల అభివృద్ధికి వినియోగించే సిఎస్ఆర్ నిధుల వినియోగం ఆగమ్యగోచరంగా ఉందని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. తమ నియోజకవర్గంలో 40 పరిశ్రమలుంటే వారు నిధులు ఎక్కడ వినియోగిస్తున్నారో అంతుపట్టడం లేదని సభ దృష్టికి తెచ్చారు. వారు ఎక్కడెక్కడ నిధులు వినియోగించారో వివరాలు తనకు కూడా ఇచ్చేలా చేయాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సభలో స్పీకర్ దృష్టికి తెచ్చారు.



కాపులపై ప్రేమ ఉంటే అంబటి రాంబాబును

## సిఎం అభ్యర్థిగా ప్రకటించాలి

● జనసేన నేత కిరణ్ రాయల్ సవాల్

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: కాపులపై వైసిపి అధినేత జగన్‌కు ప్రేమ ఉంటే అంబటి రాంబాబును వైసిపి అధ్యక్షుడిగా ప్రకటించాలని, లేకుంటే ఆ పార్టీ తరపున సిఎం అభ్యర్థిగా అయినా ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా అని తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ సవాల్ విసిరారు. బుధవారం తిరుపతిలో జనసేన ఉద్యమి పోస్టర్‌ను ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ అన్నారు. జనసేనాని తీసుకునే ప్రతి నిర్ణయాన్ని కార్యకర్తలు ఉద్యమంగా తీసుకుంటామన్నారు. ఇప్పటికే 16 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, రేపటి నుంచి జనసేన సభ్యత్వం పండుగలా కొనసాగుతుందని తెలిపారు. కాపుల్లో కుంపటి రాజేసి జగన్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కల్తీ నెయ్యి విషయంలో డిప్యూటీ సిఎం అసెంబ్లీలో స్పష్టంగా మాట్లాడారని, ఆయన మనోవేదనను రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు.

## హైకోర్టులో సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ హైకోర్టులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బుధవారం ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై కేసు నమోదైంది. రఘురామ అరెస్ట్ సమయంలో ఏపీ సీఐడీ ఎస్పీగా ఆయన ఉన్నారు. రెండు రోజుల క్రితం సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసేందుకు ఎస్పీ దామోదర్ బీహార్ వెళ్లారు. ఈ క్రమంలోనే ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించింది బీహార్ కోర్టు. దీంతో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు సునీల్ నాయక్. ముందస్తు బెయిల్ పిటిషన్ గురువారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

40యేళ్ల కేసును పరిష్కరించిన లోకాయుక్త

## రైతుకు నష్టపరిహారం చెల్లింపు

కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: భూ సేకరణకు సంబంధించి 40 సంవత్సరాలు కాలం నాటి భూపరిహారం చెల్లింపుకు సంబంధించిన సమస్యను ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త పి.రజని పరిష్కరించారు. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, బొర్రపాలెంకు చెందిన కె.వి.ఎస్.సూర్యనారాయణ మూర్తికి చెందిన ఆర్.ఎస్.నెం.67/2లోని 0.76 ఎకరాల భూమిని ప్రభుత్వం ఎస్.కె.కె.వై.ఆర్. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సేకరించింది. ఆ మేరకు 1980 అక్టోబర్‌లో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ప్రకటించారు. సదరు భూమికి సంబంధించిన నష్టపరిహారం ఏలూరు సబ్ ఆర్డినేట్ జడ్జి కోర్టు మంజూరు చేసిన మొత్తాన్ని చెల్లించేందుకు సంబంధిత అధికారులు ఆసక్తి చూపలేదు. దీంతో బాధితులు 2022లో లోకాయుక్తను ఆశ్రయించారు. విచారణ అనంతరం ఉపలోకాయుక్త సంబంధిత అధికారులకు తక్షణ చర్యల కోసం ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ స్పందించారు. దీంతో ప్రభుత్వం జీవో ఆర్.టి. నెం.2338 తేది 25.08.2025 ద్వారా రూ.1,47,078/లు విడుదల చేసి బిల్లు మొత్తాన్ని ఫిర్యాదిదారుని ఖాతాలో జమ చేసింది. ఈ విషయంపై ఫిర్యాదుదారుడు లోకాయుక్త సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పౌరుల హక్కులను పరిరక్షించడానికి, పరిపాలనలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి, చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం విషయాలలో ఈ సంస్థ తన నిబద్ధతను ప్రదర్శిస్తుందని పి. రజనీ, ఉప లోకాయుక్త తెలియజేశారు.

## ఎపిఆర్ సెట్ ర్యాంక్ కార్డు విడుదల

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ ఎపిఆర్ సెట్ 2024-25 ర్యాంక్ కార్డ్సను విడుదల చేశారు. అభ్యర్థుల కోసం పూర్తి వివరాలు ఉన్నత విద్యా మండలి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచబడిందని ఎపి-ఆర్ సెట్ కన్వీనర్ ఆచార్య ఆర్.ఉష, కోకన్వీనర్ ఆచార్య జాన్ సుష్మ తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్:// సిఇటిఎస్.ఎపిఎస్‌హెచ్ఇ.ఎపి.జిఒవి.ఇన్/ఆర్‌సెట్ వెబ్‌సైట్ పరిశీలించాలని సూచించారు.


## ఇంటర్న్‌షిప్‌పై యార్లగడ్డ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: చదువుకునే విద్యార్థులకు వృత్తినైపుణ్యాలను అందించేందుకు గానూ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం పక్కాగా నిర్వహించేందుకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ నేతృత్వంలో నలుగురు శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తామని బుధవారం మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించారు. అంతకు ముందు శాసనసభలో యార్లగడ్డ మాట్లా డుతూ ఇంజనీరింగ్‌తో పాటు డిగ్రీ విద్యార్థులకు కళాశాల నుండి చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చే సమయానికి వారికి ఉద్యో గావకాశాలు కల్పించాలంటే సరైన నైపుణ్యశిక్షణ అవసరమన్నారు. ఇందుకోసం ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్నషిప్ చేసేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జిఒ జారీ చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇదే తరహాలో తాను కెడిసిసి చైర్మన్‌గా పనిచేసిన సమయంలో 120మంది విద్యార్థులకు ఇంటర్నషిప్ చేసే అవకాశం కల్పించటంతో వారిలో 40మందికి పైగా హైదరాబాద్‌లో ప్రముఖసంస్థల్లో ఉద్యోగాలు లభించాయని ఉదహరించారు. గన్నవరం మండలం కేసరపల్లిలో ఏఐ, డేటా సైన్స్, సర్వీస్‌నౌ వంటి భవిష్యత్ కోర్సులో హెచ్‌సిఎల్ సహకారంతో నైపుణ్యశిక్షణ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఈశిక్షణా కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రారంభిం చాలని యార్లగడ్డ కోరారు. యార్లగడ్డ ప్రస్తావించిన అంశాలకు మంత్రి లోకేష్ సమాధానం ఇస్తూ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమం అన్నారు. కేవలం ప్రభుత్వం జిఒ ఇచ్చినంత మాత్రాన ప్రయోజనం లేదని దానిని సక్రమంగా నిర్వహించేలా మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తాను మూడు సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేసానని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహణపై యార్లగడ్డ నేత ృత్వంలో కమిటీ నియమించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసారు. ఈకమిటీ ఇంటర్న్‌షిప్ పై అధ్యయనం చేసి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని మంత్రి లోకేష్ సభలో కోరారు.

ట్రావెల్ ఎక్స్‌పో ఎస్ఎటిటిఎఫ్‌లో మెరిసిన

## ఎపి పర్యాటక రంగం



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో న్యూఢిల్లీలోని యశోభూమిలో ఫిబ్రవరి 25 నుండి 27 వరకు జరుగుతున్న దక్షిణాసియాలోనే అతి పెద్ద ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్ (సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్)లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రతినిధుల బృందం చురుగ్గా పాల్గొన్నది. రాష్ట్ర పర్యాటక శాఖ తరపున డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మారాణి, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్ అహ్మద్ తదితర ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొని ఏపీ పర్యాటక రంగానికి సంబంధించిన విశేషాలను ప్రపంచ దేశాల ప్రతినిధులకు వివరించారు. ఏపీ పర్యాటక శాఖ స్టాల్లలో రాష్ట్రంలోని ప్రముఖ ట్రావెల్, హాస్పిటాలిటీ సంస్థలు తమ సేవలను ప్రదర్శించాయి. ఇందులో విశాఖపట్నం నుండి ప్రవాసిన్, ట్రెక్ సమ్, హాలిడే వరల్డ్, రాడిసన్ బ్లు రిసార్ట్‌లు, తిరుపతి నుండి బృందావన్ హాలిడేస్, స్టార్ లెట్ స్యూట్, న్యూఢిల్లీ నుండి ఈజ్ మై ట్రిప్ తదితర ప్రముఖ సంస్థలు భాగస్వాములయ్యాయి. ప్రధానంగా రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లను నేషనల్, ఇంటర్నేషనల్ లెవల్ టూర్ ఆపరేటర్లతో అనుసంధానం చేయడం ద్వారా పర్యాటక నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం లక్ష్యంగా ఏపీ బృందం తమదైన ప్రదర్శన చేసింది. పర్యాటక శాఖ రూపొందించిన 2024-29 నూతన పర్యాటక పాలసీ గురించి ఇక్కడి ప్రతినిధులకు వివరించారు. రాబోయే రోజుల్లో ఏపీకి మరిన్ని విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఏపీ టూరిజాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై యుద్ధం!

- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

-3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకా

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) నివారణ చర్యల్లో భాగంగా 14 సంవత్సరాలు నిండిన సుమారు 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్.పీ.వీ(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వనున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 0.5 ఎంఎల్ వ్యాక్సిన్ ను ఇంజక్షన్ రూపంలో ఇస్తామని, తద్వారా హెచ్.పీ.వీ వైరస్ ద్వారా వచ్చే క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1,683 ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. తొలివిడత కింద ఇప్పటికే కేంద్రం నుంచి 1,90,890 డోసుల వ్యాక్సిన్ రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. అవసరాలకు తగ్గట్లు వ్యాక్సిన్ కేంద్రం నుంచి రాష్ట్రానికి అందుతుందని తెలిపారు. ఈ నెల 28న ప్రధాని మోదీ రాజస్థాన్ లోని అజ్మీర్లో ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి తెలిపారు. వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమ ప్రారంభం, ఇతర ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ బుధవారం ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (నిల్వ) సదుపాయం కలిగిన 1,683 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే బాలికలకు వ్యాక్సిన్ అందిస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చేముందు అధికారులు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ ఇస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు సర్టిఫికేటు అందచేస్తారు. సుమారు 3 నెలలపాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుంది. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించిన వివరాలు యువిన్ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో రియల్ టైం డేటా కింద నమోదుచేస్తారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెచ్.పీ.వీ వైరస్ క్యాన్సర్ల (టైప్ 6,11,16,18 ) ముప్పు దాదాపుగా తగ్గుతుంది. 14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు కలిగిన బాలికలు రాష్ట్రంలో 3,45,377 మంది ఉన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల శాఖ నుంచి సేకరించిన సమాచారం ప్రకారం అత్యధికంగా కర్నూలు జిల్లాలో 23,957 మంది ఉన్నారు. తక్కువగా పోలవరం జిల్లాలో 2,777 మంది బాలికలు ఉన్నారు. 28 జిల్లాల్లో ఉన్న బాలికల సంఖ్యకు అనుగుణంగా వ్యాక్సిన్‌ను జిల్లాలకు పంపిణీ జరుగుతోంది.

తిరుమలలో అన్యమత ప్రచారాన్ని

## అడ్డుకున్నది వైఎస్సారే!



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డిదని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు తిరుమల అభివృద్ధి విషయంలో ఉదాశీనంగా వ్యవహరించిన తీరును ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. వైసిపి చేసిన తప్పులను తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆపాదించడంపై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు కూటమి ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేస్తూ, అసెంబ్లీ రికార్డుల నుంచి వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ హయాంలో ఏడు కొండలను రెండు కొండలు చేయాలని చూశారన్న విమర్శలను షర్మిల గట్టిగా తిప్పికొట్టారు. "జరిగిందంతా తప్పుడు ప్రచారమే. నాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబే బురద చల్లారు. వాస్తవానికి ఏడు కొండలు వెంకన్నవేనని 2007లో శాశ్వత జీవో ఇచ్చి చరిత్ర సృష్టించింది వైఎస్సార్" అని ఆమె గుర్తు చేశారు. తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత తన తండ్రిదేనని, లడ్డూకు 2009లో అంతర్జాతీయంగా పేటెంట్ రైట్స్ సాధించింది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. వైసిపి పాలనను, వైఎస్సార్ సంక్షేమ పాలనను ఒకటిగా చూడవద్దని షర్మిల హితవు పలికారు. "వైసిపి పాలన దోచుకుతినే పాలన అయితే, వైఎస్సార్ పాలన పేదల సంక్షేమ పాలన. వైసిపిలో అసలు వైఎస్సార్ లేనే లేడు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి ముమ్మాటికీ కాంగ్రెస్ మనిషి అని, కడవరకు కాంగ్రెస్‌లోనే బతికిన ఆయనను వ్యక్తిగతంగా దూషించడం చంద్రబాబుకు భావ్యం కాదన్నారు. వేద పండితుల కోసం ఆయుష్మాన్ భవ దళితుల కోసం దళిత గోవిందం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానేతను దేవుడిగా కొలుస్తారని అన్నారు.

ఆయేషామీరా శరీర అవశేషాలకు

## రేపు అంత్యక్రియలు

గుంటూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్యోదంతం ముగింపు దశకు చేరుకుంది. 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత విజయవాడలోని సీబీఐ కోర్టు ఈ నెల 21 నకీలక ఆదేశాలు జారీ చేసింది. నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని సీబీఐ నివేదిక ఇవ్వడంతో కేసును ముగిస్తున్నట్లు న్యాయాధికారి అన్నపూర్ణ ప్రకటించారు. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన తుది నివేదికను కోర్టు ఆమోదించి కేసును అధికారికంగా క్లోజ్ చేసింది. గతంలో రీ పోస్టుమార్టం సమయంలో సేకరించి భద్రపరిచిన ఆయేషా మీరా శరీర అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది.

ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తెనాలిలో ఆయేషా మీరా శరీర అవశేషాలకు మతపరమైన ఆచారాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన భద్రత, వసతులు కల్పించాలని జిల్లా ఎస్పీ, తెనాలి రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే, ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వ అధికారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించింది. 2007 డిసెంబరు 27 రాత్రి ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో తమ కూతురు ఆయేషా మీరా హత్యకు కారణమైన అసలు దోషులను శిక్షి ంచ లేకపోయారని, సీబీఐ దర్యాప్తుపై తమకు సంతృప్తి లేదని ఆయేషా తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉప లోకాయుక్త సిఫార్సుతో చర్యలు

రామచంద్రపురం మున్సిపల్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు

కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేసిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవా లని ఆంధ్రప్రదేశ్ ఉపలోకయుక్త తాజా గా ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు అక్కడి అధికారులు చర్యలు ప్రారంభిం చారు. ఈ విషయంపై బుధవారం కర్నూల్‌లోని లోకాయుక్త సంస్థ వివ రాలు వెల్లడించింది. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం మునిసిపాలిటీ లో ఆస్తి అసెస్మెంట్లు, పన్ను వసూళ్లు, ఇంజనీరింగ్ పనుల అమలుకు సంబం ధించిన ప్రభుత్వ నిధుల దుర్వినియో గంపై లోకాయుక్తలో ఫిర్యాదు నమోదయింది. నమోదైన ఫిర్యాదు నెం. 102/2024/బి1పై ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త విచారించి ఉత్తర్వులు జారీ చేశారు. దుర్వినియోగమైన మున్సిపల్ నిధులను రికవరీ చేయాలని, బాధ్యు లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ జంపన శ్రీనివాస గౌడ్ ఫిర్యా దు దాఖలు చేశారు. విజిలెన్స్ విచా రణలో వెలుగులోకి వచ్చిన అంశాలు, తదుపరి శాఖాపరమైన విచారణల ఆధారంగా సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించింది.

ong-7_ong-7.qxd 2/26/2026 12:50 AM Page 1






# బాల్యవివాహాలను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత...

- బాల్యవివాహాలను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత...
- చట్టం పట్ల పూర్తి అవగాహన కల్పించడంతోనే ఫలితాలు సాధ్యం... విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అప్ హోల్డ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ప్రారంభించిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ బాల్యవివాహాలను అరికట్టి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా వుందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ పిలుపు నిచ్చారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, అప్ హోల్డ్ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో బాల్యవివాహాల నిషేధ చట్టం పై అవగహాన కోసం ప్రచార రథాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ తన కార్యాలయం నుంచి ప్రారంభించారు. సంస్థ కోఆర్డినేటర్ డేవిడ్ రాజు, బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరవ ప్రకాశరావు ఇతర సభ్యులతో కలిసి కరపత్రాలను కూడా ఆవిష్కరించారు..ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ అప్ హోల్డ్ స్వచ్ఛంద సంస్థ ఇప్పటివరకూ విశాఖ పరిసరప్రాంతాల్లో 32 బాల్య వివాహాలను అరికట్టగలిగిందని అయితే ప్రజల్లో మరింత అగాహన కోసం ఇటు వంటి ప్రచారరథాలు ఉపకరిస్తాయన్నారు. అట్టడుగుస్థాయిలోని ప్రజలను విద్యావం తుల్ని చేయడం,వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచే చర్యలతో ఇటు వంటి సామాజిక రుగ్మతలను అరికట్టవచ్చున్నారు. చట్టం పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి బాల్య వివాహాల రహిత భారతదేశమే లక్ష్యంగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు..ఈ ప్రచార రథం మార్చి 8 మహిళా దినోత్సవం వరకూ ఎంపిక చేసిన హాట్ స్పాట్ లలో ప్రచారం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

## అర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ ఏర్పాట్లు..

- భద్రతా ఏర్పాట్లు సమీక్షించిన విశాఖ రేంజ్ ఐజీ "గోపీనాథ్ జెట్టి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి మండలం, చందనాడ రెవెన్యూ పరిధిలోని తమ్మయ్యపేట గ్రామం వద్ద త్వరలో ప్రతిష్టాత్మక అర్సి లర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం జరుగుతున్ననేపథ్యంలో బుధవారం విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా లు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో భూమి పూజ జరిగే ప్రదేశం చూసిన అనంతరం భద్రతా ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించారు చూశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ తోపాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఇతర కేంద్ర, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్ లు హాజరయ్యే అవకాశం ఉన్నందున అత్యున్నత స్థాయి భద్రతను సమీక్షించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ స్థలాలను ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. శంకుస్థాపన జరిగే ప్రదేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్థానిక పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యవేక్షణలో ఐజీ తో పాటు ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐలు మురళి, రామకృష్ణ, అప్పన్న, ఎస్సై సన్నీ బాబు , ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు .

## రూ.3.65 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గంటా

పద్మనాభం, ఫిబ్రవరి 25: ప్రభాతవార్త



రూ.3.65 కోట్లతో 11 కిలోమీటర్ల పొడవున అభివృద్ధి చేయనున్న అయినాడ రేవిడి రోడ్డు పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయినాడ రేవిడి రోడ్డు వల్ల అయినాడ, బొత్స పేట, తీళి తాళ్లవలస, కోరాడ, మజ్జిపేట, వెంకటాపురం, రేవిడి తదితర ప్రాంత ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్లువలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయం ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని.. నీళ్ల కుండీలు రెడ్డిపల్లి రోడ్డు పనులను పూర్తి చేశామని తెలియజేశారు. పాండ్రంగి బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిపాదించామన్నారు.రేవిడి పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభంరేవిడిలో రూ. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ను గంటా ప్రారంభించారు. దీని వల్ల రేవిడి పరిసర ప్రాంత ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపేట వేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.జగదీశ్వర రావు, ఇంజనీర్లు జగదీష్, నాయుడు ఎస్. ఈశ్వరి, డాక్టర్ లీలా ప్రసాద్, విజయ్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి, ఆవాల గంగరాజు, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ, రామరాజు, మజ్జి నందీష్, పొట్నూరు రాము, వాళ్ల నందిని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలో సాహితి.. పునర్వికకోసం పాదయాత్ర

- మొక్కలు నాటుతూ, ప్లాస్టిక్ రహిత సమాజం కోరుతూ.. ఇప్పుడు ప్రాణదాతగా ముందడుగు

గాజువాక, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త



తనకు తెలిసింది ఆడుకోవడం, చదువుకోవడం మాత్రమే కాదు.. తోటివారి కష్టంలో పాలుపంచుకోవడం కూడా అని నిరూపించింది ఆ 13 ఏళ్ల బాలిక. ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న రెండేళ్ల చిన్నారి పునర్వికను కాపాడుకునేందుకు, ఆమెకు అండగా నిలిచేందుకు గాజువాకకు చెందిన సాహితి నడుం బిగించింది.`జై భారత్ అసోసియేషన్త్ ఆధ్వర్యంలో సాహితి చేపట్టిన పాదయాత్ర స్థానికుల్లో స్ఫూర్తిని నింపుతోంది.సర్వధర్మ ప్రార్థనలతో....గాజువాక నుంచి సంపత్ వినాయక ఆలయం వరకు సాగిన ఈ పాదయాత్రలో సాహితి అడుగులు ఆశావహ దృక్పథాన్ని చాటాయి. మార్గమధ్యంలో ఆలయాలు, మసీదులు, చర్చిలను సందర్శించి.. పునర్విక త్వరగా కోలుకోవాలని ఆ దైవాన్ని వేడుకుంది. మత సామరస్యానికి ప్రతీకగా సాగిన ఈ యాత్ర అందరినీ ఆకట్టుకుంది. దాతల సహకారంతో పునర్విక మళ్ళీ నవ్వుతూ, ఆడుతూ కనిపించాలన్నదే తన ఏకైక కోరికని సాహితి ఆకాంక్షించింది.చిన్న వయసులోనే సేవా పథం.....సాహితి సేవా గుణం ఇప్పుడే పుట్టుకొచ్చింది కాదు. గతంలోనూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని ప్రచారం చేయడం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయడం వంటి కార్యక్రమాలతో ఆమె వార్తల్లో నిలిచింది. అంతేకాకుండా, తను దాచుకున్న చిరు మొత్తాన్ని కిడ్నీ, క్యాన్సర్ బాధితులకు విరాళంగా ఇచ్చి తన పెద్ద మనసును చాటుకుంది.ఈ కార్యక్రమంలో జయభారత్ అసోసియేషన్ ప్రతినిధులు షేక్ సుబాన్, ఆదిల్, వై.వి. కుమార్ తదితరులు పాల్గొని సాహితి చేస్తున్న ఈ సాహసోపేత యాత్రకు సంఘీభావం తెలిపారు. స్వార్థం పెరిగిపోతున్న నేటి సమాజంలో, తోటివారి కోసం ఆరాటపడుతున్న సాహితి వంటి బాలికలు రేపటి సమాజానికి దిశానిర్దేశకులని స్థానికులు కొనియాడుతున్నారు.

## గ్రేటర్‌లో బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లకు..

# చేయి తడపాల్సిందే..!




ప్లానింగ్ సిబ్బందికి కనకవర్షం కురిపిస్తున్న స్కీంలు
అవినీతి సొమ్ములివ్వకుంటే .. కొర్రీలతో ఫైల్స్ వెనక్కే..
బీపీఎస్ ముసుగులో అక్రమ నిర్మాణాల జోరు
నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అవినీతి సిబ్బంది

(ప్రభాతవార్త విశాఖపట్నం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం), ఎల్ఆర్ఎస్(లే అవుట్స్ రెగ్యులైజేషన్ స్కీం)లు జీవీఎంసీలోని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కనకవర్షం కురిపిస్తోంది. అనధికార కట్టడాలు, అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన అవకాశం టౌన్ ప్లానింగ్ విభాగంలో కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు ఓ పెద్ద వరంగా మారినట్టు తెలుస్తోంది. రెగ్యులర్ ప్లాన్ అప్రూవల్స్ తో పాటు ఆక్యుపెన్సీ వంటి ఫైల్స్ కు భారీగా అవినీతి సొమ్ములు తీసుకుంటున్న అధికారులకు బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లు కూడా భారీ అవినీతి ఆదాయాన్ని తెచ్చిపెడతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీకి రావలసిన పెనాల్టీ ఫీజుల్లోనూ కూడా కాస్త మతలబులు చేస్తూ.. పెద్ద మొత్తాన్ని జేబుల్లో వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చెల్లించి.. అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకొనేందుకు పలువురు ముందుకు వస్తున్నప్పటికీ.. పలువురు సిబ్బంది అవినీతి ముడుపులు కోసం పట్టిపీడిస్తున్నట్టు దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు..జీవీఎంసీలో అనధికార కట్టడాలు(బీపీఎస్), అక్రమ లే అవుట్స్(ఎల్ఆర్ఎస్) క్రమబద్ధీకరణకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటివరకు బీపీఎస్ కింద 5,332 దరఖాస్తులు రాగా, అందులో 595 అనుమతి పొందాయి. మరో 3,775 దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. ఎల్ఆర్ఎస్ కింద 5,527 దరఖాస్తులు రాగా, ఇందులో ఇప్పటివరకు 1,673 దరఖాస్తులు అనుమతి పొందాయి. మరో 2,749 దరఖాస్తులు పెండింగ్‌లో వున్నట్టు తెలుస్తోంది. అయితే... పెండింగ్‌లో అత్యధిక దరఖాస్తులుండడం వెనుక ముడుపులు ఇవ్వకపోవడమేనన్న వాదన బలంగా వినిపిస్తోంది. టౌన్ ప్లానింగ్ అదికారులు మాత్రం తమ చేయి తడపనిదే ఏ ఒక్క దరఖాస్తు(ఫైల్)ను ముందుకు వెళ్లనీయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడిచిన ఎనిమిదేళ్ళగా బీపీఎస్ కోసం ఎదురుచూసిన

మిగతా 8..లో

# క్షణికావేశం భార్యను హత్య చేశాడు

- ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి

ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



క్షణికావేశంలో భార్యను హత్య చేసిన ఒక వ్యక్తి ఆరిలోవ పోలీసులకు చిక్కినట్లు ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆరిలోవ పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఆరిలోవ బాలాజీ నగర్ లో దారుణం చోటుచేసుకుందని, భార్యపై పెంచుకున్న అనుమానంతో బురదపాటి దేవుడు (42) అనే వ్యక్తి తన భార్య దుర్గ (33)ను హత్య చేసినట్లు తెలిపారు. వీరిద్దరూ లైఫ్ స్టైల్ షోరూమ్ లో పనిచేస్తుండే వారని, కొంతకాలంగా దుర్గా తరచూ ఫోన్లో మాట్లాడుతుండడంతో వీరిద్దరి మధ్య చిన్న చిన్న వివాదాలు జరిగేవని, ఈ క్రమంలో భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న దేవుడు మంగళవారం ఉదయం ఆమెతో గొడవకి దిగాడు. గొడవ కాస్త ముదిరి ఆగ్రహంతో ఊగిపోయిన క్షణికావేశంతో అతడు దుర్గ మెడకు చున్నీతో గొంతు నులిని హత్య చేసినట్లు తెలిపారు. మృతిచెందిన దుర్గ తండ్రి నరసింహులు కుమార్తెకు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి చూడగా తలుపు లోపల నుండి వేసి ఉండడంతో తలుపు పగలగొట్టి చూడగా దుర్గ మెడపై గాయాలతో విగతజీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న సిఐ హెచ్ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. అయితే భార్యను హతమార్చిన హంతకుడు హత్య చేసి ఫ్రిజ్ వెనుక దాగుండడం గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. మృతురాల తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి హంతకున్ని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ హెచ్ మల్లేశ్వరరావు తో పాటు శాంతి భద్రతల ఎస్సైలు వై. కృష్ణ, వరహాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 8..లో

## ఏయూ సంఘటనలపై విచారణ ముమ్మరం చేయాలి

- ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలి
- పౌర చైతన్య వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య కోలవెన్ను చాంద్, సీహెచ్.ప్రమీల

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త




గత కొన్ని రోజులుగా ఏయూలో చోటు చేసుకున్న సంఘటనలు ఈ పౌర సమాజాన్ని ఎంతో ఆందోళనకు గురి చేస్తున్నాయని ఖిపౌర చైతన్య వేదిక (పీసీవీ) అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ కె. కోలవెన్ను చాంద్, సీహెచ్ ప్రమీల ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాయి. ఏయూ గ్రౌండ్ లో ఆర్ఎస్ఎస్ నిర్వహించిన కార్యక్రమాలు వివాదాస్పదంగా మారాయని, తద్వారా ఏబీవీపీ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణాత్మక పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయని గుర్తు చేశారు. వాస్తవానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అత్యంత ప్రజా వ్యతిరేక ఎనఈపి2020 విధానాన్ని అమలు చేస్తూ ఉన్నత విద్యా రంగాన్ని విధ్వంసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవసానంగా దేశంలోని యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్య వాతావరణం దెబ్బతిని, అధికార నియంతృత్వ పోకడలు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఏయూలోని విద్యార్థుల న్యాయమైన సమస్యలపై విన్నవించుకోవడానికి కూడా అధికా రయంత్రాంగం అనుమతించని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా విద్యా రంగ సమస్యలపై చర్చించడానికి కూడా వీలు కల్పించని నిరంకుశ ఆదేశాలు అమలవుతున్నాయని మండిపడ్డారు. చాలా చోట్ల విచ్ఛిన్నకర శక్తులు, అధికారయంత్రాంగ మద్దతుతో విద్యార్థుల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికి పని చేస్తూ మతతత్వ, ఫాసిస్టు ధోరణులు పెంచడానికి కృషి చేస్తున్నాయని ఆరోపించారు. అడ్డుకట్ట వేయాల్సిందే ఈ విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఒకవైపు సైద్ధాంతిక సాంస్కృతిక పోరాటాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల తక్షణ సమస్యల పరిష్కారానికి, యూనివర్సిటీల్ని కాపాడుకో అడ్డుకట్ట వేయాల్సిందే ఈ విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఒకవైపు సైద్ధాంతిక సాంస్కృతిక పోరాటాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల తక్షణ సమస్యల పరిష్కారానికి, యూనివర్సిటీల్ని కాపాడుకోవడానికి బలమైన ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని ప్రజా స్వామ్యయుతంగా నిర్మించాల్సిన అవసరం ఉందని చాంద్, ప్రమీ లఅభిప్రాయపడ్డారు.

## విశాఖ పాల కేంద్రాల్లో తనిఖీలు!

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గరంలో పాల కేంద్రాలలో ఆహార భద్రతా విభాగ అధికారులు తనిఖీ నిర్వహించారు. అక్కడికక్కడే పాలు స్పాట్ టెస్ట్ చేశారు. రాజమండ్రిలోని కల్తీ పాలు కారణంగా ఆరుగురు మృతి చెందగా, మరికొందరు ఆస్పత్రి పాలై నసంఘటనను దృష్టిలో పెట్టుకుని ఆహార భద్రతా విభాగ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయాన్నే ఫుడ్ సేఫ్టీ అధికారులు విశాఖలోని పలు పాల కేంద్రాలకు విచ్చేసి తనిఖీలు చేపట్టారు. పాలు సరఫరా చేస్తున్న కేంద్రాల వద్ద పరిస్థితుల్ని పరిశీలించారు. పాలు నాణ్యతను తెలుసుకోవడంతో పాటు ఖిస్పాట్ టెస్ట్ఖి చేశారు. శ్యాంపిళ్లను సేకరించి, ల్యాబ్కు పంపించామని ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

# మిలన్ 2026 విజయవంతంగా ముగిసింది

- ఐఎంఎస్ విక్రాంత్ మార్క్డ్ మారిటైమ్ మిలెస్టోన్‌లో వేడుక ముగింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



భారత నావికాదళం యొక్క ప్రధాన బహుపాక్షిక సముద్ర విన్యాసం మిలన్ 2026 బుధవారంతో ముగిసింది. విశాఖపట్నం తీరంలో భారతదేశ స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో ముగింపు వేడుకతో ముగిసింది. ఈ వేడుకకు తూర్పు నౌకాదళం కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద అధ్యక్షత వహించారు. ఈ వ్యాయామం విజయవంతంగా పూర్తయినందుకు బంగాళాఖాతం యొక్క విస్తీర్ణంలో ఏర్పడిన శాశ్వతంగా మిత్రత్వం తో మెలిగేందుకు పాల్గొనే అన్ని యూనిట్ల నుండి కమాండింగ్ అధికారులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఖిసాహసం, సహకారం, సహకారంఖి అనే థీమ్‌తో జరిగిన మిలన్ 2026లో 42 నౌకలు,జలాంతర్గాములు 29 విమానాలు అపూర్వమైన స్థాయిలో పాల్గొన్నాయి. వీటిలో పాల్గొన్న స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 18 నౌకలు కూడా ఉన్నాయి. ఫ్రెండ్లీ ఫారిన్ కంట్రీ నౌకల్లోని సమగ్ర హెలికాప్టర్లతో పాటు, ఫ్రాన్స్, జర్మనీ , యూఎస్ఏ నుండి సముద్ర గస్తీ విమానాలు కూడా పాల్గొన్నాయి. మిలాన్ 2026 ద్వైపాక్షిక , సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం అంతర్జాతీయ సముద్ర సెమినార్ లను కలిగి ఉన్న హార్బర్ దశతో ప్రారంభమైంది. సాంస్కృతిక మార్పిడి, క్రాస్‌డెక్ అవుట్‌స్టేషన్ సందర్శనల ద్వారా వృత్తిపరమైన పరస్పర చర్యలు పూర్తి చేయబడ్డాయి. సాంకేతిక ప్రదర్శనలు మిలాన్ ఆఫ్ యంగ్ ఆఫీసర్స్ పరస్పర చర్య ఉత్తమ పద్ధతుల మార్పిడిని సులభతరం చేసింది, స్నేహపూర్వక క్రీడా మ్యాచ్‌లు అనధికారిక పరస్పర చర్యను ప్రారంభించాయి. దీని తరువాత సముద్ర దశ జరిగింది, ఇది ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ మరియు యాంటీసబ్‌మెరైన్ వార్‌ఫేర్ వ్యాయామాలు, సముద్ర అంతరాయ కార్యకలాపాలు, ఉపరితల సమ్మె సమన్వయం, కమ్యూనికేషన్ వ్యాయామాలు క్రాస్‌డెక్ ఫ్లయింగ్

మిగతా 8..లో

## ప్రపంచ వేదికపై విశాఖ ప్రతివాతావరణ మార్పులు

- ప్రతిఘటనకు 1 మిలియన్ అమెరికన్ డాలర్ల బ్లుమ్బెర్గ్ ఫిలాంథ్రపిస్ మేయర్ చాలెంజ్‌లో గ్లోబల్ గ్రాంట్ గెలుచుకున్న విశావీపుల్ జీవీఎంసీకి ఒక మోడల్ గా నిలిచింది.:జీవీఎంసీ కమిషనరు కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకమైన బ్లుమ్బెర్గ్ ఫిలాంత్రపిస్ 2025-2026 మేయర్స్ చాలెంజ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 24 నగరాల్లో ఒకటిగా నిలిచిందని, ఈ విజయంతో విశాఖ నగరానికి 1 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంట్‌తో పాటు సాంకేతిక మరియు కార్యాచరణ సహాయం అందనుందని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనరు వివరిస్తూ.., వీపుల్ జీవీఎంసీకి ఒక మోడల్ గా నిలిచిందని, విశాఖ నగరం వరదలు, తుఫానులు, తీవ్ర ఉష్ణ తరంగాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రజలతో కలిసి వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించిన

మిగతా 8..లో

మొదటి పేజీ తరువాయిలు

## గ్రేటర్‌లో బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌లకు చేయి తడపాల్సిందే..

లబ్ధిదారులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలావుండగా.. ఇప్పటికీ కూడా పెద్ద ఎత్తున అనధికార నిర్మాణదారులు, లే అవుట్‌దారులు దరఖాస్తు చేసుకుంటున్నారు. గడువు పేరిట సొమ్ముల్లు కోసం పీక్కుతింటున్నారు..మార్చి వరకు గడువు పేరుతో టౌన్ ప్లానింగ్ అధికారులు బీపీఎస్ ఫైల్స్‌ను, అత్యధిక గడువు వుందంటూ ఎల్ఆర్ఎస్ ఫైల్స్‌ను ముందుకు కదపడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. బ్యాంకు రుణాల కోసం అనేకమంది దరఖాస్తు చేసుకొని, తమ భవనాలను క్రమబద్ధీరించండి.. మహాప్రభు అంటూ కాళ్లరిగేలా జీవీఎంసీ ప్రధాన, జోనల్ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. వీళ్ళను కనికరించడం లేదని, ముడుపులు ఎంతిస్తారంటూ సిబ్బంది తిరిగి ప్రశ్నిస్తున్నారంటూ వాపోతున్నారు. అపరాధ రుసుము పేరుతో లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని, మళ్లీ మీకెందుకు ముడుపులు ఇవ్వాలని ప్రశ్నిస్తే.. బీపీఎస్ ఫైల్స్‌కు కొర్రీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సౌత్‌తో పాటు నార్త్, గాజువాక, వెస్ట్, తూర్పు జోన్లలో ముడుపుల గోల మరింత అధికంగా వుందని, కాళ్ళరిగేలా తిరుగుతున్నా.. పట్టించుకోవడంలేదని పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న విశాఖలో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. సిబ్బంది కొరత ఓ పక్క ఉన్నప్పటికీ , మరోపక్క నగర విస్తీర్ణం అధికంగా ఉండడంతో వేలాది అనధికార నిర్మాణాలు గడిచిన ఎనిమిదేళ్లలో పెద్ద ఎత్తున సాగడంతో అందరూ ఇప్పుడు బీపీఎస్‌లో దరఖాస్తుకు భారీ సంఖ్యలో క్యూలు కడుతున్నారు. బీపీఎస్ ముసుగులో నిర్మాణాలు జోరుబీపీఎస్ ముసుగులో అక్రమ నిర్మాణాల జోరు ఇటీవల మరింత పెరిగింది. గత ఏడాది ఆగస్టు వరకు నిర్మించిన అక్రమ నిర్మాణాలకు ఈ పథకం వర్తిస్తోందని ప్రభుత్వం జారీచేసిన జీవోలు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. సిబ్బంది, అధికారుల చేతివాటంతో ఇటీవల జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కూడా ఈ పథకం కింద దరఖాస్తు చేయిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీపీఎస్ ముసుగులో వందలాది అదనపు అంతస్తులు నిర్మాణానికి పరోక్షంగా సహకరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్లోర్ ఏస్కో.. లక్షలిచ్చుకో.. బీపీఎస్‌లో పెట్టుకో.. క్రమబద్ధీకరిస్తామంటూ ఆయా జోన్లలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులే పెద్ద ఎత్తున సహాయ సహకారాలు బిల్డర్లకు, భవన యజమానుదారులకు అందిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లాట్స్, ప్లాట్స్ బట్టి రేట్ ఫిక్స్.. ఫ్లాట్ ను బట్టి రేటు ఫిక్స్ చేసి బీపీఎస్‌లో రెగ్యులరైజేషన్ కోసం భారీ మొత్తంలో వసూళ్లకు టౌన్ ప్లానింగ్ సన్నద్ధమైనట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించి నిర్మించిన భవనాల కూడా ఈ ఈ క్రమబద్ధీకరణ పథకం ద్వారా భారీ లబ్ధి పొందే అవకాశం కనిపిస్తుంది. పేరుకే పేదల కోసం పెట్టిన బీపీఎస్ పథకం ఇది పెద్దలకు వరంగా మారింది. అటు బిల్డర్లకు, రియాల్టర్లకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు బీపీఎస్ ఓ పండగలా మారిపోయింది. అంటే ఎల్ఆర్ఎస్ ఫైల్స్ లో కూడా అదే పరిస్థితి నెలకొంది. చేయి తడపందే ఎలఆరఎస్ ఫైల్స్ కూడా అనుమతి జారీ చేయడం లేదని అనేకమంది తెలియజేస్తున్నారు.

## మిలన్ 2026 విజయవంతంగా ముగిసింది

ఆపరేషన్‌లతో సహా అధునాతన యుద్ధ విభాగాలపై దృష్టి సారించిన అధికతీవ్రత కార్యాచరణ కసరత్తులను కలిగి ఉంది, ఇది పరస్పర చర్య సామూహిక సంసిద్ధతను పెంచుతుంది. సర్ఫేస్ గన్





షూట్‌లు , కసరత్తులు అలాగే యాంటీఎయిర్ ఫైరింగ్‌లలో భాగంగా లైవ్ ఫైరింగ్‌లు కూడా చేపట్టబడ్డాయి. రియల్‌టైమ్ కోఆర్డినేషన్, జాయింట్ మిషన్ ప్లానింగ్ మరియు సముద్రంలో లాజిస్టికల్ మద్దతుపై ప్రాధాన్యత ఇవ్వబడింది. భారత నావికాదళ నౌకలతో పాటు స్నేహపూర్వక విదేశీ నావికాదళాలు హెలికాప్టర్ పుట్టణాత్మక విన్యాసాలలో పాల్గొన్నాయి, ఇవి సురక్షితమైన మరియు భద్రమైన సముద్రాలను నిర్ధారించే దిశగా సముద్ర ప్రయోజనాలు పెరుగుతున్న కలయికను ప్రతిబింబిస్తాయి. ఈ వ్యాయామం మహాసాగర్ ప్రాంతాల అంతటా భద్రత మరియు వృద్ధి కోసం పరస్పర మరియు సమగ్ర పురోగతి దార్శనికతకు అనుగుణంగా సజావుగా సమన్వయం, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాలు ,ఉత్తమ పద్ధతులను దృఢీకరించింది.ప్రిన్సిపల్ విమాన వాహక నౌక ఐ ఎన్ ఎస్ విక్రాంత్‌లో ముగింపు కార్యక్రమంలో, పాల్గొనే అన్ని నౌకల కమాండింగ్ అధికారులు మిలన్ 2026ని వృత్తిపరమైన ప్రవర్తన మరియు ఖచ్చితమైన ప్రణాళిక పట్ల తమ లోతైన ప్రశంసలను వ్యక్తం చేశారు. ఈ వ్యాయామం దాని కీలక లక్ష్యాలను కార్యాచరణ లక్ష్యాలను సమగ్రంగా సాధించిందని, పరస్పర కార్యాచరణ, పరస్పర అవగాహన మరియు సామూహిక సముద్ర సంసిద్ధతను గణనీయంగా పెంచిందని వారు ఏకగ్రీవంగా ధృవీకరించారు. మిలన్ 2026 యొక్క విజయవంతమైన ముగింపు సహకార యంత్రాంగాలను బలోపేతం చేయడం, సురక్షితమైన మరియు భద్రమైన సముద్రాల కోసం శాశ్వత భాగస్వామ్యాలను పెంపొందించడం పట్ల పాల్గొనే నావికాదళాల భాగస్వామ్య నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

## ప్రపంచ వేదికపై విశాఖ ప్రతివాతావరణ మార్పులు

ప్రతిష్టాత్మక పౌర భాగస్వామ్య కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ గుర్తింపు పొందిందని, ఈ కార్యక్రమం "విజాగ్-(ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (వీపుల్ )" పథకంలో అమలవుతూ, ప్రజాకేంద్రీకృత విధానం, వాతావరణ ప్రతిస్పందన సామర్థ్యం, హైపర్‌లోకల్ కమ్యూనిటీ భాగస్వామ్యంపై దృష్టి సారిస్తోందని కమిషనరు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 630కు పైగా దరఖాస్తుల మధ్య విశాఖపట్నం ప్రత్యేక ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని సాధించిందని, ప్రారంభ దశలో టాప్50 ఫైనలిస్టులలో స్థానం సంపాదించిన జీవీఎంసీకి 50,000 అమెరికన్ డాలర్ల సీడ్ ఫండింగ్ మరియు సాంకేతిక సహాయం లభించిందన్నారు. ఆ సహాయంతో స్థానిక స్థాయిలో పైలట్ ప్రాజెక్టును అమలు చేసిందని, పైలట్ దశలో జీవీఎంసీ వార్డు స్థాయి కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించి, హైపర్‌లోకల్ సెన్సింగ్ వ్యవస్థలు, డేటా ఆధారిత నిర్ణయ సాధనాలను పరీక్షించిందన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో వాతావరణ ప్రతిస్పందన, విపత్తు సిద్ధత చర్యలను అమలు చేసి, పౌరులు మరియు మునిసిపల్ విభాగాల మధ్య సమన్వయంతో ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను నెలకొల్పిందని, నగర పరిపాలనలో ప్రజల భాగస్వామ్యంతో తీసుకున్న వినూత్న చర్యలకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు గర్వకారణమని కమిషనరు తెలిపారు.విశాఖ నగరాన్ని బ్లూమ్బెర్గ్ ఫిలాంత్రఫిస్ 2025-2026 మేయర్స్ చాలెంజ్ విజేతగా ఎంపిక చేయడం జీవీఎంసీకి ఎంతో గౌరవం లభించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, ప్రాంతీయ స్థాయిలో పరిష్కరించిన వినూత్న పరిష్కారాలతో నగరాల మార్పుకు నాయకత్వం వహించగలరనే మా నమ్మకానికి ఇది మరింత బలాన్ని చేకూర్చింది," అని పేర్కొన్నారు. ఈ 1 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంటును బాటమ్‌అప్ విధానాన్ని బలోపేతం చేయడానికి, విపత్తు సిద్ధతను మెరుగుపరచడానికి, ఈ కార్యక్రమాలను నగరంలోని మరిన్ని వార్డులకు విస్తరించడానికి వినియోగించనున్నట్లు కమిషనరు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించడంలో ధైర్యం, సృజనాత్మకత.. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి స్పందించే నగర పాలక సంస్థలే అత్యంత సమర్థవంతమైనవి. మరిన్ని నగరాలు విజయం సాధించేందుకు మేయర్స్ చాలెంజ్‌ను ప్రారంభించామని మైఖేల్ ఆర్. బ్లుమ్బెర్గ్ ఫిలాంత్రఫిస్ స్థాపకుడు, న్యూ యార్క్ సిటీ మాజీ మేయర్ పేర్కొన్నారని కమిషనరు తెలిపారు.రాబోయే నెలల్లో జీవీఎంసీ ప్రత్యేక ఇన్నోవేషన్ అమలు బృందాన్ని ఏర్పాటు చేసి, పైలట్ కార్యక్రమాలను మరిన్ని వార్డులకు విస్తరించనుందని, అలాగే విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయనుందని, విశాఖపట్నం ఈ గ్లోబల్ వేదికను రివో డే జానెరో బరసులోన టొరంటో కాప్ టౌన్ బుడపిస్ట్ మేడల్లన్, బెల్ఫాస్ట్ వంటి ప్రముఖ అంతర్జాతీయ నగరాలతో పంచుకుంటోందని కమిషనరు తెలిపారు

## ఏయూ ప్రతిష్టను దెబ్బ తీస్తు న్నకూటమి ప్రభుత్వం:ద్రోణంరాజు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిష్టాత్మక ఆంధ్రా యూనివర్సిటీ పరువు తీసేసిందని వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభా గప్రెసిడెంట్ ద్రోణంరాజు శ్రీవత్సవ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ వైసీపీ కార్యాలయంలో ఆయన వైసిపి కార్యాలయంలో యువజన విభాగం ప్రెసిడెంట్ ఉరుకుటి చందుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏయూలో అనేక సమస్యలు తలెత్తాయని, విద్యార్థులంతా గళమెత్తినశీత వరకు ఏయూ యాజమాన్యం, వైస్ ఛాన్సలర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపించారు. అందుకు ఉదాహరణే ఇటీవల ఏబీవీపీ, ఎస్ఎఫ్ఎస్ఐ సంఘాల మధ్య తగాదాలని గుర్తు చేశారు. అది చిలికి చిలికి గాలి వానగా మారి, ఆఖరికి పోలీసులు సెక్షన్ 30 యాక్ట్ అమలు చేసేంత వరకు వచ్చిందన్నారు. సాక్షియాత్తు పోలీసు కమిషనర్ రంగంలోకి దిగి తాత్కాలికంగా సమస్యని అదుపు చేయాల్సి వచ్చిందన్నారు. యూనివర్సిటీల్లో విద్యార్థుల మధ్య ఘర్షణలు సహజమని, అయితే వాటిని నాలుగు గోడల మధ్య యాజమాన్యం అదుపు చేయాల్సింది పోయి ఆ గొడవల్ని మరింత పెద్దవయ్యేంత వరకు వదిలేస్తున్నారంటే ఏయూ ప్రతిష్ఠను నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వమే చేస్తుందనే సందేహం కలిగేలా ఉందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రైవేట్ సంస్థలపై ఉండే మమకారాన్ని ప్రజలంతా గ్రహిస్తున్నారన్నారు. ఏయూ శతాబ్ది సంబరాలు జరుపుకోవాల్సిన ఈ సమయంలో ఇలా దాని ఆంధ్రా ప్రతిష్ఠను పాడుజేస్తూ గీతం యూనివర్సిటీ లాంటి ప్రైవేట్ సంస్థలకు సహక రించడం సరి కాదని హెచ్చరించారు. రానున్న రోజుల్లోనైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి విశ్వ విద్యాలయాల గౌరవాన్ని కాపాడాలని కోరారు.

## నేడు యల్లమ్మ అమ్మవారి జాతరోత్సవం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

జగదాంబ జంక్షన్ లోని యల్లమ్మతోటలో వేంచేసియున్న శ్రీ యల్లమ్మ అమ్మవారి జాతరమహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం తోలేళ్ళ ఉత్సవం సందర్భంగా శ్రీ అమ్మవారిని చదునుపట్టు నుండి ఊరేగింపుగా శ్రీ అమ్మవారి దేవాలయం వద్దకు తీసుకొని వచ్చినట్లు తెలిపారు. శ్రీ అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా జరుపబడుతుందని. ఈ సందర్భంగా వేలాది



మంది భక్తులు శ్రీ అమ్మవారి దర్శించుకోనున్నారని పేర్కొన్నారు శ్రీ యల్లమ్మ అమ్మవారు,శ్రీ పోతురాజు స్వామి పుట్టలను భక్తులు దర్శనముల కొరకు రానున్న నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా మూడుచోట్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన క్యూలైన్ల ఏర్పాటు, షామియానా పెండాల్స్, పెయింటింగ్ వర్క్స్. పూలు విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేశామన్నారు శ్రీ యల్లమ్మ సేవకులు, శ్రీ యల్లమ్మ యూత్ మరియు భక్తుల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.శ్రీ యల్లమ్మ అమ్మవారు, శ్రీ పోతు రాజు స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశ

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) ఎన్నికల్లో చిదంబరం కలిగినీడి ఘన విజయం

### - అత్యధిక ఓట్లతో ఆధిక్యం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ఉత్సాహం

**(విశాఖ క్రైమ్ ప్రభాత వార్త)**



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఏపీ స్టేట్ యూనిట్ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠభరితంగా ముగిశాయి. రాష్ట్రంలోని వివిధ కోర్టుల పరిధిలోని న్యాయవాదులు భారీగా పాల్గొనగా, ప్రధాన పదవులకు పోటీ ఉత్కంఠ రేపింది.అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో చిదంబరం కలిగినీడి (ఏపీ హైకోర్టు) అత్యధికంగా 1133 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి రామి రెడ్డి అలూరు (అనంతపురం) 1032 ఓట్లు పొందగా, అజయ్ కుమార్ చలసాని (విజయవాడ) 974 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.ఉపాధ్యక్షుల విభాగంలో కృష్ణా రెడ్డి బి.వి. (ఏలూరు) 758 ఓట్లతో ముందంజలో నిలిచారు. కార్యదర్శి వర్గంలో సుమంత్ ఎన్.వి. (ఏపీ హైకోర్టు) 667 ఓట్లు సాధించగా, సంతకుమార్ గొర్రెముచ్చు (గుంటూరు) 658 ఓట్లతో సమీపంగా పోటీ ఇచ్చారు. ఖజాంచీ పదవికి బ్రహ్మా రెడ్డి వట్టిజొన్నల (గుంటూరు) 640 ఓట్లతో గెలుపొందారు. కార్యవర్గ సభ్యుల విభాగంలో బాలాజీ యలమంచిలి (ఏపీ హైకోర్టు) 575, రామారావు ఘంటా (ఏపీ హైకోర్టు) 543, రవికృష్ణ నరహరిసెట్టి (కాకినాడ) 509, వెంకట్రామి రెడ్డి కొవ్వూరి (ఏపీ హైకోర్టు) 493 ఓట్లు సాధించి విజేతల జాబితాలో చోటు దక్కించుకున్నారు.ఇతర స్థానాల్లో కూడా ఏపీ హైకోర్టు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం, రాజమండ్రి తదితర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు గణనీయమైన ఓట్లు సాధించారు. పలుచోట్ల స్వల్ప తేడాతో ఫలితాలు రావడం గమనార్హం.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని నిర్వాహకులు తెలిపారు. విజేతలు న్యాయవాదుల సంక్షేమం, వృత్తి గౌరవం, యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల్లో ఉత్సాహం కనిపించింది.

## గాజువాక చైతన్యనగర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

### - ఇంటర్ పరీక్షా కేంద్రాల నేపథ్యంలో పోలీసుల విజ్ఞప్తి

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా గాజువాక చైతన్యనగర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశమున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఒకే లోకాలిటీలో ఐదు పరీక్షా కేంద్రాలు ఉండటంతో పరీక్షల రోజుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకపోకలతో రహదారులు రద్దీగా మారే పరిస్థితి నెలకొంది.చైతన్యనగర్‌లోని రహదారులు ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగి ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షలకు వచ్చే విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై ఉన్న సీఎంఆర్ మాల్ వద్ద వాహనాలు ఆపి అక్కడి నుంచి పరీక్షా కేంద్రాలకు నడుచుకుంటూ వెళ్లాలని సూచించారు.వాహనాలను సమీపంలోని లంక గ్రౌండ్ వద్ద పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చైతన్యనగర్ వాసులు ఉదయం 9 గంటల వరకు పరీక్షా కేంద్రాల వైపు వెళ్లే రహదారులను వీలైనంత వరకు ఉపయోగించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు.కళాశాల యాజమాన్యాలు కూడా సహకరించాలని, విద్యార్థులను రహదారులపై నిలబెట్టకుండా ఉదయం 8 గంటలకే గేట్లు తెరిచి కళాశాల ప్రాంగణంలోకి అనుమతించాలని పోలీసులు సూచించారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నట్లు గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ తెలిపారు. ప్రజలు సహకరిస్తే పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించగలమని ఆయన పేర్కొన్నారు.

## వాహనదారులకు రవాణా శాఖ సూచనలు

**మాధవధార :ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

వాహనదారులకు వాహనముల యొక్క హైపోతికేషన్ టెర్మినేషన్,హైపోతికేషన్ నోటింగ్,వాహన ఓనర్ షిప్ ట్రాన్స్‌ఫర్ వంటివి వాటి పరిష్కారం వేగవంతం కోసం రవాణా శాఖ సూచనలు పాటించి పరిష్కారం వేగవంతం చేసుకువాలని ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైపోతికేషన్ కొరకు ఫైనాన్సర్ ఆమోదం పొందిన తరువాత ఆర్టిఏ ఆమోదం లభిస్తుందని ఆ తరువాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రింట్ తీసుకోవాలన్నారు.వాహన ఓనర్ బదిలీ కోసం ఫైనాన్సర్ ఆమోదం పొందిన తరువాత ఆర్టిఏ ఆమోదం లభిస్తుందని ఆ తరువాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రింట్ తీసుకోవాలన్నారు.చిరునామా మార్పుకు ఆర్టిఏ ద్వారా చిరునామా మార్పు ఆమోదం పొందిన తరువాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రింట్ తీసుకోవాలన్నారు.రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కొరకు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ చేసిన తరువాత మాత్రమే ఆర్టిఏ ఆమోదం లభిస్తుంది.దరఖాస్తులకు సంబంధించి రిజిస్టర్డ్ ఓనర్లు వెంటనే ఆర్టీవో కార్యాలయాన్ని సంప్రదించి తమ అప్లికేషన్ ప్రాసెస్ పూర్తి చేసుకోవాలన్నారు.ముందుగా సంబంధిత ఫైనాన్సర్ ను సంప్రదించి వారి ద్వారా అప్లికేషన్ కు అవసరమైన ఆమోదం పొందాలని,ఫైనాన్స్ పై కొనుగోలు చేసిన వాహనాలు ఫైనాన్సర్ ఆమోదం ఇచ్చిన తరువాత మాత్రమే సంబంధిత అప్లికేషన్ ఆన్లైన్లో ఆర్టీవో కార్యాలయానికి కనిపిస్తుందని స్పష్టం చేశారు.వాహనదారులు తమ అప్లికేషన్ స్థితిని హెచ్ టి టి పి ఎస్ ://వాహన్.పరివాహన్.జిఓవి.ఇన్/వాహన్ సర్వీస్/వాహన్/యూఐ/ఏపిపిఎల్ స్టేటస్/ఫారం కెఎన్ఓడబ్ల్యూ ఏపిపిఎల్ స్టేటస్.ఎక్స్ హెచ్ టి ఎమ్ ఎల్ లింక్ ద్వారా పరిశీలించుకోవాలన్నారు.ముందుగా అప్లై చేసిన అప్లికేషన్పై ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, నేరుగా ఆఫీస్ హెల్ప్ డెస్క్ ను లేదా 0891 2559777 నంబరుకు ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల లోపు సంప్రదించి తమ సందేహాలు నివృత్తి చేసుకువాలని సూచించారు.

## నేడు అంకురార్పణ.. రేపు ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణం.. ఘనంగా ఏర్పాట్లు.!

### ఏడుకొండల వాడిని చూసేందుకు సిద్ధమవుతున్న భక్తులు నేడు హోం మంత్రి "అనిత" రాక .!

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఊహించిన విధంగా ఏర్పాట్లు చేశారు . రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యేకమైన శ్రద్ధతో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు స్వామివారిని మరింతగా భక్తులకు చూపించాలనే ఉద్దేశ్యము తో పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించారు. ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేటట్లు అటు ఆలయ అధికారులు, కూటమి నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఏర్పాట్లు చేశారు . ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఉపమాకలో గరుడాద్రి పర్వతంపై అశ్వారూఢుడై స్వామి కొలువై ఉన్నారు. ఈనెల 26 వ తేదీ నుంచి పంచరాత్ర ఆగమన శాస్త్రం ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు .ప్రత్యేక మాఘ శుద్ధ ఏకాదశి వాడు



స్వామివారి వార్షిక కళ్యాణ అంగరంగ వైభవంగా జరగనుంది. 26వ తేదీ ఉదయం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 27వ తేదీ రాత్రి స్వామి వారి రథోత్సవం, ఎదురు సన్నాహ మహోత్సవం అనంతరం స్వామి కళ్యాణం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన కళ్యాణ వేదిక వద్ద కన్నుల వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఇక్కడ శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయి అనే నమ్మకం పూర్వీకుల నుంచి వస్తుంది. ఆ విధంగా ఈ వార్షిక కల్యాణోత్సవాలు సందర్భంగా ఉత్సవాలను కన్ను కన్నులారా చూడాలనే ఆశ స్వామి వారి సేవలో పరితపించాలనే కోరికతో సిద్ధమై ఆలయానికి చేరుకుంటున్నారు. సేవలు ముగిసిన నెల రోజులు పాటు ఈ తీర్థం సాగుతుంది. సన్మార్గంలో జీవించడానికి స్వామి అనుగ్రహిస్తారు అనే నమ్మకం భక్తుల్లో పెద్ద ఎత్తున అనిపిస్తుంది. ఆ నమ్మకం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు నెలరోజులపాటు భక్తులు సందడితో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమ్రోగుతుంది



## క్షణికావేశం భార్యను హత్య చేశాడు

### - ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి

**ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

క్షణికావేశంలో భార్యను హత్య చేసిన ఒక వ్యక్తి ఆరిలోవ పోలీసులకు చిక్కినట్లు ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆరిలోవ పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ



మాట్లాడుతూ... ఆరిలోవ బాలాజీ నగర్ లో దారుణం చోటుచేసుకుందని, భార్యపై పెంచుకున్న అనుమానంతో బురదపాటి దేవుడు (42) అనే వ్యక్తి తన భార్య దుర్గ (33)ను హత్య చేసినట్లు తెలిపారు. వీరిద్దరూ లైఫ్ స్టైల్ షోరూమ్ లో పనిచేస్తుండే వారని, కొంతకాలంగా దుర్గా తరచూ ఫోన్లో మాట్లాడుతుండడంతో వీరిద్దరి మధ్య చిన్న చిన్న వివాదాలు జరిగేవని, ఈ క్రమంలో భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న దేవుడు మంగళవారం ఉదయం ఆమెతో గొడవకి దిగాడు. గొడవ కాస్త ముదిరి ఆగ్రహంతో ఊగిపోయిన క్షణికావేశంతో అతడు దుర్గ మెడకు చున్నీతో గొంతు నులిని హత్య చేసినట్లు తెలిపారు. మృతిచెందిన దుర్గ తండ్రి నరసింహులు కుమార్తె కు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి చూడగా తలుపు లోపల నుండి వేసి ఉండడంతో తలుపు పగలగొట్టి చూడగా దుర్గ మెడపై గాయాలతో విగతజీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న సిఐ హెచ్ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. అయితే భార్యను హతమార్చిన హంతకుడు హత్య చేసి ఫ్రిజ్ వెనుక దాగుండడం గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. మృతురాల తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి హంతకున్ని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ హెచ్ మల్లేశ్వరరావు తో పాటు శాంతి భద్రతల ఎస్సైలు వై. కృష్ణ, వరహాల నాయుడు పాల్గొన్నారు.

## యాజమాన్య వైఫల్యాలను కార్మికులపై రుద్దొద్దు: సీఐటీయూ

**గాజువాక,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తన వైఫల్యాలను కార్మికులపై రుద్దడాన్ని సహించబోమని స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జె. అయోధ్యరామ్ హెచ్చరించారు. బుధవారం స్మృత్యాంజలి పార్కు వద్ద పూర్తి వేతనాల కోసం నిర్వహించిన కార్మికుల సంతకాల సేకరణలో ఆయన మాట్లాడారు.




ముడిసరుకు అందించడంలో విఫలమైన యాజమాన్యం, ఉత్పత్తిని జీతాలతో ముడిపెట్టడం దుర్మార్గమన్నారు. రీజనల్ లేబర్ కమిషనర్ నిలదీసినా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఫిబ్రవరి పూర్తి జీతాలు చెల్లించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. సీఐటీయూ అధ్యక్షులు యు. రామస్వామి మాట్లాడుతూ.. నిరంకుశంగా నిలిపివేసిన హెచ్ఆర్ఏ పెంచిన విద్యుత్ ఛార్జీల నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం. రామారావు, పి. శ్రీనివాసరాజు, వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

### - ఆంధ్రా వర్సిటీ డీన్ ఆచార్య హరినాథ్

**గాజువాక, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆంధ్రా విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్. హరినాథ్ సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యాలయాలు కేవలం విజ్ఞానానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, కళలకు నిలయాలని



ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు వక్తృత్వం, నాట్యం, సామాజిక సేవ లేదా రచనల వంటి ఏదో ఒక వ్యాపకాన్ని (హాబీ) అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యలో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారి వై. అనసూయ దేవి,వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై నిగ్గు తేల్చాలి: ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్

**గాజువాక, ఫిబ్రవరి 25: ప్రభాతవార్త**

తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని ఉపయోగించి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పైడిమాంబ కాలనీలో 73వ వార్డు టీడీపీ అధ్యక్షుడు సింగూరు అనంతరావు




అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలనలో దేవాలయాలపై అరాచకాలకు పాల్పడటమే కాకుండా, లడ్డూ ప్రసాదం విషయంలో రూ. 250 కోట్ల భక్తుల ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి అపచారానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదలకుండా చట్టరీత్యా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి నంబారు దేముడు, క్లస్టర్ ఇంచార్జ్ బలగా బాలు నాయుడు, గుంటపల్లి ప్రసాద్, వెంకట అప్పారావు, లక్కోజు దేవి, కురవదాస్ కృష్ణ పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-I #9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. శ్రీమతి పత్రాని రవణమ్మ, C/o పత్రాని అప్పన్నదొర, 15-1-36, ప్రసాద్ వినాయగర్ గ్రాండ్, ఒట్లగెడ్డ, మహారాణిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీమతి ఏడువాక సత్యవతి, C/o ఏడువాక బుచ్చయం నాయుడు, డబ్బిరాజుపేట, నేపాడ మండలం.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం ఆదర్శనగర్ బ్రాంచ్ నుండి శ్రీమతి పత్రాని రవణమ్మ మరియు శ్రీమతి ఏడువాక సత్యవతి వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేదీ | ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు (అదనపు ఛార్జీలతో కలిపి) |
|---|---|---|---|
| HOUSING FINANCE A/c No.160001590622 | 08-05-2023 తేదీన రూ.3,65,000/- | రూ. 4,37,818.86 | 8.45% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 06-02-2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,37,818.86 (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ASSET ID : 200072570684 : విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రేషన్, విశాఖపట్నం, ఆనందపురం సబ్ రిజిస్ట్రేషన్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, దబ్బంద ఏరియా, సర్వే నెం.147 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 30.97 ఎకరాల భూమి, విశాఖపట్నంలోని PMAY(U)-YSR జగనన్న నగర్, దబ్బంద యొక్క సర్వే నెం. 147లోని మొత్తం విస్తీర్ణం 430 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటా 22 చ॥గ॥లు భూమి నందు బ్లాక్ నెం.C15, (గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో ఒక ఫ్లాట్ (కామన్ ఏరియాలులోని అనుపాత వాటాతో సహా) ఫ్లాట్ నెం.GF-11. బ్లాక్ హద్దులు (C15 బ్లాక్): ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: రోడ్డు, తూర్పు: C16, పడమర: రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. GF-11 యొక్క హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ స్పేస్, దక్షిణం: GF-12, తూర్పు: C16, పడమర: కారిడార్.

టైటిల్ హోల్డర్ పేరు : శ్రీమతి పత్రాని రవణమ్మ.

తేది: 18-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ong-8_ong-8.qxd 2/26/2026 12:50 AM Page 1



## పెండింగ్ వారెంట్లపై ఉక్కుపాదం

**- సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలో సక్సెస్ ఆపరేషన్ ఏడాదిగా పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



ఏడాది కాలంగా పరారీలో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. టేకు బర్ల బాబు అనే నిందితుడు గత ఏడాది నుండి తప్పించుకుని తిరుగుతుండగా, బుధవారం మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని బృందం అతన్ని అదుపులోకి తీసుకుంది. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు.నిందితుడిపై 2016లో క్రైమ్ నంబర్ 146 కింద కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కేసు విచారణలో భాగంగా జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారెంట్ అమలు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఎన్నో రోజులుగా పోలీసులను తప్పించుకుంటూ తిరుగుతున్న నిందితుడిని పట్టుకోవడంలో సీఐ దివాకర్ యాదవ్ చాకచక్యంగా వ్యవహరించారని ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ మణికంఠ, ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి ఇతర అధికారులు మహారాణిపేట పోలీసుల కృషిని అభినందించారు.పోలీసులు అప్రమత్తత, సమన్వయంతో నిందితుడిని అరెస్ట్ చేయగలిగామని, నేరాల నియంత్రణలో భాగంగా పెండింగ్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సీఐ దివాకర్ యాదవ్ తెలిపారు.

## వృద్ధులకు నిమోకోకల్ రక్షహెచ్ఎస్ఎల్ ఆధ్వర్యంలో ఉచిత వ్యాక్సినేషన్

గాజువాక,ఫిబ్రవరి25,(ప్రభాతవార్త)



హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సామాజిక బాధ్యతలో భాగంగా బుధవారం మల్కాపురం ఈఎస్ఐ ఆసుపత్రి సహకారంతో ఉచిత నిమోకోకల్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించింది. 55 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో నిమోనియా ముప్పును అరికట్టడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఎస్ఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) కిరణ్ ఈపనకలాల ప్రారంభించారు. నివారణ వైద్యం పట్ల అవగాహన కల్పిస్తూ సుమారు 220 మందికి పైగా లబ్ధిదారులకు ఈ టీకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ఎల్ సీజీఎం డి.శ్రీనివాసరావు, ఈఎస్ఐ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణీందర్, సి.ఎం.ఓ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నింటికన్నా విలువైనది ఉపాధ్యాయ వృత్తి: కెఎన్నార్

గాజువాక,ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త)



నిబద్ధత,నిజాయితీకి మారుపేరుగా ఉపాధ్యాయ వృత్తి నిలుస్తుందని బీజేపీ ఏపీ మీడియా పేనలిస్ట్,గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు.గాజువాక జెడ్పి హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి పదవీ విరమణ చేయనున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సత్కార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదన్నారు.పాఠశాల అభివృద్ధికి విజయ ప్రశాంతి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా తనను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. స్కూల్ కి కావల్సిన కుర్చీలు మొక్కలు గతంలో నరసింగరావు చేతుల మీదుగా వారి బ్యాచ్ తరపున అందజేసారని అన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,భాజపా జిల్లా నాయకులు గూటూరు శంకరరావు , మండల ఉపాధ్యక్షుడు ఒమ్మి రంగారావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, పూర్వ విద్యార్థులు కృష్ణారెడ్డి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల అభినందన సభ

గాజువాక,ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త)



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన కరాటే క్రీడాకారుల అభినందన సభ గాజువాక బీజేపీ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల ఇరవై ఒకటి , ఇరవై రెండు తేదీల్లో గాజువాక ఆర్.జి.వి స్టేడియంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు జరిగాయని అన్నారు. పలు రాష్ట్రాల నుండి వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. అందులో గాజువాకకు చెందిన యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు శరత్ ఆధ్వర్యంలో నాలుగు బంగారు పతకాలు, ఏడు సిల్వర్ , పదహేను బ్రాంజ్ పతకాలు మొత్తం ఇరవై ఆరు పతకాలు సాధించినట్లు తెలిపారు. బెస్ట్ టీం ట్రోఫీ కూడా కైవశం చేసుకున్నారని అన్నారు. వారందరికీ పతకాలు సర్టిఫికెట్లు ట్రోఫీ అందజేసి అభినందించారు. ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రీడాకారుల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.

## రేపు లయన్స్ సేవా యజ్ఞం

**- 3 వేల మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు - బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్**

గాజువాక, ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త)

గ్లోబల్ సర్వీస్ వీక్ (202526)లో భాగంగా గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం (ఫిబ్రవరి 27న) భారీ ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు. వివిధ ప్రతినిధులు, అంతర్జాతీయ వైద్య బృందం సమక్షంలో స్థానిక హైస్కూల్ వేదికగా ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. గాజువాక హైస్కూల్‌లో సుమారు 3000 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, చూపు తక్కువగా ఉన్న పిల్లలకు అవసరమైతే కళ్లద్దాలను పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడతారు. ముందస్తు ఆరోగ్య రక్షణలో భాగంగా 200 మంది బాలికలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ అందించనున్నారు. మహిళా సాధికారత ధ్యేయంగా జగ్గు జంక్షన్ సమీపంలోని లయన్స్ కమ్యూనిటీ సెంటర్లో నూతనంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. ఈ కేంద్రం ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ కూడా జరగనుంది. ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఏపీ సింగ్, మాజీ అంతర్జాతీయ డైరెక్టర్ వి. విజయకుమార్ రాజు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే లయన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. గాజువాక పుర ప్రజలు,విద్యార్థులు ఈ అవ కాశాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ ప్రతినిధులు శ్రీనివాసరావు, అమృత్ రావు, సత్యాల కోటేశ్వరరావు,అధ్యక్షులు బండారు సత్యారావు, గోవింద రాజులు,జయప్రకాశ్ కోరారు.

## బహిరంగ వేలం ద్వారా క్లెయిమ్ చేయని వాహనాలు విక్రయం


ఆనందపురం, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త)



ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్నేళ్లుగా యజమానులు ఎవరూ క్లెయిమ్ చేయకుండా ఉండిపోయిన వాహనాల విక్రయానికి కోర్టు ఆదేశాల మేరకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో మండల తహసీల్దార్ శ్రీనుబాబు, ఆనందపురం, వేములవలస వీఆర్వోలు అప్పారావు, పుష్పలతలు పాల్గొన్నారు. భీమిలి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు అనుమతి మేరకు ఏనిమిది ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించగా పలువురు వ్యాపారులు, డీలర్లు, సైకిల్ వ్యాపారులు, మెకానిక్ లు పాల్గొన్నారు. వేలంలో అత్యధిక ధర కోట్ చేసిన వారికి వాహనాలను అప్పగించి, నిర్ణయించిన మొత్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ హరీష్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, రైటర్ ప్రసాద్, కేవీ తదితరులు పాల్గొన్నారు.

## సిమ్మెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఆనందపురం, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త)



మండలంలోని వేములవలసలో నిర్మించనున్న సిమ్మెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ. 20 లక్షల ఉపాధి హామీపథకం నిధులు కేటాయించగా వేములవలస ప్రధాన రోడ్డు నుంచి వెల్లంకి గ్రామ సరిహద్దు వరకూ సిమ్మెంట్ రోడ్డు నిర్మించనున్నారు. దీంతో ఎప్పటి నుంచో ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం కానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లెంక కొండమ్మ, ఎంపీటీసీ కోరాడ రాంబాబు, అట్టాడ బంగారునాయుడు, సారిక రమణ, కోరాడ దామోదర్, శ్రీను పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తిపై దాడి

**- గాయాల పాలైన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త):




నగరంలోని ఓ మద్యం దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తిపై ఐదుగురు దాడి చేశారు. గాయాల పాలైన బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో దాడి ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం, అశోక్ నగర్ లో నివాసం ఉంటున్న ఎస్ రాంబాబు మద్దిలపాలెం, సిఎంఆర్ షాపింగ్ మాల్ వెనక గల సెంట్రల్ బార్ అండ్ రెస్టారెంట్లో కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ నెల 23న మధ్యాహ్నం సమయంలో సెంట్రల్ బార్ లో ఎప్పటిలాగే రాంబాబు పనిచేస్తూ ఉండగా వేరే వైన్ షాపుకు చెందిన నవీన్, రాజు, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి అతనిపై దాడి చేశారు. సిండికేట్ మద్యం దుకాణాల్లో వాటర్ మిక్సింగ్ జరుగుతుందని ఎందుకు అందరికీ చెప్తున్నావని తనపై ఐదుగురు తిడుతూ కొట్టినట్టు రాంబాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తానేమి ఆ విధంగా చెప్పలేదని రాంబాబు చెప్పిన సరే వారు వినలేదని అతను వాపోయాడు. దాడిలో గాయపడిన రాంబాబు కేజీహెచ్ చేరుకొని, చికిత్స అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బపెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఈ కాప్స్ రిఫ్రెషర్ శిక్షణ

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న దర్యాప్తు అధికారులు స్వయంగా నిర్వహించారు. శిక్షణలో, స్టేషన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా ఏపీ పోలీస్ ఈ కాప్స్ వ్యవస్థలో ఎఫ్‌ఐఆర్ నమోదు, దర్యాప్తు ప్రగతి, ప్రతి ఫారం నింపే విధానం, కేసు డిస్పోజల్ వరకు పూర్తి ప్రక్రియలను ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. అధికారులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా దర్యాప్తు వేగవంతం అవ్వడం, ఖచ్చితత్వం , పారదర్శకత పెరగడం లాభకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో దర్యాప్తు అధికారులు ఉత్సాహంగా పాల్గొని ఈ కాప్స్ వ్యవస్థపై తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరిచారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు త్వరిత, నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విశాఖపట్నం పోలీస్ స్టేషన్ అధికారులు సాంకేతిక ఆధారిత పద్ధతుల్లో మరింత ప్రభావవంతంగా, సమర్థవంతంగా పని చేయగలరని అధికారులు భావిస్తున్నారు.

## విశాఖలో మళ్లీ బాంబు బెదిరింపు

**- కోర్టుకు ఫేక్ మెయిల్.. పోలీసులతో ఆకతాయిల ఆటలు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కోర్టు భవనంలో బాంబు పేలుతుందని, అందుకు సమయం కూడా పేర్కొంటూ గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. దీంతో అధికారులు వెంటనే కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి విస్తృత తనిఖీలు చేపట్టారు.పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది, స్నిఫర్ డాగ్‌లతో కలిసి కోర్టు ఆవరణలో ప్రతి మూలను శోధించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, వాదనలు వినిపించేందుకు వచ్చిన ప్రజలను బయటకు తరలించి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. గంటలపాటు సాగిన తనిఖీల అనంతరం ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ మెయిల్ ఫేక్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు.ఇటీవలి కాలంలో ఇలాంటి ఫేక్ బెదిరింపు మెయిల్స్ వరుసగా వస్తుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతి సారి బాంబు పేలుతుందని సమయం పేర్కొంటూ మెయిల్స్ పంపడం వల్ల పోలీసులకు అత్యవసర పరిస్థితి ఏర్పడుతోంది. చివరికి అవి అసత్యమని తేలినా, భారీ బందోబస్తు, సోదాలు నిర్వహించాల్సి రావడంతో అధికార యంత్రాంగంపై అదనపు భారం పడుతోంది.ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మెయిల్ పంపిన ఐపీ అడ్రస్, సర్వర్ వివరాలు సేకరిస్తున్నారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిరాధార మెయిల్స్‌తో అధికారులను మోసం చేసే వారిని త్వరితగతిన గుర్తించి కఠినంగా శిక్షించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

## అనాథ వృద్ధుడికి ఆశ్రయం

**- పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ తక్షణ స్పందన**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపురం గ్రామంలో సుమారు 55 ఏళ్ల కన్నడ భాష మాట్లాడే ఒక అనాథ వ్యక్తి ఎటువంటి సంరక్షణ లేకుండా తిరుగుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక సచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తక్షణమే స్పందించారు. బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్ , మహిళా పోలీస్ సిబ్బంది సహకారంతో ఆ వ్యక్తిని సురక్షితంగా తరలించారు. అనంతరం పెందుర్తిలోని లోయల ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. అనాథగా తిరుగుతున్న వృద్ధుడికి తక్షణ సహాయం అందించడం ద్వారా పోలీసులు మానవత్వాన్ని చాటారని స్థానికులు అభినందించారు. రాంపురం గ్రామ ప్రజలు ఇన్స్పెక్టర్ చొరవను ప్రశంసిస్తూ, ఒక నిరాధారుడికి ప్రాణాధారం కల్పించారని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆ వ్యక్తి పూర్తి వివరాలు, స్వస్థలం, బంధువుల ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. బంధువులను గుర్తించి సమాచారం అందించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సమాజంలో ఎవరైనా నిరాధారులు, వృద్ధులు సంరక్షణ లేకుండా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పెందుర్తి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బసైన్స్ బోధనపై గీతంలో పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



దేశం గర్వించ తగ్గ శాస్త్రవేత్తలు తయారు కావాలంటే విద్యార్థి దశలోనే అందుకు తగ్గ స్ఫూర్తి, ప్రేరణ అవసరమని భావించి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజి కమ్యూనికేషన్ (ఎన్‌సిఎస్‌టిసి) విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నగరంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక వర్క్‌షాప్ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. విద్యార్థులలో నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలలలో ఆసక్తి కరంగా చేసి చూపించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం"లెట్ అజ్ డు సైన్స్" పేరిట ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. భౌతిక, జీవ శాస్త్రాలతో పాటు ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలలో ఆసక్తి కరమైన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల జాబితాను రూపొందించి ఉపాధ్యాయు లకు తరగతి గదిలో చిన్న, చిన్న శాస్త్ర ప్రయోగాలను విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేలా ఎలా బోధించాలో శిక్షణ ఇచ్చారు. నగరంలోని డైట్‌తో పాటు రామ కృష్ణ పాఠశాల, కంద్రీయ విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, భారతి పాఠశాల, శ్రీధర్శన్ పాఠశాల, డాక్టర్ సి.ఆర్.రెడ్డి కళాశాల నుంచి 70 ఉపాధ్యాయు లకు భౌతిక శాస్త్రంలో, మరో 60 మంది ఉపాధ్యాయులకు జీవ శాస్త్రంలో శిక్షణ అందించినట్లు ప్రాజెక్టు బందానికి నే తత్వం వహించిన గీతం భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ బి.స్పందన తెలిపారు. విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయ భాస్కర్, సమగ్ర శిక్షా కోఆర్డినేటర్ డాక్టర్ జె.చంద్రశేఖరరావులతో పాటు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌లు పాల్గొని ఉపాధ్యాయులకు భౌతిక, జీవ శాస్త్రాలలో నూతన అంశాలపై అవగాహన కలిగించారు.

## పలు శుభకార్యాలులో పాల్గొన్న మాజీ మంత్రి

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగిన మాజీ ఎంఎల్ఏ వాసుపల్లి గణేష్ కుమారుడు చి.గోవింద్ సాకేత్,శ్రావణిల వివాహంలో అనంతరం వైజాగ్ నవోటల్ హోటల్‌లో జరిగిన దాట్ల సుబ్బారావు కుమార్తె అస్మిత వివాహం విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్తె చి.లక్ష్మి.సౌ. జయ రక్షిత, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు కుమారుడు ధీరజ్ నాయుడుల వివాహవేడుకల్లో మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సెల్లార్ ఫ్లోర్లలో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపులు

*- సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలి*

*- జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు*

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24: ప్రభాతవార్త**



మహావిశాఖపట్నం నగరపాలక సంస్థ లో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వాణిజ్య ,వ్యాపార సముదాయాలలో, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లలో వ్యాపారాలకు వినియోగిస్తున్న 5 ఆక్రమణలను మంగళవారం తొలగించడం జరిగిందని, సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నందువలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్ లలో సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఇప్పటికే ప్రారంభమైన ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా మధురవాడ, గాజువాక, అనకాపల్లి జోనులలో 5 సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ (వ్ల్ప్పుబ్బ్ల ల్క్షు) 3.0 లో భాగంగా మధురవాడ జోనులో 8వ వార్డు ఎండాడలో ఒక ఆక్రమణ, అనకాపల్లి జోనులో 83వ వార్డు అనకాపల్లి రోడ్ (ఎం.ఎస్.రావు షాపింగ్ మాల్, స్వామి గిఫ్ట్ ప్లాజా) వద్ద రెండు ఆక్రమణలు, గాజువాక జోనులో 67వ వార్డు మెయిన్ రోడ్డు నందు లలిత జ్యువలరీ, బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద రెండు ఆక్రమణలు తొలగించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు.నగరంలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్‌లో గంజాయి పై ఉక్కుపాదం

**- 52.3 టన్నుల మత్తు పదార్థాల ధ్వంసం - 20 నెలల్లో 976 కేసులు నమోదు**

**- 2,405 మంది నేరస్తులు అరెస్టులు - రూ. 9.19 కోట్ల ఆస్తుల జప్తు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా విశాఖ రేంజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. భారీ స్థాయిలో స్వాధీనం చేసుకున్న గంజాయిని బుధవారం అనకాపల్లి జిల్లా పరవాడలోని కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద దహనం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా లతో కలిసి విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాకు గత 20 నెలల్లో సాధించిన ఫలితాలను వెల్లడించారు. భారీ ధ్వంసం డీజీపీ ఆదేశాల మేరకు 783 కేసులకు సంబంధించిన 52,336.614 కిలోల గంజాయి, 142.187 లీటర్ల హషీష్ ఆయిల్‌ను ఇన్సినరేషన్ విధానంలో ధ్వంసం చేశారు. ఇందులో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన 35,268.374 కిలోల గంజాయి, అనకాపల్లి జిల్లాకు చెందిన 17,068.24 కిలోల గంజాయి ఉన్నాయి. రికార్డు స్థాయి దాడులు జూన్ 2024 నుంచి జనవరి 2026 వరకు రేంజ్ పరిధిలో 976 కేసులు నమోదు చేసి 2,405 మందిని అరెస్ట్ చేశారు. 55,346.292 కిలోల గంజాయి, 56.275 కిలోల హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. 685 వాహనాలు సీజ్ చేశారు. 24 అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి 129 మందిపై నిఘా ఉంచారు. ఆస్తుల జప్తు ఎన్డిపిఎస్ చట్టం కింద 14 మంది ప్రధాన నిందితులకు సంబంధించిన రూ.9.19 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించి ఫ్రీజ్ చేశారు. కఠిన చట్టాల అమలు పిఐటి, ఎన్డిపిఎస్ చట్టం కింద 92 ప్రతిపాదనలు సిద్ధం చేసి 34 డిటెన్షన్ ఆర్డర్లు అమలు చేశారు. 1,599 మందిపై హిస్టరీ షీట్లు తెరిచారు. 33 డ్రోన్లతో 129 హాట్‌స్పాట్‌లపై 1,360 సార్లు నిఘా పెట్టారు. కోజ్, నిదాన్, నట్రిగ్రిడ్ యాప్‌లతో సాంకేతిక నిఘా బలోపేతం చేశారు. పునరావాసం – ప్రత్యామ్నాయ పంటలు 6 డీ అడిక్షన్ కేంద్రాల ద్వారా 401 మందికి కౌన్సెలింగ్ అందించి, 244 మందిని చికిత్స కేంద్రాలకు పంపించారు. 29,840 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయించేందుకు 1.59 కోట్ల మొక్కలు పంపిణీ చేశారు. యువత తమ భవిష్యత్తును మత్తుకు బలి చేయవద్దు:ఐజీ గోపీనాథ్ "యువత తమ భవిష్యత్తును మత్తుకు బలి చేయవద్దనీ ఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు.గంజాయి రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలన్నారు. సమాచారం కోసం 1972 (ఈగల్) లేదా 1933 నంబర్లను సంప్రదించాలన్నారు. వివరాలు రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై గ్రామాల్లో అవగాహన

**ఆనందపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్, మొబైల్ ఐసిటిసి ఆధ్వర్యంలో మద్ది, బోని గ్రామాల్లో మొబైల్ ఐ సి టి సి ద్వారా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ ఐ సి టి సి కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కలిగించారు. గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 42 మందికి రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ కె.కిషోర్ కుమార్, లింక్ వర్కర్ ఎం.జ్యోతి ఆరోగ్య సిబ్బంది భాజ్య , అనురాధ, జస్వంత్, ఆశ వర్కర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## క్రిప్టో కలలు.. కష్టార్జిత సొమ్ము గాలిలో

**- క్రిప్టో ముసుగులో రూ.180 కోట్ల దందా! - పోలీసుల అదుపులో డైరెక్టర్ రవికిరణ్..?**

**- పరారీలో మరో నిందితుడు..! - సైబర్ నేరాలపై అప్రమత్తం కావాలంటున్న పోలీసులు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)




క్రిప్టో కరెన్సీ పేరుతో పెట్టుబడులు పెట్టిస్తామని నమ్మబలికి సుమారు రూ.180 కోట్ల మేరకు మోసం చేసిన వ్యవహారం విశాఖలో కలకలం రేపుతోంది. ఈ కేసులో కీలక సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న డైరెక్టర్ రవికిరణ్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తుంది.కాగా మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.బాధితులు సోమవారం పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీని కలిసి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో వ్యవహారం మలుపుతిరిగింది. వెంటనే స్పందించిన కమిషనర్ సైబర్ క్రైమ్ విభాగానికి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రవికిరణ్‌ను విచారణకు పిలిపించి అదుపులోకి తీసుకుని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఇద్దరు డైరెక్టర్లు అరెస్ట్.. మూడో వ్యక్తి కీలకం? రెండు నెలల క్రితం కూర్మన్నపాలెం కేంద్రంగా కార్యకలాపాలు సాగించిన ఈ సంస్థకు చెందిన డైరెక్టర్లు సుధీర్ నాయుడు, శ్రీకాంత్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే రెండో డైరెక్టర్ రవికిరణ్ ఈ మోసానికి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పెట్టుబడిదారులకు అధిక లాభాలు వస్తాయని హామీలు ఇచ్చి భారీగా నిధులు సేకరించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున సొమ్ములు చేతులు మారినట్లు సమాచారం. కొందరు అధికారుల సాయంతో రవికిరణ్ ఇంతకాలం బయట తిరిగాడని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రవికిరణ్‌ను అరెస్ట్ చేసి, మోసపోయిన సొమ్ము రికవరీ చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ కేసు మరిన్ని మలుపులు తిరిగే అవకాశముందని పోలీసు వర్గాలు సూచిస్తున్నాయి. విశాఖలో వెలుగుచూసిన ఈ భారీ క్రిప్టో మోసం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సైబర్ నేరాలు పెరుగుతున్నాయ్ ఇటీవలి కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్స్ పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. తక్కువ కాలంలో భారీ లాభాలు వస్తాయని చెప్పి సామాన్యులను వలలో వేసుకునే ముఠాలు విస్తరిస్తున్నాయి. సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, నకిలీ వెబ్‌సైట్లు ద్వారా పెట్టుబడులు సేకరించడం సాధారణంగా మారింది. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ నగర పోలీసులు సూచిస్తున్నారు..గుర్తింపు లేని సంస్థల్లో పెట్టుబడులు పెట్టవద్దనీ హెచ్చరిస్తున్నారు.. అసాధారణ లాభాల హామీలను నమ్మవద్దనీ, ఆన్‌లైన్ లావాదేవీలకు ముందు అధికారిక ధృవీకరణ చేసుకోవాలనీ,అనుమానాస్పద వ్యవహారాలు గమనించిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలనీ సూచిస్తున్నారు..

## తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడి టీచర్ల ధర్నా...

### అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలంటూ డిమాండ్




ఎలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్లకు, కనీస వేతనం 26,000, ఆయాలకు 20,000 పెంచాలని పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్కు మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు )ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు, అంగన్వాడి ఎలమంచిలి ప్రాజెక్టు లీడర్ బి శశికళ, కే ఎం ఎస్ జయ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా యాప్ల భారంతో పని ఒత్తిడి పెంచుతున్నాయని 24 గంటలు యాత్రతోనే సరిపోతుంటే ఎప్పుడు పిల్లలకు చదువు చెప్పాలని ప్రశ్నించారు. ధరల విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ అంగన్వాడీల జీతాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సిఐటియు అచ్చుతాపురం, రాంబిల్లి మండల కన్వీనర్లు కే సోమనాయుడు, సిహెచ్ రామకృష్ణ, పి అంజలి, ఏ అన్నపూర్ణ, బి సంతోష్, వై యమునా, కే విజయలక్ష్మి, కే కుసుమ కుమార్, ఆర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

## స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ఎలమంచిలి క్రీడాకారుల ప్రతిభ

ఎలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



రామచంద్రాపురంలో డివైన్ మెర్సీ ఆర్సిఎం చర్చ్లో జరిగిన రత్నం శోతకన్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణానికి చెందిన పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.. వీరిలో 19 మంది స్వర్ణ పతకాలు, 8 వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ నక్క వెంకటరమణ తెలిపారు. ఈ టోర్నమెంట్లో కిక్ బాక్సింగ్ మహిళల విభాగంలో పట్టణానికి చెందిన ఎస్కే అఫ్రీన్ భాను, పిబిఎస్ వర్షిని ఎంపిక చేయడం జరిగిందని వెంకటరమణ తెలిపారు.

## పల్లె పండగ 2 (ఎంజిఎన్ఆర్జిఎస్) నిధుల నుండి సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ రాజాన శేషు



ఎలమంచిలి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రబిల్లిలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో సిసి రోడ్లకు ఎంపీపీ రాజాన శేషు శంకుస్థాపన చేశారు. సుమారు 11, 20,000 వ్యయంతో గ్రామంలో రెండు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎంపీపీ రాజాని చేసి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా రోడ్లు డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు అన్నం బాబ్జి, వైస్ ఎంపీపీ నగిరెడ్డి అమ్మాజీ అచ్చయ్య నాయుడు, సర్పంచ్ వై రాజేశ్వరి, జనసేన నాయకులు సర్వసిద్ధి హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు

అనకాపల్లి ఫిబ్రవరి 25,ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణం దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం 50 రోజులకు గాను భక్తులు స్వామివారి హుండీలో వేసిన కానుకలు 4,26,767 రూపాయలు హుండీ ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో కె చంద్ర తేజ, బి.మురళీకృష్ణ తెలిపారు. విశాఖపట్నం నుండి విచ్చేసిన శ్రీవారి భక్తులతో పర్యవేక్షణలో లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పులకడం గిరిబాబ పాల్గొన్నారు.

## ఘనంగా తాకాశి వీధి నూకాంబిక ఉత్సవ రాట ముహూర్తం



అనకాపల్లి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అనకాపల్లి తాకాశి వీధిలో సుమారుగా, 2017 ఏళ్లు చరిత్ర కల్గిన, పుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారు కొత్త అమావాస్య జాతర మహోత్సవం సందర్భముగా ఆలయం వద్ద బుధవారం, రాట ముహూర్తం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ, అభివృద్ధి కమిటీ చైర్మన్, తాకాశి రాజేష్, ఆలయ ధర్మకర్త తాకాశి కన్నబాబు, (బిన్ని ) ఉత్సవ కమిటీ,చైర్మన్, తాకాశి కిషోర్, కమిటీ సభ్యులు , తాకాశి వీధి పంచాయతీ పెద్దలు, తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వర రావు, బోయిన వరహాలు, గంధం మోహన్, తాకాశి సత్యం దొర, తాకాశి నాగేష్, తాకాశి వి శ్వేశ్వరావ్,అడారి రమణ బాబు, పలక చంటి, చింతల శ్రీనివాస్, వీర్ల శ్రీనువాస రావు ,ధొండ రామారావు, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్న, పల్లెల సురేష్, బలి రెడ్డి సత్య, చల్లపల్లి శ్రీహర్ష, తాకాశి రవి, చింతల నవీన్, బుర్ర అశోక్, తాకాశి సతీష్,బుగత అశోక్, తాకాశి వీధి ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

### పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త



జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం అనకాపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ల పరిశీలన విధానం, ప్రశ్నాపత్రాల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పని తీరు, ఇన్విజిలేటర్ల నియామకం, హాజరు నమోదు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా గదుల్లో విద్యార్థులు కూర్చునే విధానం, సీటింగ్ అమరిక, మాల్ ప్రాక్టీస్ నివారణ చర్యలు, స్క్వాడ్ బృందాల పర్యవేక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్యాన్లు, సరిపడ వెలుతురు వంటి మౌలిక వసతుల సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరిరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ప్రాథమిక చికిత్స కిట్ సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో నిర్వహించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వినోద్ బాబు, అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయిషా, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీష పై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు తగదు : మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త

కిడ్నీ వ్యాధిగ్రస్తుల పరామర్శకు ఊర్లకులపాడు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిపై ఆరోపణలు అర్థరహితమని రాజవొమ్మంగి మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే అసెంబ్లీ జరగడం వల్ల అమరావతిలో ఉన్నారన్నారు అక్కడ ఉన్నా మేము విషయం తెలియజేయగా,పేదలలో విషయం రాగానే వెంటనే ఉన్నతాధికారులతో మెడికల్ డిపార్ట్మెంట్తో మాట్లాడి 10రోజులపాటు మెడికల్ క్యాంప్ నిర్వహించి, వైద్య పరీక్షలు అందరికూ చేసి వ్యాధి రావడానికి కారణాలు గుర్తించాలని ఆదేశించడం జరిగింది. కిడ్నీ మీరు కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి వెంటనే రూ.10వేలు మంజూరు చేయించడం జరుగుతున్నారు.కిడ్నీ బాధితుల విషయాన్నిరాజకీయం చేయడం తగదని మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ హితవు పలికారు. ఎమ్మెల్యే శిరీషదేవి సూచనల మేరకు ఐదో రోజు కూడా ఊర్లకులపాడు, కోనూరివారివీధి, జి.శరభవరం గ్రామాలలో జరుగుచున్న మెడికల్ క్యాంప్ నిర్వహణ, ప్రజల ఆరోగ్య పరిస్థితులు, నీటి నాణ్యత పరీక్షల రిపోర్టులు అన్ని విషయాలు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్ సమీక్షించి ఎమ్మెల్యే శీరీషకు తెలియ జేశారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వాసంసెట్టి గంగాధర్, జడ్డంగి టీడీపీ గ్రామ అధ్యక్షుడు కంటిపల్లి వీరబాబు,మారేడుబాక పార్టీ ప్రధాన కార్యదర్శి కోసూరి మల్లిరెడ్డి,పార్టీ నాయకులు కించె వెంకట రెడ్డి, దోమాడల వీరబాబు, పేసా ప్రధాన కార్యదర్శి కోసూరి వీరబాబు, మాజీ సర్పంచ్ కోసూరి గంగ, కోసూరి అప్పలరాజు, రామిశెట్టి గంగ, కోసూరి సోమరాజు, కోసూరి లోవ వీరవెంకటరెడ్డి తదితరులున్నారు.

## రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

రెవెన్యూ క్లినిక్లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయి లో విచారణ చేసి సత్వరమే పరిష్కరిం చాలని, రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డి.ఆర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రెవెన్యూ, సర్వే, భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ల వారిగా, గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్లలో వచ్చిన అర్జీలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందిం చాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. నీటి తీరువ పన్ను వసూలు కోసం ప్రతి మండల,గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.అర్వో., వై.సత్యనారాయణ రావు, ఎన్ఎటబి, కె ఆర్ ఆర్సి ప్రత్యేక డిప్యుటీ కలెక్టర్లు కె.మనోరమ, ఎస్. సుబ్బలక్ష్మి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, ఎడి సర్వే గోపాలరాజా, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.ఎం.లు కె.ఎన్.మూర్తి, కె జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలక్టరేట్ మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశానికి 8న రాత పరీక్ష

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి కేంద్రంలో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో 6.7.8.9 తరగతుల లో మిగిలిన ఖాళీలు భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష ముందుగా ప్రకటించిన తేది మార్చి రెండవ తేదీకి వాయిదా వేస్తూ మార్చి ఎనిమిదో తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయా) సంస్థ, అమరావతి వారి ఆధ్వర్యంలో నడపబడుచున్న అవకావల్లి జిల్లాలో గల డా.బి.ఆర్ అంబేద్మల్ గురుకులం( బాలికల) నక్కపల్లి పాఠశాలల్లో 2026 – 2027 విద్యా సంవత్సరము నాకు గాను 6.7.8, 9 తరగతులలో మిగిలియున్న సీట్ల భర్తీ కొరకు జరుగుతున్న ప్రవేశ పరీక్ష తేది మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా మార్చి ఒకటవ తేదీన ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు సంబంధించిన పరీక్షలు యధావిధిగా జరుగుతాయి. ఐదో తరగతి ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్మీడియట్ జనరల్ 12 గంటల నుంచి 1:30 వరకు, ఐఐటి, నిట్లకు సంబంధించి మూడు గంటల నుంచి నాలుగున్నర వరకు జరుగుతాయని ప్రిన్సిపల్ తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందు ఆధార్ కార్డుతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఘనంగా అవతార్ మెహర్ బాబా జయంతి వేడుకలు

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



కొత్తూరు కాలేజీ జంక్షన్ సమీపంలో ఉన్న అవతార్ మెహర్ బాబా కేంద్రంలో బుధవారం మెహర్ బాబా132 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీపీ గొంగూపం జలజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వం అలవర్చుకోవాలని, చిత్తశుద్ధితో తలపెట్టిన ప్రతి కార్యక్రమానికి అందరి సహకారం లభిస్తుందన్నారు. పగలు, ప్రతీకారాలు మానుకొని ప్రశాంతంగా జీవనం సాగించాలని లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. బాబా చూపిన మార్గంలో ప్రయాణిస్తే మంచి ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. కొత్తూరు, తుమ్మపాల, అనకాపల్లి కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద బోధిగలం– అప్పల పాయకరావుపేట గ్రామాల సమీపంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్మిస్తున్న నూతన గృహాలకు లబ్ధిదారులు శంకుస్థాపనలు చేసే కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఇప్పటికే నిర్వాసితులు కాలనీకి సంబంధించి విద్యుత్ సౌకర్యం, రహదారులు, డ్రైనేజ్ వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, వీసం రామకృష్ణ చేతుల మీదుగా లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందనాడ ఎంపీటీసీ ,సర్పంచులు గంటా తిరుపతిరావు, తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## 27న కోమల్ల పూడిలో జ్యోతిర్లింగాల ప్రతిష్ట

బుచ్చయ్యపేట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని కోమల్ల పూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి సహిత జ్యోతిర్లింగం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ తెలిపారు. ఈనెల 27న చివరి రోజున కోనేరులో శివ పార్వతుల విగ్రహాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు,ధ్వజస్తంభం, సింహద్వారం ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా 27న ఎడ్ల పరుగు పందెం పోటీలు, కోలాటం పోటీలు, తప్పుడు గుళ్ళు పోటీలు నిర్వహించి విజేతలకు నగదు పురస్కారం అందిస్తామని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ సీఎం రమేష్,మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు,చోడవరం ఎమ్మెల్యే రాజు,పలువురు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు హాజరవుతారు అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్థానికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వైసిపి నాయకులతో "కరణం ధర్మ శ్రీ"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులతో బుధవారం ఉదయం నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో మాజీ విప్ కరణం ధర్మశ్రీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన భవిష్యత్తు కార్యక్రమాలు విషయమై మాట్లాడారు. ధర్మశ్రీని కలిసిన వారిలో జడ్పిటిసి గోశల కాసులమ్మ ,మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల పార్టీ నాయకులు కొప్పిశెట్టి హరిబాబు, గొర్ల గోవిందు, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## ఏపీ ఎన్జీవో జిల్లా మహిళా విభాగం ఏర్పాటు

అనకాపల్లి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఏపీ ఎన్జీవో అనకాపల్లి జిల్లా మహిళా విభాగం నూతన కమిటీ నియామకం బుధవారం జరిగింది. స్థానికంగా జరిగిన కమిటీ ఏర్పాటులో అధ్యక్షులుగా సబ్బవరం సి హెచ్ ఓ వై స్వర్ణలత, కార్యదర్శి చోడవరం ఎం పి హెచ్ ఎస్ వై పద్మ, కోశాధికారి సిడిపిఓ ఐసిడిఎస్ ఎస్జి స్వర్ణలత, కన్వీనర్ వి ఎస్ ఎం లక్ష్మి, కో కన్వీనర్లు సుజాత, కె.వి పద్మావతి, ఉపాధ్యక్షులు ఎస్ జె ఇందిర, ఎం ఎల్ వి వి లక్ష్మి, టి లక్ష్మి, ఏ చిన్న తల్లి, ఆడారి వెంకట కుమారి, సూర్యం, టి డి స్మితలు నియామకం జరిగినట్లు ఏపీ ఎన్జీవో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పీలా సూర్యనారాయణ( రవికుమార్) తెలియజేశారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు పోస్టర్లు ఆవిష్కరణ

బుచ్చయ్యపేట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



బుచ్చయ్య పేట మండలంలోని వడ్డాది గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి శ్రీ వెంకటేశ్వర స్వామి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27,28, మార్చి 1,2,లలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు గ్రామ పెద్దలు సంబంధిత పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా సీసీ కెమెరాలు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాల్లో యువకులు అనవసరంగా గొడవలు దిగి పోలీస్ కేసుల్లో ఇరుక్కు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వర్తక సంఘ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## పశుసంవర్ధక రంగానికి ఊతంగా దిమిలిలో లేగ దూడల ఎగ్జిబిషన్

(రాంబిల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త)




రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ (ఆర్ జి ఎం), పశు గణాభివృద్ధి (ఏపిఎల్డిఏ) నిధులతో లేగ దూడల ప్రదర్శన శిబిరాన్ని నిర్వహించారు, ఈ శిబిరానికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, విశాఖపట్నం డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు (డిడి) డా.యం. చంద్రశేఖర్, పశుగణాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డిఎల్ డిఏ) డా. ఎస్. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ లో భారత్ పశు థాన్ యాప్ ద్వారా ప్రతి పాడి రైతు యొక్క పశువులకు 12 నెంబర్లు గల టాగ్ నెంబర్ (ఆధార్ నెంబర్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు, మార్చ్ ఒకటవ తేదీ నుండి రైతులు అందరూ వారి యొక్క ఆధార్ మరియు ఫోన్ నెంబర్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు, అప్డేట్ చేసుకున్న వారికి మాత్రమే ఇకనుంచి సేవలు అందుతాయని తేల్చి చెప్పారు, డా. శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత ద్వారా ఆడపెయ్యలను పుట్టించడం గురించి అలాగే పిండ మార్పిడి పద్ధతి గురించి వివరించారు, పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులకు ఎలమంచిలి సహాయ సంచాలకులు డా.సిహెచ్.ఎం.ఎం గంగాధర్ అవగాహన కల్పించారు, ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్న దూడలకు నట్టల నివారణ మందులు మరియు మినరల్ మిక్సర్ ఉచితంగా ఇవ్వడం జరిగింది, ఈ శిబిరంలో 69 లేగ దూడలు పాల్గొనగా అందులో మూడు మేలైన పెయ్యలకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది, రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి మెరుగైన జాతులను పెంచాలని నిపుణులు సూచించారు,ఈ కార్యక్రమంలో సోమలింగపాలెం పశువైద్యాధికారి డా.ఎల్. కన్నయ్య నాయుడు, పంచ దార్ల పశువైద్యాధికారి డా.కె. రఘునాథ్, దిమిలి పశు వైద్యాధికారిని డా.వి.శిరీష, మొబైల్ వెటర్నరీ క్లినిక్ డా. బి. హరిప్రియ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, స్థానిక నాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆ కాలనీకి త్రాగునీటి అందించేందుకు ముందుకొచ్చిన 'అయినంపూడి, లోడగల' కుటుంబాలు

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



తండ్రి అయినంపూడి వెంకటరమణ రాజు తోపాటు లోడగల వెంకటస్వామి ల జ్ఞాపకార్థంగా గ్రామానికి ఏదో చేయాలనే ఆలోచనతో త్రాగునీటికి ఇబ్బంది పడుతున్న ఆ నూతన కాలనీ ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అయినంపూడి, లోడగల కుటుంబీకులు ముందుకు వచ్చారు. మండలంలోని ధోని వాణి లక్ష్మీపురం గ్రామానికి చెందిన స్వర్గీయ వెంకటరమణ రాజు కుమారులు రామకృష్ణ రాజు, సురేష్ రాజులు స్వర్గీయ లోడగల వెంకటస్వామి కుమారుడు చినబాబులు గ్రామ శివారులో ఉన్న నూతన కాలనీకి త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ వారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రామకృష్ణంరాజు, సురేష్ రాజుతోపాటు చిన్నబాబు గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి నిరంతరం నీటి సరఫరాను ఆ గ్రామానికి అందించేటట్లు సిద్ధమయ్యారు. అందుకు 1200 లీటర్లు కలిగిన రెండు ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకుల ద్వారా నిరంతరం ఆ కాలనీవాసులకు నీటిని సరఫరా చేస్తారు. అటువంటి ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపిటిసి గింజల వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అయినం పూడి లోడగల కుటుంబీకులను అభినందించారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ధరాజు దశరథరాజు, వి.సుబ్బరాజు, కొక్కెర్లపాటి బుజ్జి, గంటపల్లి చినకాసు, అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఉపమాక వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



### ఉత్సవాల భద్రతపై క్షేత్రస్థాయి సమీక్ష

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 4వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం స్వయంగా పరిశీలించారు. ముందుగా ఎస్పీ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం, ఎస్పీ ఉన్నతాధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లపై డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్, సిఐలు మురళి, రామకృష్ణ, అప్పన్న లతోపాటు మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ, ఎంపీడీవో చైతన్య ,ఏవో సీతారామరాజులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరిగే కళ్యాణ మహోత్సవానికి సుమారు 1.6 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, క్యూ లైన్ల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్చి 3న రాజయ్యపేట సముద్ర తీరంలో జరిగే చక్రస్నానం సమయంలో భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల సమయంలో ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిం చేలా అశ్లీల నృత్య ప్రదర్శనలకు తావులేకుండా చూడాలని, కేవలం సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్.బి. డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, నక్కపల్లి ఎస్సై సన్నీ బాబు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఏ.ఎం.ఏ.ఎల్.కళాశాలలో ఏయూ బాలుర సెంటినరీ ఖో ఖో పోటీలు

అనకాపల్లి ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెంటినరీ ఉత్సవాలలో భాగంగా ఏయూ ఖోఖో పురుషుల పోటీలు 26 తేదీన ఏఎంఏఎల్ కళాశాలలో జరగనున్నాయి. ఈ పోటీలలో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనవచ్చునని, పోటీలకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ ఎన్.విజయ మోహన్, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ఏ.పల్లవి, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆంధ్ర యూనివర్సిటీ వారు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ డా.జి.జయబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అంతేకాక ఈ పోటీల ప్రారంభోత్సవానికి కళాశాల అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు( శ్రీను), జి.బి. మెంబర్స్, స్టాఫ్ హాజరుకానున్నారని తెలిపారు.

## కిడ్నీ మరణకుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్సగ్రేషియా ఇవ్వాలి.. మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కిడ్నీ వ్యాధితో మరణించిన వారిలో ఒక్కో కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్సగ్రెషియాని ఇవ్వాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ డిమాండ్ చేశారు. బుధవారం ఊర్లకులపాడు గ్రామంలో కిడ్నీ వ్యాధి బారిన పడి మరణించి భర్త, తల్లిని కోల్పోయిన గంగాభవాని ఆమె పరామర్శించి రూ. 10 వేలు, 50 కిలోలు బియ్యం సహాయాన్ని అందించారు. ఇదే గ్రామంలో కిడ్నీ సమస్యతో వైద్య సేవలు పొందుతున్న ఆపూరి జగ్గారావు, కోసూరి తమ్మారావు, జర్తా గంగ, కండెల చిన్నబ్బాయి, జర్తా వీరబాబు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి పండ్లు, రొట్టెలను అందించారు. వైద్య శిభిరం ద్వారా ఇప్పటివరకూ అందించిన సేవలపై డా. పావనిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. కిడ్నీ వ్యాధికి గురైన వారికి వెంటనే పింఛను మంజూరు చేయాలని అన్నారు. నూతన పింఛన్లు ఇప్పటివరకూ ఒక్కటి కూడా కూటమి ప్రభుత్వం మంజూరు చేయలేదని, గిరిజనులు అనారోగ్య నిర్ధారణకు జాప్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. గ్రామంలో త్రాగునీరు, సారా సమస్యను మహిళలు తెలిపారు. చెరుకుంపాలెం గ్రామంలో కిడ్నీ వ్యాధితో వైద్య సేవలు పొందుతూ మరణించిన రెడ్డి గంగ కుటుంబానికి రూ. 5 వేలు, ఇదే గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కతనపల్లి దుర్గాప్రసాద్. కుటుంబానికి రూ. 5 వేలు సహాయాన్ని అందించారు. వట్టిగడ్డ గ్రామంలో కిడ్నీ సమస్యతో వైద్య సేవలు పొందుతున్న రుత్తల కుశరాజు కు రూ. 5 వేలు సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు తొంటా ఆదిరాజు, కొంగర మురళీ కృష్ణ, కించు వెంకటలక్ష్మి, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిటిసి అవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి దుర్గాప్రసాద్, ఆధ్య రమేష్, ఈకా పార్వతి, ఆపూరి శ్రీను, నెల్లిపూడి ప్రసాద్, అనుపోజు రాజా, చేదులూరి అర్జుబాబు, దూరిపల్లి దొరబాబు, పోసిన అప్పారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జిసిసిలో సిబ్బంది కొరత

### డి.ఆర్.డిపోలు, గోదాముల్లో నిర్మాణాత్మక సమస్యలు- పరిష్కారానికి తక్షణ చర్యలు కోరుతూ ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్‌ను కలిసిన చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



అమరావతి సచివాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్‌ను గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జీసిసి) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల కుండి అందజేసి, జీసీసీ తరపున ప్రత్యేక గిఫ్ట్ ప్యాక్‌ను సమర్పించారు. అనంతరం గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో ఉన్న సిబ్బంది కొరత, పరిపాలనా, నిర్మాణాత్మక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గత కొన్ని దశాబ్దాలుగా ప్రత్యక్ష నియామకాలు జరగక పోవడం వల్ల కీలక విభాగాల్లో సిబ్బంది లోటు ఏర్పడి సంస్థ పనితీరుపై ప్రభావం పడుతోందని చైర్మన్ శ్రావణ్ వివరించారు. ముఖ్యంగా మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి విభాగాల్లో నిపుణుల కొరత కారణంగా నిర్ణయాల అమలు ఆలస్యమవుతున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, తక్షణ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా సేవలంది స్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న డి.ఆర్ డిపోలు, గోదాములు మరియు ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్మాణాత్మక మార్పులు అవసరమని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ సమస్యలను శ్రద్ధగా విని, జీసీసీ బలోపేతానికి అవసరమైన చర్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కారంకై ఐటిడిఏ ఎదుట దీక్షలు ప్రారంభించిన అంగన్వాడీలు

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటిడిఏ కార్యాలయం ఎదురుగా అంగన్వాడి దీక్షలు బుదవారం ప్రారంభించారు. దీక్షలకు యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగమ్మ, అధ్యక్షత వహించగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ కనీస వేతనం 26000 ఇవ్వాలనీ, ఎన్నికల వాగ్దానం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసారు.అంగనవాడి టీచర్లకు, కనీస వేతనం 26000, ఆయాలకు, 20000 పెంచాలని, పెండింగ్ ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్‌గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు. గత ప్రభుత్వంలో, అంగన్వాడి ఆందోళనకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కుప్పంలో జరిగిన అంగన్వాడి ధర్నాలో పాల్గొని మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా, వేతనాలు పెంచలేదన్నారు. 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకంగా మినిట్స్‌ఇచ్చిన ఈ బడ్జెట్లో పెంచకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నాగమ్మ, భాగ్యలక్ష్మి, కళావతి, జయలక్ష్మి, మోద కొండమ్మ, రత్నకుమారి,11 మండలాల ప్రాజెక్టు నుంచి తరలి వచ్చారు.

## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టి

### ఆకస్మిక తనిఖీ - వైద్య సేవలపై సమగ్ర సమీక్ష

అడ్డతీగల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ అవసర మనే దృష్టితో, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవల అమలు తీరు, రోగుల సమస్యలు, మౌలిక సదుపాయాల పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా పరిశీలిం చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బందితో సమావేశమై వైద్య సౌకర్యాల లోపాలు, అవసరమైన సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య హక్కు సమానంగా అందాలని ఆమె స్పష్టం చేశారు. ఆసుపత్రిలో శుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని కమిషన్ సభ్యురాలు అభిప్రా యపడ్డారు. అయితే శాశ్వత గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్ వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల మహి ళలు, వృద్ధులకు సమయానుకూల చికిత్స అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు వివరిం చారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు పర్మినెంట్ గైనిక్ డాక్టర్ అవసరం అత్యవస రమని, అత్యవసర కేసులు ఇతర ప్రాంతాలకు తరలించాల్సి రావడం ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తోందని తెలిపారు. అదేవిధంగా జనరల్ మెడిసిన్ వైద్యుల నియామకం ద్వారా సాధారణ రోగులకు సమగ్ర చికిత్స అందించవచ్చని అభిప్రాయపడ్డారు. వైద్య సిబ్బందికి స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టాలని కూడా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి వసతి సదు పాయాలు లేకపోవడం సేవల నిరంతరతపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. స్థిర నివాస సౌకర్యాలు కల్పిస్తే వైద్యులు, నర్సులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువకాలం సేవలందిం చగలరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్యులు డా.మహేష్, డా.హర్ష, డాక్టర్ అనుషతో పాటు ఆరోగ్యశ్రీ సిబ్బంది మిరియాల సత్తిబాబు, సునీత, నాయుడు. హాస్పటల్ సిబ్బంది హాజరయ్యారు.

## పద్మశాలి సంఘ అల్లూరి జిల్లా అధ్యక్షులుగా సిద్ధనాతి కొండలరావుకు నియామకం

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులుగా సిద్ధనాతి కొండలరావు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జి.వి.నాగేశ్వర రావు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజే శారు. పాడేరులో సిద్ధనాతి కొండలరావు మాట్లాడుతూ వంద ఏళ్ల ఘన చరిత్ర కలిగిన అఖిల భారత పద్మశాలి సంఘం అడుగుజాడల్లో నడుస్తున్న రాష్ట్ర సంక్షేమ సంఘం నుండి పిలుపు రావడంపై రాష్ట్ర అధ్యక్షులు జి.వి.నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సిద్ధినాథి కొండలరావుకు మార్చి 8న విజయవాడ నగరంలోని రాఘవయ్య పార్కు ఎదురుగా ఉన్న శ్రీ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జరగనున్న ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రం అందజేశారని ఆయన తెలిపారు. వంద ఏళ్ల ఘన చరిత్ర కలిగిన అఖిల భారత పద్మశాలి సంఘం అడుగుజాడల్లో నడుస్తున్న రాష్ట్ర సంక్షేమ సంఘం నుండి పిలుపు రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. 1921వ దశకంలోనే బీజం పడి నేడు శతాబ్ది కాలంగా సేవలందిస్తున్న ఈ మహోన్నత సంస్థలో భాగస్వామ్యం లభించడం అల్లూరి జిల్లాలోని పద్మశాలీలం దరికీ దక్కిన గౌరవమని కొండలరావు కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి పొందుతున్న ప్రతి పద్మశాలి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

## జీసీసీ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్‌కు వినతి పత్రం

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



అమరావతి సచివాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్‌ను జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జీసీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. జీసీసీ విశాఖపట్నం విభాగంలో నెలకొన్న తీవ్రమైన సిబ్బంది కొరత, పరిపాలనా సమస్యలు మరియు సంస్థ పనితీరుపై పడుతున్న ప్రభావాన్ని చైర్మన్ శ్రావణ్ కుమార్ వివరించారు. రాబోయే సంవత్సరాల్లో అధిక సంఖ్యలో రెగ్యులర్ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సంస్థలో భారీగా ఖాళీలు ఏర్పడే అవకాశముందని తెలిపారు.ప్రస్తుతం జీసీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు 15 సంవత్సరాలకు పైగాసేవలందిస్తున్నారని, ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం వారికి రెగ్యులరైజేషన్ కల్పించడం ద్వారా సంస్థ పనితీరు మరింత బలోపేతం అవుతుందని చైర్మన్ కిడారి పేర్కొన్నారు. అనుభవం కలిగిన ఉద్యోగులను రెగ్యులర్ చేయడం ద్వారా పరిపాలనా స్థిరత్వం, పనిలో సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. జిసిసి కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ (ఏపీ) వైస్ ప్రెసిడెంట్ జె.గోపాలరావు, కోశాధికారి టి.బాలరాజు, పడాల గౌతం కుమార్, బుద్ధు, జి.శ్రీదేవి, పి.కళావతి, బి.రవి నాయక్, బి.కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## రింతాడలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త



మండలంలోని గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులు నిర్మించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని రింతాడ పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి తెలిపారు. రింతాడ లో రూ. 2 లక్షల వ్యయంతో చేపడుతున్న సిమెంట్ రహదారి పనులు ఉప సర్పంచ్ సోమేష్‌తో కలసి బుధవారం ప్రారంభించారు. మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ మొట్టడం సర్వన్న దొర,పిసా కమిటీ అధ్యక్షులు గబులంగి గణేష్,తెదేపా నాయకులు వాడేలి పాండురాజు,పీసా కమిటీ మరియు జనసేన పార్టీ గబులంగి గణేష్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతాం

### జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త




సంపూర్ణత అభియాన్ 2.0ను జిల్లాను ఖచ్చితంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం తో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతామని నీటి అయోగ్ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటి అయోగ్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమనికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,సహాయ కలెక్టర్ కె సాహిత్, నీటి అయోగ్ అధికారిని శ్రేయ, రాష్ట్ర జానపద కలల సుజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి జిల్లా అధికారులు పాల్గొని సంపూర్ణత అభియాన్ 2.0, ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు భాగస్వంతో జిల్లాలో ఉన్న అన్ని వనరులనువినియోగించుకొని, అందుబాటు లో ఉన్న వాటిని బట్టి పక్కా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామన్నారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి 'సంపూర్ణత అభియాన్ 2.0' కింద జిల్లా స్థాయి ప్రణాళికను సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధి ఫలాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకువెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'జిల్లా, మండల స్థాయి యాక్షన్ ప్లాన్' రూపొందించడమైనది. వైద్య ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలపై ఈ ప్రణాళిక దృష్టి సారిస్తు ముందుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాడేరు మాజీ శాసన సభ్యురాలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరాలంటే అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో అభివృద్ధి ఫాలాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్,నీటి యోగ అధికారి శ్రేయ, రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగయ్య మాట్లాడారు. ముందుగా సంపూర్ణత అభయాన్ కార్యక్రమం పై వారితో పాటు విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పశువర్ధక శాఖ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. సంపూర్ణ అభియాన్ పోస్టర్ విడుదల చేశారు. చివరిగా సిపిఓ ప్రసాదరావు సంపూర్ణత అభియాన్ 2.0అధికారులందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహిం చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పోషక అభియాన్,రక్తహీనత, న్యూట్రిషన్ వినియో గం వాటిపై ఐసిడిఎస్ సిడిపిఓ సిబ్బంది అధికారులకు వివరించారు. సంపూర్ణ ఆరోగ్యము, విద్య, ప్రకృతి వ్యవసాయము ఆరోగ్య పోషకాలు, పశువర్ధక శాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కలెక్టర్,మాజీ ఎమ్మెల్యే,ఇతర అధికారులు తిలకించారు. నీటి అయోగ్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోచవరం గ్రామాన్ని పోలవరం ముంపు పరిధిలో చేర్చాలని ధర్నా

### చింతూరు ఐటీడీఏ వద్ద గ్రామస్తుల బైఠాయింపు పి.ఓ.కు వినతి

చింతూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కూనవరం మండలం పోచవరం గ్రామాన్ని పోల వరం ప్రాజెక్ట్ ముంపు పరిధిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ పోచవరం గ్రామస్తులు చింతూరు ఐటీడీఏ వద్ద బైట ఇంచారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం వరదల సమయంలో తమ గ్రామం చుట్టూ నీరు ముట్టడి చేసి, బయటకు వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో కూడా సేవలు అందక గతంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిందని చెప్పారు. వరదల సమయంలో తినడానికి సరిపడా ఆహారం లేక ఉపవాసం ఉండాల్సిన పరిస్థితులు ఎన్నోసార్లు ఎదురయ్యాయని, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పశువులను కాపాడుకోవడంలో కూడా తీవ్ర కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ధర్నా సందర్భంగా ఐటీడీఏ పి.ఓ. స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సమస్యలను విన్నారు. రాబోయే వరదల సమయంలో పోచవరం కాలనీపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తుగా నిత్యావసర సరుకులు, వైద్య పరికరాలు, నాటు పడవలు, విద్యుత్ లేకపోయినా ఇబ్బంది లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ 41.14 లెవెల్‌లో 30 గ్రామాల ప్యాకేజీ పూర్తయిన వెంటనే పోచవరం కాలనీ పేరును జాబితాలో చేర్చేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు తమ ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొక్కెరపాటి రవీంద్ర తో పాటు పోచవరం గ్రామస్తులు సూదిపాక శ్రీనివాస్ రావు, సూదిపాక వెంకటమ్మ, కొయ్యల బుబమ్మ, చంద్రుగొండ వరలక్ష్మి, పిడియాల జయ, దాది పద్మ, జమీలి బాలరాజు, బూరుగు సుశీల, చంద్రుగొండ కుమారి, కొయ్యల వరలక్ష్మి, ఎస్.కె. మునీరా, కొయ్యల రమణ, వెంకటమ్మ పాల్గొన్నారు.

## రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:




రక్త దాతలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పిలుపు నిచ్చింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పాడేరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తహసిల్దార్ ఎంపీడీవోలు ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గిరిజన ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. అనేకమంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు మీరిచ్చే రక్తం ఎంతగానో ఉపయోగపడు తుందని వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. అపోహలకు తావు లేకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని రక్తదానం చేసేందుకు అనేకమంది ఉద్యోగులు ముందుకు వస్తున్నారని రెడ్ క్రాష్ ప్రతినిధి గంగరాజు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహించే ఈ రక్తదాన శిబిరాలకు అధికారులు రక్తదాతలు సహకారం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజ్ రతన్, ఈఓఅర్డి రమేష్ తహసిల్దార్ అరుణ్ చంద్ర,వైద్యులు,రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పీఎంఆర్సి అతిథి గృహం వద్ద జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ పర్యవేక్షకులు ఆర్.హేమంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు..

ఎటపాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలో నేటి నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ బుధవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇవ్వటం కోసం ఒక ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అని అన్నారు. జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వాలు చేయించుకోవాలని ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన కార్యకర్త కుటుంబానికి భరోసా ఉంటుందని ఏదైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే ప్రమాద తీవ్రతను బట్టి పదివేల నుంచి యాభై వేల వరకు పార్టీ నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.ప్రమాదవశాత్తు మరణశీ సంభవిస్తే ఐదు లక్షల వరకు భీమా అందించడం జరుగుతుందని తెలియజేశారు.

## మార్చి 2న 'మీ భూమి-మీ హక్కు' పాసు పుస్తకాల పంపిణీ

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25(ప్రభాతవార్త)




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాల పంపిణీ నిర్వహించాల్సి ఉన్నట్లు గూడెం కొత్తవీధి తహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలిపారు. దీంట్లో భాగంగా గూడెం కొత్తవీధి మండలం ధారకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పేట్రాయి గ్రామంలో మార్చి 2వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మొత్తం 146 మంది రైతులకు 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధిత రైతులు,ధారకొండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.రైతులు సమయానికి హాజరై పాసు పుస్తకాలు స్వీకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.




## గంజాయి అనుమానిత నివాసాలలో సోదాలు

### - జీ.కే వీధి ఎస్.ఐ సురేష్

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త



మండలంలోని గ్రామాలలో గంజాయి,బైక్ చోరీలపై అనుమానిత నివాసాలలో సోదాలు నిర్వహిస్తున్నామని గూడెం కొత్త వీధి ఎస్సై కే.సురేష్ తెలిపారు.గంజాయి రవాణా, ద్విచక్ర వాహనాల చోరీల నివారణకు గ్రామాల్లో కార్బన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా జీ.కే వీధిలో బుధవారం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను సేకరించారు. రికార్డు లేని వాహనాలను స్వాధీనం చేసుకుంటామని, గంజాయితో సంబంధం ఉంటే వారిపై నిగా పెడుతున్నామని తెలిపారు.గిరిజనులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరస్తులకు ఆశ్రమిస్తే వారు కూడా నేరాన్ని సమర్థించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇరువురి పైన కేసుల నమోదు చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

## అటవీ హక్కులను, మానవ వనరులన ఉపయోగించుకొని గిరిజన కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలి

### జాతీయ మానవహక్కుల కమీషన్ స్పెషల్ పర్యవేక్షకులు ఆర్.హేమంత్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:



గిరిజనులు వారి అటవీ హక్కులు, భూ యాజ మాన్య హక్కులు క్షేత్ర స్థాయిలో ఏ విధముగా అమలవు తున్నాయో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలో ఏ విధముగా అమలవుతున్నాయో ప్రత్యక్ష పరిశీలన చేయ డం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల కమీషన్ స్పెషల్ పర్యవేక్షకులు ఆర్.హేమంత్ కుమార్ తెలి పారు. బుధవారం ఉదయం పాడేరు మండలం మోదాపల్లి, జి.మాడుగుల మండలం కె. కొడాపల్లి గ్రామాల లో పర్యటించి, స్థానికులతో అటవీ హక్కులు, సంరక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గిరిజన పౌరలకు తను పనిచేసుకునే భూమిపై హక్కులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. భూమిపై యజమాన్య హక్కు కల్పించడం వలన మానవ హక్కులు పునరావృతం అవుతాయన్నారు. ఆ ఉద్దేశ్యంతో అటవీ హక్కుల చట్టం అనేది రావడం జరిగిందన్నారు. జిల్లాలో 1.89 లక్షల ఎకరాల భూమిని గిరిజనులకు ఇప్పటివరకు అందివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమిని సక్రమంగా వినియోగించుకుంటున్నారా లేదా,భూమి వలన అటవీ హక్కు పరిధి పెరుగుతుందా లేదా, అతనికి నష్టం జరుగుతుందా, అనేది పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రకృతి అమ్మ, దేవత లాంటిదని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మానవుడి ఉనికి కాపాడుతుందన్నారు. ప్రకృతిని కాపాడుకుంటే మనకు కావలసిన వరాలను అందిస్తుందన్నారు. అలాగే ప్రకృతికి మనం నష్టం కలిగిస్తే మనల్ని శపిస్తుందన్నారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన భూములను మనం కాపాడుకుంటూ మన చుట్టుపక్కల ఉన్న భూములను, చుట్టుపక్కల ఉన్న అడవులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, భూమి, విద్య ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించి గిరిజన కుటుంబాలు ఉన్నతంగా ఎదగాలన్నారు. భూమిపై యాజమాన్య హక్కులు పొంది, వ్యవసాయం, ఫల సాయం పొంది భూమిని అడవులను, అడవులపై హక్కులను ఇచ్చే ప్రభుత్వాలను గౌరవించాలన్నారు. మీ పిల్లల, వారి భవిష్యత్ తరాలకు మంచి విద్యను, ఉద్యోగాలును, మంచి జీవితం పొందుటకు ప్రకృతి వనరుల ను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, పాడేరు ఐటిడిఏ ఏపివో వెంకటేశ్వర్లు, పాడేరు ఐటిడిఏ కాఫీ విభాగం ఏడి బొంజిబాబు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



మండలంలోని చామగెడ్డలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ పనులను విద్యుత్ శాఖ సిబ్బంది చేపట్టారు. ఈ గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సమస్య ఏర్పడింది.ఈ సమస్యను గ్రామస్థుల బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చల్లాంగి అచ్యుత్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి స్తంభాలు ఏర్పాటును విద్యుత్ శాఖ సిబ్బందితో చేయించారు. వాటిని బుధవారం గ్రామంలో పునరుద్ధరించారు. దీంతో గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అల్లూరి విగ్రహం కోసం మీ కృషి ఏమిటో?

### చింతపల్లి జడ్పీటీసీ పోతురాజు బాలయ్యకు అల్లూరి సంక్షేమ సంఘం సూటి ప్రశ్న

కొయ్యూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



చింతపల్లి హనుమాన్ జంక్షన్‌లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు చింతపల్లి జెడ్పిటిసి, జడ్పీ చైర్మన్లు చేసిన కృషి ఏమిటో చెప్పాలని అల్లూరి గిరిజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి, సంఘ నేతలు మాకాడ బూర్గులయ్య, కొర్ర తిరుపతిరావు ప్రశ్నించారు. విలేకరులతో మాట్లా డుతూ నేసనల్ హైవే కారణంగా రోడ్డు విస్తరణలో విస్తరణలో భాగంగా ప్రధాన జంక్షన్ వద్ద తొలగింపబడిన అల్లూరి విగ్రహాన్ని మరోచోట ఏర్పాటు చేసేందుకు స్థానిక రెవిన్యూ అధికారులతో తాము సంప్రదించి, హైవే అధికారులతో మాట్లాడి బ్యాంక్ అకౌంట్లో రూ. 40వేలు జమ అయ్యేలాగా కృషి చేశామన్నారు. ఈ తతంగంలో చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య తమ సంఘానికి ఏమాత్రం సహకరించలేదని, అల్లూరి విగ్రహ ఏర్పాటుకు ఏమాత్రం కృషి చేయలేదని, కానీ ఇప్పుడు తమను సంప్రదించకుండా ఏకపక్షంగా రాజకీయ నేతలను పిలిచి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై తాము బహిరంగ చర్చ సిద్ధమన్నారు. అప్పట్లో గిరిజన సంఘ నేతలు మొట్టడం రాజబాబు, ఉపాధ్యాయ సంఘం నేతలను కూడా తాము కలిసి ఈ విషయం చెప్పామన్నారు. గిరిజన సంఘాల తరపున ఈ విషయమై ఎవరు స్పందించారని అప్పట్లో జడ్పిటిసి బాలయ్య తమకు చెప్పారన్నారు. దీనితో అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సేవా సంఘం తరుపున హైవే అధికారులకు కలిసామన్నారు. రెవిన్యూ అధికారులను కలిసి అల్లూరి విగ్రహంతో పాటు గిరిజన స్వాతంత్రసమర యోధుల విగ్రహాల మ్యూజియం కోసం ప్రభుత్వస్థలం 30సెంట్లు ఇవ్వాలని విన్నవించామన్నారు. ఎవ్వరూ పట్టించుకోని కారణంగా స్థలం ఇవ్వలేదన్నారు.తమ సంఘం తరుపున ఇంత కృషి చేసిన తమను గుర్తించక పోవడం సిగ్గుచేటని శ్రీ అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి, కార్యదర్శి మకాడ బూరుగులయ్య, కూడా వెంకటరమణ, కాకరి లక్ష్మణరావు, కొర్రా తిరుపతి,లోతా శివయ్య ఆరోపించారు.

## హైడ్రో ప్రాజెక్ట్... ఇంటికో ఉద్యోగంపై .....గ్రామసభ

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త

మండలంలోని సీలేరులో ఏర్పాటు చేస్తున్న హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇచ్చేందుకు కుటుంబ సభ్యుల అంగీకారం కోసం మార్చి 2న గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు గూడెం కొత్తవీధి తహసిల్దార్ అన్నాజీరావు తెలిపారు. పార్వతీ నగర్, టీ.అర్.సిక్యాంపు, శాండికోరి, బూసికొండ గ్రామాలలో ఏపీ జెన్కో ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చు హామీ ప్రకారం కుటుంబ సభ్యులు నుంచి అంగీకార పత్రాలు పొందుటకు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు గ్రామసభ జరుగుతుం దన్నారు. ఏ.పీ జెన్కో ప్రతిపాదితన ప్రాజెక్ట్‌లో ఇల్లు, భూములు కోల్పోతున్న నిర్వాసితులు గ్రామసభకు హాజరుకావాలని గూడెం కొత్తవీధి రెవెన్యూ తాసిల్దార్ అన్నజీ రావు కోరారు.

## నేడు జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

### మండల నేతలు గూడెం లక్ష్మణ్, సాగిన బుజ్జిబాబు

కొయ్యూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఈనెల 26 గురువారం నుండి మండలంలో బీమా సౌకర్యంతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నట్టు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డా.ఒంపూరు గంగులయ్య ఆదేశాలతో మండలంలోని నేమ్ ఎంపబడిన 13 మంది సభ్యులతో కలిసి రికార్డ్ స్థాయిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్టు, అందుకు తగు సన్నాహాలు చేస్తున్నట్టు వివరించారు.

## మున్సిపాలిటీ అధికారుల సమన్వయం లోపం-ప్రజాధనం వృధా

### పన్నులు వసూళ్ల ప్రచారానికి అద్దె ఆటోలు -ప్రజారోగ్య ప్రచారానికి మున్సిపల్ ఆటోలు -అధికారుల నిర్లక్ష్యానికి వృధా అవుతున్న మున్సిపల్ ఆదాయం

ఎలమంచిలి,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా వేలాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. ఓ పక్క పంచాయితీలు, మున్సిపాలిటీలు ఆదాయ వనరుల పెంచుకుని అభివృద్ధి బాట పట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆదేశాలు ఇక్కడి అధికారులు ఏకాంతర్ చేస్తున్నారు. మునిసిపల్ ఆదాయ వనరులు పెంచాలంటూ దుబారాను తగ్గించాలంటూ చెబుతున్న ఎలమంచిలి మున్సిపాలిటీలో మాత్రం అధికారులు తీరు మరోలా ఉంది. రెవెన్యూ అధికారులు ఇంటి పన్నులు వసూళ్ల ప్రచారం కోసం కోసం వేలాది రూపాయలు వెచ్చించి అద్దె వాహనాన్ని పెట్టి మరి మున్సిపాలిటీలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వాట్సాప్ సోషల్ మీడియాను ఉపయోగించి ఖర్చులను తగ్గించాలని చెబుతున్న ఇవేమీ లెక్కచేయకుండా ప్రైవేటు వాహనంలో ప్రచారం నిర్వహించడం ఏమిటంటే పలువురు చర్చించుకుంటున్నారు. మరోపక్క శానిటేషన్ చెత్త సేకరించే ఆటోలో ట్రేడ్ లైసెన్స్ గురించి ప్రచారం చేస్తున్నారు. ఇదే చెత్త తరలించే వాహనంలో ట్రేడ్ లైసెన్స్‌తో పాటు ఇంటి



పన్నుల వసూలు గురించి కూడా వినియోగించుకుంటే డబ్బులు వృధా అవ్వకుండా ఉంటాయి కదా. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరుగుతాయి కదా అని అనుకుంటున్నారు. మున్సిపాలిటీలో ప్రతిరోజు పారిశుద్ధ్యం సేకరించేందుకు వాటిని డంపింగ్ యార్డులకు తరలించేందుకు పదుల సంఖ్యలో వాహనాలు మున్సిపాలిటీలో నిత్యం తిరుగుతున్నాయి. ఈ వాహనాలకు ప్రచారం చేసేలా ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రచారం నిర్వహించినట్లయితే ప్రజలకు అవగాహన కల్పించిన వారు అవుతారని మేధావులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .మున్సిపాలిటీలో ఉన్న శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సమన్వయం లేదని దానికి ఇదే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త సేకరించే వాహనాల్లోనే రెవెన్యూ ఇంటి పన్నులు వసూళ్లను కూడా ప్రచారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల ఆకాంక్షను నెరవేర్చడమే టిడిపి లక్ష్యం

### మండల టిడిపి కార్యాలయం ప్రారంభించిన నర్సీపట్నం నియోజకవర్గం తెదేపా ఇంచార్జి చింతకాయల రాజేష్

గొలుగొండ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ప్రజల ఆకాంక్ష నెరవేర్చడమే టిడిపి లక్ష్యమని అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతకాయల రాజేష్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ కార్యాలయంను రాజేష్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండా పార్టీ అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడుతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తలు సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ గొలుగొండ మండలాన్ని పారిశ్రామిక పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానాను అన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక ఉమ్మడి కుటుంబం అన్నారు. ఎవరికి ఏ సమస్య వంచిన వేంటనే పార్టీ కార్యాలయంలో తెలియజేయాలి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి అన్నారు. మండలంలో 27 గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి పనులు పూర్తి కావస్తున్నాయి ఉన్నాయి అని రాజేష్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీలో ఉన్న స్థితి గతులు, లోపాలు తెలుసుకొని సరి చేసుకునేందుకు కృషి చేస్తాను అన్నారు. గొలుగొండ మండలంలో నాన్ షెడ్యూల్ ఏరియా గిరిజనులు ఉన్నారని వారికి ఐటిడిఓ మాదిరి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని రాజేష్ తెలిపారు.

## నర్సీపట్నంలో అంగన్వాడీలు రిలే నిరహార దీక్ష

నర్సీపట్నం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త




అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం సర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్గారాణి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. గ్రాట్యూటి అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలుచేయాలని చెప్పారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలన్నారు. లబ్దిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలని, మెనూ చార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలన్నారు. అదే విధంగా ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఆర్.రవణమ్మ, కార్యదర్శి మహాలక్ష్మీ, సీనియర్ నాయకులు వి.సామ్రాజ్యం, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, భాగ్య, ఆశాజ్యోతి, శోభ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నర్సీపట్నం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం నర్సీపట్నం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ కన్వీనర్ పీ.సతీష్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పథకంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, సేవా నిబంధనలు, క్రమబద్దీకరణ, కనీస టైమ్ స్కేల్ అమలు, హెచ్ఐర్ పాలసీ రూపకల్పన, ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు వంటి కీలక అంశాలపై జేఏసీ రాష్ట్ర కమిటీ అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిందన్నారు. 2025 డిసెంబరు నెలలో నిర్వహించాల్సిన కార్యక్రాలను ప్రభుత్వంతో చర్చల నేపధ్యంలో వాయిదా వేయడం జరిగిందన్నారు. 2025 నవంబర్ 4, డిసెంబరు 19న రెండు దఫాలుగా చర్చలు జరిపినప్పటికి ఎలాంటి స్పష్టమైన పురోగతి కనిపించలేదని చెప్పారు. నాన్ ఫైనాన్స్ సమస్యలు (సేవా నిబంధనలు, హెచ్ఐర్ పాలసీ, విధుల భద్రత తదితర అంశాలు), కూడా పరిష్కారం కాలేదని, దీని వల్ల ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొందని వాపోయారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన చర్చల నేపధ్యంలో కూడా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై స్పష్టత రాకపోవడంతో, ఉద్యోగుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణార్ధం 2026 మార్చి 6వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సమగ్ర శిక్ష పథక అభివృద్ధి, విద్యావ్యవస్థ బలోపేతం, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ ఎన్.రమేష్, బి. భవానీ, డీ. ధారలక్ష్మీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జడ్డంగి ఎస్. ఐ. చినబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేని వాహన దారులకు యం.వి.చలానాలను వేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను దరించాలని సూచించారు. మైనర్లు వాహనాలను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి బిడ్డను హోంకి చేర్చిన జిల్లా మిషన్

చోడవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



దిక్కు ముక్కు లేని ఒక తల్లి బిడ్డను జిల్లా మిషన్ వారు విశాఖ హోమ్ కు చేర్చిన సంఘటన బుధవారం చోడవరం లో జరిగింది. తమకందున ఫోన్ సమాచారం ఆధారంగా అనకాపల్లి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కె.మేరీ సువార్త, ఓఎస్సీ సిబ్బంది, డిసిపియు సిబ్బంది చోడవరం ట్రెండ్స్ షాప్ దగ్గర రోడ్డుమీద ఉన్న ఒక మహిళ, ఆమె కుమార్తెను పోలీసుల సహాయంతో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరికి ఇల్లు కాని బంధువులు కానీ లేకపోవడంతో హోమ్‌లో చేరేందుకు ఒప్పుకున్నారు. దీంతో సాయంత్రం ఓఎస్‌సి వాహనంలో విశాఖ శక్తి సదనలో వారిని చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ మంగ, సిడబ్ల్యు సరస్వతి, మహిళ పోలీస్ లక్ష్మి, ఓఎస్సీ సెక్యూరిటీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకు ముందుకొచ్చిన-లాలం తాతబాబు

రాంబిల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం గొరపూడి గ్రామంలో తాగునీటి సమస్యపై వెంటనే స్పందించి ప్రజలకు అండగా తెదేపా మండల కమిటీ మాజీ కార్యదర్శి లాలం తాతబాబు నిలిచారు, గొరపూడి గ్రామంలో కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తాగునీరు అందకపోవడంతో తన సొంత నిధులతో 25000 ఖర్చు చేసి క్రొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు, రాబోయే ఎండాకాలంను దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు, మహిళలకు ఇబ్బంది కలగకుండా దాహార్తిని తీర్చారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, గతంలో కూడా తన సొంత నిధులతో 40 వేలు ఖర్చు చేసి విఆర్ అగ్రహారం పైపులైను పునరుద్ధరించారు.

## జనసేనలో జాయిన్ అయిన సీనియర్ నాయకుడు సింగంపల్లి రమేష్

చోడవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



చోడవరం పట్టణంలో జనసేన ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు సింగంపల్లి రమేష్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గతంలో ప్రత్యక్ష రాజకీయాలలో లేనప్పటికీ పలువురు రాజకీయ నాయకులకు సలహాదారునిగా పనిచేసిన సింగంపల్లి రమేష్ జనసేన పార్టీలో జాయిన్ అవడం పలువురు జనసైనికులు, వెలమ సంఘం నేతలు మరియు సింగంపల్లి రమేష్ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. సింగంపల్లి రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పరిపాలన విధానానికి తాము ఆకర్షతులం అయ్యి జనసేన పార్టీలో జాయిన్ అయ్యామని, పార్టీని పటిష్టం చేయడానికి అలాగే తమ ప్రాంతాలకు ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు, చోడవరం పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గునూరు మూలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో జిల్లా మహిళా విభాగం ఏర్పాటు

అనకాపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఏపీ ఎన్జీవో అనకాపల్లి జిల్లా మహిళా విభాగం నూతన కమిటీ నియామకం బుధవారం జరిగింది. స్థానికంగా జరిగిన కమిటీ ఏర్పాటులో అధ్యక్షులుగా సబ్బవరం సి హెచ్ ఓ వై స్వర్ణలత, కార్యదర్శి చోడవరం ఎంపిహెచ్ఎస్ వై.పద్మ, కోశాధికారి సిడిపిఓ ఐసిడిఎస్ ఎస్జి స్వర్ణలత, కన్వీనర్ వి ఎస్ ఎం లక్ష్మి, కో కన్వీనర్లు సుజాత, కె.వి పద్మావతి, ఉపాధ్యక్షులు ఎస్ జె ఇందిర, ఎం ఎల్ వి వి లక్ష్మి, టి లక్ష్మి, ఏ చిన్న తల్లి, ఆడారి వెంకట కుమారి, సూర్యం, టి డి స్మితలు నియామకం జరిగినట్లు ఏపీ ఎన్జీవో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పీలా సూర్యనారాయణ(రవికుమార్) తెలియజేశారు.

## ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ డే

కొయ్యూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఉమెన్ ఇన్ సైన్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కర్రిసుధ మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక రంగాలలో ప్రముఖమైన పాత్ర పోస్టిస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ డా.త్రినాథ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సునీత విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లి 286 రోజులు అక్కడే ఉండి చరిత్ర సృష్టించారన్నారు. సూర్యుడు ఉష్ణోగ్రత కొలిచే ఆదిత్య ఎల్ వన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఒక మహిళ శాస్త్రవేత్త అన్నారు. ఈ మధ్యకాలంలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం 42 శాతం మహిళలు చదువు మీద దృష్టి పెడుతున్నారని అన్నారు. మహిళలు శాస్త్ర సాంకేతిక ఇంజనీరింగ్, గణిత రంగాలలో భవిష్యత్తులో ప్రముఖ పాత్ర పోషించాలని, అన్ని రంగాలలో ప్రముఖమైన పాత్ర పోషించి లింగ వివక్షత లేకుండా చేయాలని ఆకాంక్షించారు. ఫిజిక్స్ లెక్చరర్ డా.సిహెచ్. రాజుబాబు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఒక ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా పరిశోధన సంస్థలు, విద్యాసంస్థలు సదస్సులు నిర్వహి స్తాయని, నూతన ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాస్కులు పాల్గొన్నారు.

## ప్రకృతి వనరులను, అడవులను సంరక్షించు కోవాలి

### గిరిజనులకు అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించుట కొరకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు- జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు ఆర్ హేమంత్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



అడవి పై గిరిజన పౌరులకు యాజమాన్య హక్కులు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగు పరుచుటకు, ఆర్థిక అభివృద్ధి సాధించుటకు ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను మంజూరు చేస్తుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు ఆర్ హేమంత్ కుమార్ తెలిపారు. స్థానిక గిరిజన ప్రజలకు ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు ఏ విధంగా మంజూరు అవుతున్నాయో, భూమిపై యాజమాన్య హక్కులు ఏ విధంగా కల్పిస్తున్నారో తెలుసుకొనుటకు జిల్లాలో పర్యటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అడవులను పరిరక్షించుటకు, అటవీ శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్, స్థానికలతో కలిసి అడవులను సంరక్షించు కొనుటకు సమగ్రమైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఐ టి డి ఏ సమావేశ మందిరం నందు అటవీ శాఖ అధికారులతో, మండల రెవెన్యూ అధికారులతో, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడిన యెడల ప్రకృతి మనల్ని కాపాడుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రకృతిని భావితరాలకు అందించుటకు గ్రామ సభలద్వారా విధి విధానాలను తయారుచేసి ప్రజలతో ఆమోదింప చేసుకొని ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వనరుల మ్యాపింగ్ చేయడం ద్వారా ప్రకృతికి జరిగే నష్టాన్ని నివారించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఆదినారాయణ, చింతపల్లి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ నరసింహ రావు , .పాడేరు ఐటిడిఏ ఎపివో వెంకటేశ్వర్లు, పాడేరు ఐ టి డి ఏ ఆర్ వో ఎఫ్ ఆర్ కో ఆర్డినేటర్ ఈశ్వరరావు,ఏవో హేమలత ఫారెస్ట్ అధికారులు, పలు మండలాల రెవెన్యూ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత సమస్యతో ఉన్న గిరిజనుడుకి కార్యదర్శి సహాయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామానికి చెందిన జర్తా వీరబాబు రక్తహీనత సమస్య తీవ్ర కావడంతో జడ్డంగి పి. హెచ్. సి డా. పావని బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. పంచాయితీ కార్యదర్శి గంగాధర్ కొంత నగదు సహాయాన్ని అందించారు. బుధవారం ఐదో రోజు కూడా ఊర్లకులపాడు గ్రామంలో వైద్య శిభిరం జరిగింది. 28 మందికి వైద్య పరీక్షలను చేసి ముగ్గురు నుండి రక్త సేకరణ నిర్వహించినట్లు డా. పావని తెలిపారు. కార్యక్రమంలో యం. పి. హెచ్. ఐ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, ఏ. ఎన్. యం. పద్ధరాజు, ఏ. ఎన్. యం. శేషారత్నం, కన్నయ్యమ్మ, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.



## పెదబయలు మండలంలో భారీగా వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరికలు

### పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు తేజోవతి, అసెంబ్లీ ఇంచార్జ్ దొన్ను దొర

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో వివిధ పంచాయతీలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనేక పంచా యతీల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లిసియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పెదబయలు మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వివిధ పంచాయతీల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు మోజూరు తేజోవతి అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర సంయుక్తంగా వారందరికీ పసుపు కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇరువురి నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో క్రమశిక్షణ గల ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని అన్నారు. పార్టీ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం అనేది తెలుగుదేశంలోనే ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు తగిన సమయంలో ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అది కేవలం తెలుగుదేశం పార్టీలో మాత్రమే ఉంటుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాల నచ్చక జగన్మోహన్ రెడ్డి నియంత్రత్వ పద్ధతులు వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ పార్టీ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు.. చంద్రబాబు నాయుడు ఆదర్శప్రాయాలు, పాలన విధానాలు నచ్చి పార్టీలోకి చేరినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ నమ్మకంతో అయితే తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీ విధి విధానాలను క్రమశిక్షణను కట్టుబడి పార్టీ బలోపేతానికి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయండి అని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెదబయలు మండల క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీలో చేరిన వారు

కొరవంగి గ్రామం నుండి పోయభ మత్స్యలింగం, కొరవంగి రామన్న, పోయిభ చిన్నారావు, పోయిభ చంద్రుబాబు, కొరవంగి పరమేశ్వరరావు, పోయిభ సాగర్ జామి గూడా నుండి ఇంతెంగి లక్ష్మణరావు, కిల్లో సత్యారావు, మొండిపల్లి చంద్రబాబు, బొండాపల్లి పంచాయితీ నుండి కుర్రాడి చిట్టన్న, నూకరాజు, వెదురుగుప్ప గ్రామం నుండి నాయుడు చిట్టన్న, కొర్ర దశరధి, నాయుడు చిట్టన్న, నాయుడు నారాయణ, దెబంగి బొంజన్న, కొర్ర కొండలరావు, జర్సింగి నారాయణ, జర్సింగి ప్రసాద్ రావు, జర్సింగి రాజేంద్ర, పుర్సకారి గణేష్, పుర్సకారి రాజు, డెంబంగి బాలు రాజు, పుర్సకారి మత్స్యరాజు, వంతల నందు, గిన్నెల కోట పంచాయతీ నుండి గొల్లోరి శ్రీరాములు, కరిదేసి శ్రీనివాసు, పాంగి సన్యాసిరావు, పాంగి రూప్నా, పాంగి రామదాసు, పాంగి ఆసు పాంగి సత్యారావు వంతల నాగేశ్వరరావు, లసంగి చిన్న బాలన్న, గుడితూరి బాలకృష్ణ, అమిడేలు హరి, ఆవిడేలు వినాయక రావు, గడుతూరి వినాయకమ్మ, తెరవాడ, కైకమ్మ, కిల్లో సుమన్, కిల్లో రాము, గడుతూరి సూరమ్మ, తమర్భ బాలరావు, గడుతూరి నారాయణ పడాల్, ఉద్దు శేఖర్, పాంగి ప్రసాద్, గడుతూరి రామ్మూర్తి పడాల్ తదితరులు ఉన్నారు.

## లెట్ రైట్ తవ్వకాలపై గిరిజనుల్లో వ్యతిరేకత

### - గ్రామసభను అడ్డుకుంటామని స్థానికుల వెల్లడి

గూడెంకొత్తవీధి,ఫిబ్రవరి 25(ప్రభాతవార్త



మండలంలోని డోకులూరు లో లెట్ రైట్ తవ్వకాలపై గిరిజనుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డోకులూరు గ్రామంలో లెట్ రైట్ తవ్వకాలకు మైనింగ్ శాఖకు కొందరు దరఖాస్తు చేసుకోగా గత నాలుగు నెలల కిందట ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేశారు. అయితే కొందరు కూటమి నాయకులు ప్రభుత్వానికి ఫిర్యాదు చెయ్యడంతో ఆ గ్రామ సభ వాయిదా వేశారు. అయితే తాజాగా మార్చి 4న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేందుకు అధికారులు ఆదేశించారు.దీంతో స్థానిక గిరిజనుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఈ తవ్వకాల వల్ల తాము నష్టపోతామని భావించి మార్చి 4న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభను లో తమ వ్యతిరేకతను తెలియజేస్తామని పేర్కొంటున్నారు.ఇందుకు సంబంధించి బుధవారం గ్రామంలో గిరిజనులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఇక్కడ తవ్వకాలు చేపట్టడం వల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు.తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు.తమ పోరాటానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మద్దతు తెలిపాలని కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి : ఏఎస్ పి.హేమంత్

చింతూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త.



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని చింతూరు ఏఎస్ పి.హేమంత్ అన్నారు. బుధవారం చింతూరులో స్థానిక బాలికోన్నత పాఠశాలలో పిఈటి, ఫిజికల్ డైరెక్టర్ లకు జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మూడురోజులుగా పిఈ టి పీడీలకు, కబడి, ఫుట్బాల్ బాల్, బ్యాడ్మింటన్, తాడు లాగటం,వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ఏఎస్పి బహుమతి ప్రధానం చేశారు. సందర్భంగా నిర్వాహకులు ఏఎస్‌పిని శాలువా కప్పి,సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో 180 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవంలో చింతూరు ఎస్ఐ రమేష్, డిప్యూటీ డైరెక్టర్ రుక్మానంద్, ఏటిడబ్ల్యూఓ రామ తులసి, శంకర్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, హెచ్ ఎం వెంకటనారాయణ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానితులకు ఆశ్రయం కల్పించవద్దు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం కల్పించ వద్దని రాజవొమ్మంగి సి.ఐ. గౌరీశంకర్ సూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి చైతన్య నగర్‌లో ఉదయం రాజవొమ్మంగి సి.ఐ. గౌరీశంకర్, ఎస్.ఐ. చినబాబు పర్యవేక్షణలో పోలీసులు కాటన్ చర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిలో ఉంటున్నవారి ఆధార్ కార్డులను పరిశీలించారు. మోటార్ వాహనాలు ఎవ్వరి పేరున ఉన్నదో కూడా చూసారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. గౌరీశంకర్, ఎస్.ఐ.చినబాబు, ఏ. ఆర్ ఎస్. ఐ. జి. హేమగిరిరావు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

### చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్



చింతూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

చింతూరు ఐటీడీఏలో బుధవారం నిర్వహిం చిన పిజిఆర్ఎస్‌లో మొత్తం 72 వినతులను చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నౌక్వాల్ స్వీకరించారు. ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలని 18 మంది బాధితులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి దరఖాస్తు చేశారు. అర్ అండ్ అర్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు జారీ చేశారు. భూత గదాలకు సంబంధించి 20 దరఖాస్తులు, ఆర్ వో ఎఫ్ ఆర్ కు సంబంధించి నాలుగు దరఖాస్తులు,ఇతర సమస్యలపై 30 దరఖాస్తులు మొత్తం 72 ధరఖాస్తులను ప్రాజెక్టు అధికారి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో పాటు ఏపీఓ ఐటిడిఏ చింతూరు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 4 మండలాల తాశీల్దారులు, ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీలో అందరివాడు..

## పార్టీలో ఒంటరి వాడు-గ్రామ సమస్యలపై అధినేత కు కలిసే ప్రయత్నంలో టిడిపి సర్పంచ్ పాండ్రంకి



గరివిడి ఫిబ్రవరి,25 ప్రభాత వార్త

ఆయన వైకాపా ప్రభంజనంలో గెలుపొందిన నలుగురు సర్పంచుల్లో ఒక టీడీపీ మద్దతు తో విజయకేతనం ఎగుర వేసిన సర్పంచ్. ఎంపిపి ప్రాతినిధ్యం వహించే ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలో గల కొండ లక్ష్మీ పురం పంచాయతీ లో విజయాన్ని సొంతం చేసుకున్న ఆ పంచాయతీ ప్రధమ పౌరుడు. పంచాయతీలో అందరి వాడు, తెలుగు దేశం పార్టీ లో మాత్రం ఒంటరి వాడు. నిత్యం ప్రజల మధ్యే తిరుగుతూ ప్రజా సేవకుడుగా నిలుస్తుంటారు. డ్వాక్రా మహిళలకి సాయం అందిస్తారు, గ్రామ ప్రజల ఏ బ్యాంకు పని అయిన చిటికెలో నెరవేర్చే నేర్పరి.గ్రామంలో ఉండే వారు బ్యాంక్ పుస్తకాలు ఆయన చేతిలోనే ఉంటాయి. కుల, ఆదాయ తోపాటు ఏ ధ్రువీకరణ పత్రం అయినా చేసేందుకు ఆయా కార్యాలయల్లో కి వెళ్లి చేసే పనిమంతుడు. ప్రతీ ఏటా బడిపిల్లలకు పలకాబలపాలు తో పాటు విద్యాపరికారాలు అందిస్తూ విద్యార్థుల మనసు గెలుచుకొనే సేవకుడు. ఉపాధ్యాయులు మన్ననలను పొందే ఉత్తమ మనస్వి.గ్రామంలో నిరంతరం ప్రజల సేవలోనే తరిస్తారు. చూసేందుకు అమాయక చక్రవర్తి గా కనిపించినా ప్రత్యర్థులను మట్టికరిపించే యోధుడు. ధీరుడు ...అయినా ఆయనకు తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు పట్టించు కోరు, అలాగే మండల టీడీపీ నాయకులు అస్సలు పట్టించుకోరు.. ఈయన వంక కన్నెత్తి చూడరు. ప్రతీ మండల సమావేశానికి హాజరువుతూ ఉంటారు, ఏ ప్రభుత్వ కార్యక్రమం మైనా ముందుంటారు. ప్రతిపక్షం తో ఒంటరి పోరాటానికి నిత్యం సన్నద్ధుడే ఆయనే గరివిడి మండలం కొండ లక్ష్మీపురం గ్రామ టిడిపి మద్దతు సర్పంచ్ పాండ్రంకి కామేశ్వర రావు. గ్రామ సమస్యలు చెప్పుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే ని కలిసినా పని అవడం లేదు.అలాగే అన్ని తానై చూసుకొనే ఎమ్మెల్యే కొడుకుని కలిసినా మా గ్రామ సమస్యలు పరిస్కారం మాట దేవుడెరుగు కనీసం సమస్యలు వినడం లేదని ఆ అధికార పార్టీ సర్పంచ్ పాండ్రంకి ఆవేదన చెందుతూనే ఉన్నారు. మా పంచాయతీ కి మంజూరు అయ్యే యూరియా బస్తాలు కూడా సొసైటీ అధ్యక్షుడు, మండల టిడిపి అధ్యక్షుడు ఇద్దరూ ఒక్కటై నాకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యలు పై ఎమ్మెల్యే కి మొరపెట్టినా, మండల అధ్యక్షుడు తోపాటు ఇతర నాయకులు కి విన్నవించినా తన పట్ల ఏహ్యాబావం, చిన్నచూపు చూస్తూనే ఉన్నారని కామేశ్వరరావు మదన పడుతున్నారు. అమరావతి వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తో నా గోడు విన్నవించుకుంటానని ఆయన పేర్కొంటున్నారు. అయితే అక్కడ అధినేత అపాయింట్ మెంట్ దొరుకుతుందో లేదో అని బాధగా ఉందని, ఈ నెల 28 న చీపురుపల్లి వచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఎలాగైనా కలసి గ్రామ సమస్యలు, చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి నేతలు చేష్టలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని పేర్కొన్నారు. కొందరు భజన పరులకు, ప్రజాబలం లేని వారికి పార్టీ నేతలు అందలం ఎక్కించి పార్టీ బలోపేతం చేసేందుకు నిరంతరం పాటు పడే వారికి పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన చెందుతున్నారు.పార్టీ పట్టించు కోక పోయినా, నేతలు అభిమానించక పోయినా పార్టీకి బద్ధుడు గా ఉండే పాండ్రంకి , తమ గ్రామ సమస్యలు పరిష్కా రానికి చేసే పోరాటం లో విజయీకృతుడవ్వాలని ఆయన వెంట ఉండే ప్రజలు ఆశిస్తూ ఉండగా,.టిడిపి అధినేత పాండ్రంకి వేదన గుర్తించి పార్టీ బలోపేతం చేసే వ్యక్తులకు పార్టీ అండగా ఉంటుందని నిరూపిస్తారని ఆయన అభిమానులు వేచిచూస్తూఉన్నారు.

# గ్రూప్ 2 విజేత మనీష్‌కి పలువురు అభినందనలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఏపీపీఎస్సీ గ్రూపు 2 ఫలితాలలో సత్తాచాటి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీషర్ ఉద్యోగం సాధించిన పతివాడ మనీష్‌ని పలువురు అభినందించారు. మండలంలోని కొండగుంపాం గ్రామం గ్రామస్తులు అభినందించారు. గ్రూప్ 2 విజేత మనీష్ నాయుడుతో పాటు తల్లిదండ్రులు పతివాడ గోవిందరావు, అన్నపూర్ణకి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. మనీష్ నాయుడు ఉన్నతి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. మనీష్‌ని అభినందించిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, లెప్రా సొసైటీ ఫండ్ రైజింగ్ ఆఫీషర్ లెంక రమణ, ఐఆర్‌టి బెల్లాన అప్పలనాయుడు, మీసాల అప్పలనాయుడు, పతివాడ బుజ్జి, లెంక లక్ష్మణరావు, రుంకాన గౌరి శంకర్, చెల్లూరు సుధీర్, పతివాడ లోకేష్, నడిపేన లోకేష్ ఉన్నారు.

# ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి..



## రాష్ట్ర పార్టీ కార్యదర్శి మల్లిక్ నాయుడు..

చీపురుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈనెల 28న చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పరిధిలోని పైల పేట జరగనున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సభను చీపురుపల్లి పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు కోరారు. బుధవారం నాడు సభ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 28న ఉదయం 9 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం వద్ద నుండి ప్రత్యేక హెలికాప్టర్లో 11 గంటల సమయానికి చీపురుపల్లి సభా ప్రాంగణం వద్దకు ముఖ్యమంత్రి చేరుకుంటారని వివరించారు. ఫిలిప్యాడ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్యాలరీలో లబ్ధిదారులు నుండి వినతులు స్వీకరిస్తారని వివరించారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకొని బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. అదేవిధంగా పైలపేట గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ జరుపుతారు అన్నారు. అనంతరం భోజన విరామం తర్వాత ఎలిప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో అవ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో సభా ప్రాంతం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా తిరిగి ఉండవల్లికి చేరుకుంటారని మాలిక్ నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు రాయవలస గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారుల బృందంతో సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరమరణం పొందిన బిఎస్ఎఫ్ జవాను చీకటి జయప్రకాశ్ నారాయణ స్మారక విగ్రహం ఆవిష్కరణ

## సీతారాంపురంలో వీర జవాన్‌కు ఘన నివాళులు అర్పించిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ వీర జవాను చీకటి జయప్రకాష్ నారాయణ స్మారక విగ్రహాన్ని శుక్రవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పిస్తూ ఆవిష్కరించారు. సీతారాంపురం గ్రామానికి చెందిన చీకటి జయప్రకాశ్ నారాయణ 113వ బెటాలియన్ బిఎస్ఎఫ్ జవానుగా పనిచేస్తూ 2009 సంవత్సరంలో బంగ్లాదేశ్, భారత్ సరిహద్దుల్లో జరిగిన వీరోచిత పోరాటంలో అతి చిన్న వయసులోనే వీర మరణం పొందారు. ఈ వీర జవాను జ్ఞాపకార్థంగా సీతారాంపురం గ్రామస్తులు, అతని కుటుంబ సభ్యులైన చీకటి దామోదర్, హైమావతి దంపతులు వీర జవాను జ్ఞాపకార్థం విగ్రహాన్ని సీతారాంపురంలో ఏర్పాటుచేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తూ ఆవిష్కరించారు. దేశం కోసం అతి చిన్న వయసులోనే ధైర్య, సాహసాలు చూపి అసువులు బాసిన వీర జవాన్ శంకరనారాయణ తమ గ్రామానికి చెందిన వాడు కావడం గర్వకారణమని అతనికి జేజేలు పలుకుతూ గ్రామస్తులు జోహార్లు అర్పించారు.

# వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం

దత్తిరాజేరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని టి బూర్జవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు బుధవారం ఉదయం 10 గంటల 11 నిమిషాలకు వేద పండితులు పురోహితులు మంత్రోచ్ఛారణ ద్వారా విగ్రహాలను ప్రతిష్ఠ ఆవిష్కరణ, పూజా కార్యక్రమాలు చేపట్టారు శివలింగం మరియు నందీశ్వరునికి గణపతి పార్వతి దేవి వెంకటేశ్వర స్వామి సుబ్రహ్మణ్యం స్వామికి విగ్రహాలకు వేలాది మంది భక్తుల పూజలు చేసి శివుని ఆశీస్సులు పొందారు ఆలయంలోనికి గోమాతకు పూజలు చేశారు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు టీడీపీపార్టీ.మండల మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ నాయకులు వెంకట రామ స్థానిక టిడిపి నాయకులుబూరగాం నాయుడు ఈశ్వరరావు సుధాకర్ నియోజకవర్గ బిజెపి నాయకుడు దుర్గాప్రసాద్ ముదిదాపు రాము కొండబాబు విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు వీరికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం 10వేలమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపించినారు ప్రజలందరూ సహకారంతోనేతాయం ప్రతిష్ఠ కార్యక్రమం ఆనందంగా జరిగిందని పోలీసులు సహకారం మాకు ఎంతో ఉపయోగ కరమైందని కమిటీ సభ్యులు తెలిపారు.

# అకాలవర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంట పరిశీలన : ఏఓ శిరీషా

సాలూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఈ మధ్య కురిసిన అకాల వర్షం కారణంగా మండలంలో ఉన్న కొత్తవలస, మరిపల్లి, కందుల పదం, కురుకుట్టి, ఖరాసువలస మామిడిపల్లి రైతు సేవకేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఉన్న మొక్కజొన్న పంట నష్టానికి గురికావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శిరీష స్థానిక విలేకరులకు తెలిపారు. ఆమె తెలియజేసిన వివరాలు ప్రకారం పై గ్రామాల్లో సుమారు 45మంది రైతులకు సంబంధించి 60 ఎకరాలు పంట అకాల వర్షానికి దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. అలాగే ఉన్నతాధి కారులకు నివేదిక పంపించడం జరిగిందని స్పష్టం చేశారు.అంతేకాకుండా ఖరసవలస పంచాయతీ పరిధిలో ఉన్న దెబ్బతిన్న పొలాలు పరిశీలించామని ఏఓ శిరీషా తెలియజేసారు.వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హిక్కింవలస పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం నిల్

## బోరుబావి నుంచి మురుగునీరు వస్తున్నా పట్టించుకోని అధికారులు - అధికారులకు తెలియజేసినప్పటికి చర్యలు శూన్యం మధ్యాహ్న భోజన పథకం వంటకు తప్పని ఇబ్బందులు - ఇంటి నుంచి త్రాగునీటిని తెచ్చుకుంటున్న విద్యార్థులు





గరుగుబిల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని హిక్కిం వలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్ప టికీ మం డల అధికారులకు కనీసం చలనం లేకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకముకు సంబంధించి గ్రామం లోని మంచినీటి పథకం నుంచి నీటిని తెచ్చి వంట చేస్తున్నారు. హిక్కింవలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గడిచిన కొద్ది సంవత్సరాల నుంచి త్రాగునీరు నిమిత్తం విద్యార్థులు ఇబ్బందు లకు గురవుతున్న ప్పటికీ విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్న కనీస బాధ్యతను మండల అధి కారులు విస్మరించారు. బోరు బావి ఉన్నప్పటికీ త్రాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం బోరుబావి నుంచి మురుగు నీటితో పాటు కిలుము వాసన వస్తుండడంతో త్రాగునీటిని విద్యార్థులు తమ ఇంటి నుండి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ నేటి వరకు చర్యలు శూన్యమని పేర్కొంటున్నారు. విద్యార్థుల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మండల అధికారులు పట్టించుకోక పోవడం దూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో త్రాగునీటి సమస్యను మండల అధికారులు పరిష్కరించని యెడల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తెలియజేయడం జరుగుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి భద్రతా ఏర్పాట్లపై హోం మంత్రితో సమీక్ష...

చీపురుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఈనెల 28న చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పరిధిలోని పైలపేట గ్రామంలో జరుగుతున్న సభ వేదికకు హాజరు కానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు పైన జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి తో పాటు జిల్లాఉన్నతాధికారులతో రాష్ట్ర హోం శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత బుధవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రత్యేకించి ఎలిప్యాడ్ ఏర్పాట్లు రహదారి పనులు పైన ఆమె కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సభకు ఎంతమంది హాజరవుతున్నట్లు అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు చెప్పిన సమాచారం మేరకు సుమారు 3500 మంది సభ ప్రాంగణానికి చేరుకుంటారని కలెక్టర్ ఆమె వివరించారు. రేపు సాయంత్రం నాటికి ఎలిప్యాడ్ పనులు పూర్తి కావడంతో పాటు చీపురుపల్లి ప్రధాన రహదారి నుండి రావివలస జంక్షన్ కలుపుతూ నూతన రహదారి నిర్మాణం చేపట్టమని రేపు సాయంత్రానికి ఆ పని కూడా పూర్తవుతుందని కలెక్టర్ ఆమెకు వివరించారు. సభా ప్రాంగణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అధికారులకు ప్రజాప్రతినిధులకు భోజన ఏర్పాట్ల పైన కూడా క్షమించు జరిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభ ప్రాంగణానికి చేరుకొని తిరిగి వెళ్లేంతవరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు, జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్ సమగ్ర మహోత్సవ్

## సృజనాత్మకతను పెంపొందిం చడమే ఏటిఎల్ ప్రధాన లక్ష్యం - గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అరసాడ రజనీకుమారి





గరుగుబిల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల, కళాశాలలో సైన్స్ సమగ్ర మహోత్సవ్-2026 కార్యక్రమంలో భాగముగా బుధవారం గురుకుల పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులు పలు ప్రాజెక్ట్ లను తయారు చేసి ప్రదర్శించారు. ఈమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి ఆధ్వర్యంలో గురు కుల పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జి బిషన్ నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల నుండి ప్రాజె క్టులను విద్యార్థులచే తయారు చేయించి ఆన్ లైన్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గరుగుబిల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రజనీకుమారి వెల్లడించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలి కల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞా నాన్ని పెంపొందించుకు నేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ పట్ల అదేవిధంగా సృజనాత్మకతను వెలికి తీసే విధంగా తీర్చిదిద్దడానికి కావలసిన నైపుణ్యాలు మరియు విద్యార్థుల్లో ఆవిష్కరణ, సృజనా త్మకత మరియు వ్యవస్థాపక సంస్కృతిని ప్రోత్సహించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. పాఠ శాల స్థాయి నుంచే విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడం ద్వారా భవిష్యత్తులో మేకింగ్ ఇండియా, డిజిటల్ ఇండియా రంగాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని ప్రిన్సిపాల్ రజనీకుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి లక్ష్మమ్మ, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు మరడాన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలకే కిరీటాలు" కవితకు సంజయ్‌కు ప్రశంసాపత్రం

సాలూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



శ్రీ శ్రీ కళావేదిక నిర్వహించిన ఆన్లైన్ కవిత పోటీలలో నేటి సమాజ పోకడను ఎండగడుతూ" అబద్ధాలకే కిరీటాలు"అను వైవిధ్యమైన అంశంపై సాలూరు పట్టణానికి చెందిన గొల్లపల్లి. సంజేయ్ బాబు రాసిన ఉత్తమ కవిత అని న్యాయ నిర్ణీతలు నిర్ణయించారు. అందులో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక సంస్థ వారు సంజయ్ కు ప్రశంసాపత్రం అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే నిజాలు సమాధి అవుతున్న తీరును ఇంకా అబద్ధాలు రాజ్యమేలుతున్న వైనాన్ని ఆయన కవిత్వంలో కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.దీంతో రెండు రాష్ట్రాలలో అనూహ్య స్పందన రావడంతో సంజయ్ కు ప్రశంసలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా సాహిత్య ప్రియులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గొల్లపల్లి. వరప్రసాద్,కౌంసలర్ సింగారపు. ఈశ్వరరావు,ముగడ.ప్రసాద్, నిమ్మకాయల. విజయ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ గురుకుల బ్యాక్లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న బ్యాక్లాగ్ ఖాళీల భర్తీకి మార్చి 2న నిర్వహించనున్న ప్రవేశ పరీక్షను మార్చి 8వ తేదీకి మార్పు చేసినట్లు నెల్లిమర్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు ఎస్ ఏ 2 పరీక్షలు జరుగుతున్న కారణంగా ప్రవేశపరీక్ష తేదీని మార్పు చేసినట్లు ఆమె వెల్లడించారు. అలాగే అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే మార్చి 1వ తేదీన జరుగుతుందని అభ్యర్థులు ఈ విషయాలను గమనించాలని ప్రిన్సిపాల్ ఉషారాణి స్పష్టం చేశారు. వివరాలకు 9951120330,7382077621 నంబర్లకు సంప్రదించాలని ఆమె సూచించారు.

# నేడు వేపాడ-విశాఖ బస్సు ప్రారంభం

వేపాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వేపాడ మండల కేంద్రం నుండి విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నూతనంగా బస్సు నడుపుతున్నట్టు ఎస్ కోట ఆర్టీసీ డిపో మేనేజర్ కుప్పిలి సుదర్శనరావు విలేకరులకు తెలిపారు. ఉదయం 6 గంటలకు వేపాడలో బయలుదేరి సింగరాయి జంక్షన్, జగ్గయ్యపేట, సోంపురం జంక్షన్ మీదుగా ఎల్ కోట, కొత్తవలస, పెందుర్తి, గోపాలపట్నం, ఎన్ఏడి, రైల్వే జంక్షన్, ద్వారకా నగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు బస్సును నడుపుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రెండు జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకొని ఎస్ కోట డిపో యాజమాన్యానికి సహకరించాలని మేనేజర్ కోరారు.

# కౌలు రైతులంతా జిల్లా మహాసభలకు హాజరవ్వాలి

మక్కువ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



తూరుమామిడి గ్రామంలో కౌలు రైతుల మహాసభలకు కౌలు రైతుల అందరూ రావాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి ఆద్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. రమణమూర్తి మాట్లాడుతూ కౌలు రైతులు అనేక ఇబ్బందులకు ఓర్చి వ్యవసాయం చేస్తున్నారని గతంలో సి సి ఆర్ సి కార్డులు ఇచ్చి రైతు భరోసా ఇచ్చేవారని, ఋణాలు, నష్టపరిహారం ఇచ్చేవారని, ఈ క్రాప్ చేసి ప్రభుత్వ మద్దతు ధరకు పంటలు అమ్ముకొనే వారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కౌలు రైతులకు కార్డులు సక్రమంగా యివ్వడం లేదని అన్నారు. ఎన్ టి ఆర్ రైతు భరోసా, ఋణాలు కానీ, పంట నష్టపరిహారం కానీ ఇవ్వడం లేదని అన్నారు. కౌలు రైతుల పోరాటాలతో సీసీఆర్సి కార్డులు, ఋణాలు, రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అమలు చేయడం లేదని పై సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు కౌలు రైతులు చెయ్యాలని, ఆ పోరాటాలకు కౌలు రైతుల సంఘం మూడవ జిల్లా మహాసభలనువేదికగామార్చాలని పిలుపునిచ్చారు. గత పోరాటాలు గుణపాఠాలు తీసుకోని భవిష్యత్ పోరాటాలకు సిద్దపడడానికి కౌలు రైతులంతా మార్చి 1వ తేదీన పార్వతీ పురం ఎన్ జీ హోమ్ లో జరిగే కౌలు రైతుల 3వ జిల్లా మహాసభలకు కౌలు రైతులంతా పాల్గొనాలని పిలుపు ఇచ్చారు రైతు సంఘం కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి గంగు నాయుడుపాల్గొన్నారు.

విజయనగరం 25 పార్వతీపురం మన్యం వార్త

# తప్పించుకు తిరుగుతున్న చైన్ స్నాచర్ అరెస్ట్



పార్వతీపురం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:

గత కొన్నాళ్ళుగా మోటార్ సైకిల్ పై తిరుగుతూ ఒంటరి, వృద్ధాప్య మహిళలను లక్ష్యంగా చేసుకొని మెడలో బంగారు ఆభరణాలు లాగి ఎవరికి దొరక కుండా బైక్ పై తప్పించుకు తిరుగుతున్న నిందితుడ్ని, సాంకేతిక నైపుణ్యం (సి సి పుటేజ్, సిడిఅర్) ఆధారంతో పార్వతీపురం రూరల్ సర్కిల్ పోలీసులు ,ఎస్బీ, ৯ కోర్ మరియు క్రైమ్ బృందాల సహకారంతో చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద నుండి సుమారు 29 లక్షల విలువ గల 192 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొయ్యపు గిరి రాజశేఖర్(28), ఛిన్న అప్పన్న, కులం రజక, చీకటి వీధి, చాకలి బెల్గాం, పార్వతీపురానికి చెందిన వ్యక్తి ఆన్లైన్ బెట్టింగ్ మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిసై తన సంపాదన తన అవసరాలకు సరిపోక పోవడం వలన మోటార్ సైకిల్ పై తిరుగుతూ చైన్ స్నాచింగ్ దొంగతనాలు వంటి నేరాలకు అలవాటు పడ్డాడని, ఇతను పట్టణంలోనూ అదేవిధంగా చుట్టుపక్కల మండలాలలోని గ్రామాల లోనూ మొత్తంగా (16) బంగారు పూస్తేల తాళ్ళు, నల్లపూసలు దొంగతనం చేశాడని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. నిందితుడు యొక్క సీసీ ఫుటేజ్ ఆధారంగా ఎవరైనా నిందితుని వివరాలు తెలిపితే పదివేల రూపాయలు రివార్డ్ ప్రకటించడం కూడా జరిగిందని అన్నారు. ఈ క్రమంలో సీతానగరం ఎస్.ఐ కి వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది మండలం లోని గుచ్చిమి గ్రామం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు పార్వతిపురం నుండి బొబ్బిలి వైపు వెళుతుండగా పోలీస్ బృందాలు సేకరించిన టెక్నికల్ ఎవిడెన్స్, సెల్ ఫోన్ లొకేషన్స్, ఎవ్జ ఫోటోస్ అన్నీ సరిపోవడంతో నిందితుని గుర్తించడం జరిగింది అని అన్నారు. వెంటనే అతని బ్యాగ్ తనిఖీ చేయగా చోరీ సొత్తు దొరికినదని అవి సీతానగరం పోలీస్ స్టేషన్ జతీ.చీశీ.108/2025 కేసులలో చోరీసొత్తుగా గుర్తించడమైందని ఉన్నారు. అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసినట్లు అంగీకరించడంతో అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ముద్దాయిని గుర్తించి అరెస్టు చేయడంలో సహకరించిన అన్ని శాఖలను ఎస్పీ అభినందించారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, ఏఎస్పీ మనీషా రెడ్డి, ఎస్బీ సిఐ రమణమూర్తి, రూరల్ సిఐ రంగనాధం, సీతానగరం ఎస్సై హేమలత సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామస్థాయిలో రెవెన్యూ క్లినిక్: జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :



జిల్లావ్యాప్తంగా నేటి నుండి గ్రామస్థాయిలో 'రెవెన్యూ క్లినిక్స్' ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో నిర్వహించాలని ప్రకటించారు. ఇకపై ప్రతి గురువారం వీఆర్‌ఓలు ఆయా గ్రామాల్లో రెవిన్యూ క్లినిక్ నిర్వహించి, సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల రెవెన్యూ సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి గురువారం గ్రామ స్థాయిలో 'రెవెన్యూ క్లినిక్స్' నిర్వహించాలని తెలిపారు. వేరే గ్రామాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తే శుక్రవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహించుకోవాలని, ఆ సమాచారాన్ని గ్రామంలో ముందుగా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ భూ సంబంధిత మరియు ఇతర రెవెన్యూ సమస్యల కోసం మండల కేంద్రాలకు లేదా కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, వారి గ్రామంలోనే పరిష్కారం పొందే అవకాశం కల్పించబడాలని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ రెవెన్యూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించుకోవాలని కోరారు. ఏప్రిల్ నుంచి రెవిన్యూ సమస్యలతో ఒక ఫిర్యాదు కూడా అందరాదని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ టైక్వాండో పోటీలకు అవంతీస్ విద్యార్థి ఎంపిక



గరివిడి ఫిబ్రవరి, 25 ప్రభాత వార్త

జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన జె.అభిలాష్ అనే విద్యార్థి ఎంపికయ్యారు. 54 కిలోల విభాగంలో ఈ విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జె ఎన్ టి యు గురజాడ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జె ఎన్ టి యు గురజాడ అంతర్ కళాశాలల యూనివర్సిటీ నిర్వహించిన ఎంపిక లో అభిలాష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఒరిస్సా జలందర్ డి ఏ వి యూనివర్సిటీ లో మార్చి16 నుండి 20 వరకు అఖిల బారత స్థాయిలో జరిగే తైక్వాండో పోటీల్లో అభిలాష్ పాల్గొనున్నారు. తమ కళాశాల విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు,వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు సి హెచ్ శంకర్రావు, టివి సోంబాబులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాగ మాధవి కృషి : ఏఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



నెల్లిమర్ల జ్యూట్ మిల్లు కార్మికుల దయనీయ పరిస్థితిని, ఆర్థికపరమైన బకాయిల గురించి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అసెంబ్లీలో గళమెత్తి కార్మిక వర్గానికి భరోసాగా నిలిచారని జనసేన పార్టీ నాయకుడు, పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.ఎం నాయుడు అన్నారు. నెల్లిమర్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మికులు దశాబ్దాల కాలంగా ఆర్థిక చెల్లింపులు జరగక తీవ్ర ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారని వారి పరిస్థితిని గత పాలకుల్లో ఏ ఒక్కరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు లేవని నాయుడు స్పష్టం చేశారు. ఇన్నాళ్లకు కార్మికుల పక్షాన నిలిచిన ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘనత సాధించారని అన్నారు. కార్మిక వర్గం తరపున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నానని నాయుడు చెప్పారు. అసెంబ్లీలో కార్మికుల దీన పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే నాగ మాధవి కృషి సత్ఫలితం సాధించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన ఆర్థిక చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ కార్మిక సంఘం నాయకులతో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని త్వరలోనే కార్మికులకు మంచి జరుగుతుందని నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.




# సిహెచ్‌డబ్ల్యుల సమస్యలు పరిష్కరించాలి

మక్కువ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న 2361 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్య లను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. మక్కువ పీహెచ్సీ వైద్యాధి కారి డా.శివాజీ నాయుడుకి యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది. రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఆశ వర్కర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వేతనాల్లో తేడా ఉందని దీనివలన చాలీచాలని జీతాలతోనే కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇస్తున్న 4000 రూపాయల జీతం కూడా విధిగా అధికారులు ఇవ్వడం లేదని తెలిపారు.180 రోజులు వేతనంతో కూడిన మేటర్నిటీ ఇవ్వాలని,సిహెచ్ డబ్ల్యూఎల్ గౌరవ వేతనం డైరెక్టరేట్ నుండే నేరుగా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కానీ ఎడల మార్చి 5వ తేదీన చలో విజయవాడకు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లంతా హాజరవుతామని తెలియజేశారు.

# అకాల వర్షం ఈదురు గాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న

దత్తిరాజేరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని పోరలి సరైయ్యవలస గడసాం దత్తి భూపాలరాజపురం మరడాశీ గ్రామాల్లో అకాల వర్షశీ మరియు ఈదురుగాలులకు మొక్కజొన్న పంట సుమారు 4శీ. 50 ఎకరాల్లో నేలకొరిగినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు బుధవారం సాయంకాలం కురిసిన వర్షానికి గాలులకు మొక్కజొన్న నేల మట్టం .కావడంతో రైతుల ఆందోళన చెందారు చేతికి త్వరలోఅందాల్సినమొక్కజొన్న పంట నేల పాలవడంతో రైతుల గగ్గోలు పెడుతున్నారు రైతులు మొక్కజొన్న పంటలకు పెట్టుబడి డబ్బులు వస్తాయో రావా అని ఆందోళన చెందుతున్నారు వ్యవసాయఅధికారులు స్పందించి మొక్కజొన్న పంటకు నష్ట పరిహారం వచ్చేలా రైతులను ఆదుకోవాలని కోరారు.

# ప్రతిష్టాత్మక అవార్డును సొంతం



సాధారణంగా అంతరిక్ష పరిశోధనలకు పంపిన రోవర్లను శాస్త్రవేత్తలు భూమి నుంచే నియంత్రిస్తుంటారు. కానీ ఐదేళ్ల క్రితం నాసా మార్స్ పైకి పంపిన 'పర్సెవరెన్స్' రోవర్ అంతరిక్ష చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం లిఖించింది. కృత్రిమ మేధను ఉపయోగించి తయారుచేసిన ఈ రోవర్.. ఈ సాంకేతికతను ఉపయోగించుకొని స్వతంత్రంగా వినియోగించుకొని ఇటీవల నాసా అధికారిక ప్రకటన చేసింది. భారత సంతతికి చెందిన అంతరిక్ష రోబోటిక్స్ నిపుణురాలు వందనా వర్మ ఇందులో కీలక పాత్ర పోషించారు. ఈ మార్స్ మిషన్ రోబోటిక్ ఆపరేషన్స్ చీఫ్ ఇంజినీర్ గా ఆమె వ్యవహరించారు. ఈ ముందడుగు భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష యాత్రలను అధునాతనంగా తీర్చిదిద్దడంలో సమర్థంగా ఉపయోగపడుతుందంటూ నాసా ఇటీవలే వందనాన్ని పరోక్షంగా ప్రశంసించింది.

ఆ రోవర్లకు... లేడీ బాస్! 2021లో నాసా అంగారక గ్రహం పైకి పర్సవరెన్స్ రోవర్ను ప్రయోగించిన సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ ప్రయోగంలో కృత్రిమ మేధ సాంకేతికతను వాడారు. అయితే ఈ రోవర్ దీన్ని అంతరిక్ష చరిత్రలోనే ఓ మైలురాయిగా అభివర్ణించింది. ఇందులో కీలక పాత్ర పోషించిన అంతరిక్ష శాస్త్రవేత్త వందన కృషిని కొనియాడింది. మార్స్ మిషన్ రోబోటిక్ ఆపరేషన్స్కు ఆమె చీఫ్ ఇంజినీర్‌గా వ్యవహరించారు. వివిధ రోవర్ మిషన్ల రోబోటిక్ కార్యకలాపాల్లో పాత్ర పోషించిన వందన.. రోవర్లను మరింత తెలివైన, స్వతంత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమంటున్నారు. ఏఐ సాంకేతికత రోవర్ ఆపరేటర్లకు పనిభారాన్ని తగ్గిస్తుంది. అలాగే ఎక్కువ దూరం ప్రయాణించే రోవర్ డ్రైవ్‌లకు ఈ టెక్నాలజీ మరింత ఉపయుక్తం. ఇక వేగవంతమైన అన్వేషణ, విలువైన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. అందుకే దీన్ని ఉపయోగించి రోవర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా..అంటున్నారు. వందన.

**తండ్రి స్ఫూర్తితో..!** వందన తండ్రి భారత వాయు సేనలో పనిచేశారు. ఆయన స్ఫూర్తితోనే అంతరిక్షంపై మక్కువ పెంచుకున్నారామె. ఈ లక్ష్యంతోనే తన చదువు కొనసాగించింది. చండీగఢ్లోని పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన వందన.. పైచదువుల కోసం యూఎస్ వెళ్లారు. కార్నగీ మెలన్ యూనివర్సిటీలో రోబోటిక్స్ రీసెర్చ్ చేశారు. ఆపై అక్కడే ఇదే డిగ్రీ మాస్టర్స్ డిగ్రీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 2007లో నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలో చేరారు. ముందుగా మార్స్ రోవర్ ఆపరేషన్స్ బృందంలో భాగమైన వందన వివిధ రోవర్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం మార్స్ మిషన్ రోబోటిక్స్ ఆపరేషన్స్ చీఫ్ ఇంజినీర్ గా ఉన్నారు. నేను చేసే ఈ ఉద్యోగం ప్రపంచంలోనే అత్యంత గొప్పది.. ప్రశాంతమైనది అని నేను ఎప్పుడూ అనుకుంటా.. అంటూ తన కెరీర్ నిబద్ధతను, అంకితభావాన్ని ప్రదర్శించే వందన.. తన సేవకు గుర్తింపుగా నాసా నుంచి పలు ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకుంది. పలు స్పేస్ డాక్యుమెంటరీలోనూ మెరిశారు. □

# శాపాలు కావు, ఒత్తిడి లక్షణాలు

వ్యధ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న** : మా కుటుంబాన్ని ఏవో శాపాలు వెంటాడుతున్నాయి. లేదా ఎవరైనా గిట్టని వారు చెరుపు చేసి ఉంటారు అనిపిస్తోంది. మంచి భర్త, ఇద్దరు పిల్లలు, జీతం ఉన్నా గత కొన్ని నెలలుగా మనశ్శాంతి కరువయ్యింది. బాధ, భయం, దుఃఖం వెంటాడుతోంది. ఏడాది క్రితం మా అత్త చనిపోయారు. ఆదితట్టుకోలేక మా మామ స్ట్రోక్‌కు గురయ్యారు. ఆయన వైద్యానికి చాలా ఖర్చు అయ్యింది. దీనితో పాటు గుడులు గోపురాలు తిరగడానికి, మొక్కులు చెల్లించడానికి లక్షలు ఖర్చు చేసాము. దీనితో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీని వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందన్న ఆందోళన ప్రారంభం అయ్యింది. మానసిక ఒత్తిడి పెరిగింది.మాకే ఎందుకు ఇలా జరుగుతున్నదో అర్థం కాలేదు. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి. ఈ ఆలోచనల నుంచి బయట పడటానికి రోజుకు 15 గంటలు పని చేస్తున్నాను. నా వయస్సు 45 ఏళ్ళు. నేను నా భర్త ఇద్దరం పెద్ద సంస్థలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాము. నా సమస్యలు తీరడానికి సరైన మార్గం చెప్పండి.

- ఒక సోదరి హైదరాబాద్



**జవాబు :** మీరు తెలిపిన విషయాలను జాగ్రత్తగా చదివిన తర్వాత ఒక విషయం ముందుగా చెప్పాలి అనిపిస్తోంది మీరు బలహీనులు కాదు. మీరు చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా ఉన్నారు. నిపుణుల సహాయం తీసుకుంటే మీ సమస్య త్వరలో తగ్గిపోతుంది. మీరు బాధ, భయం, ఆందోళన, బాధ్యతల ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మీ భావోద్వేగ స్థితిని గమనిస్తే, మీరు అనుభవిస్తున్నది సాధారణమైన ప్రతిస్పందన మాత్రమే. అత్త మరణం, వెంటనే మామగారికి స్ట్రోక్ రావడం, ఆర్థిక భయం, బాధ్యతలు వల్ల మనసుపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో 'ఏదో చెడు జరుగుతుందేమో' అనే భావన రావడం కూడా ఆందోళనలో సాధారణ లక్షణం. ఇది నిజం కాదని తెలుసుకున్నా, మెదడు ప్రతికూల పరిస్థితులను గురించి ఊహించడం మొదలుపెడుతుంది.రోజుకు చాలా గంటలు పని చేయడం మీ ఆలోచనల నుంచి తప్పించుకోవడానికి మెదడు తీసుకునే ఒక తాత్కాలిక మార్గం. ఇది కొంతసేపు ఉపశమనం ఇస్తుంది కానీ దీర్ఘకాలంలో ఆందోళనను పెంచుతుంది. అలాగే అనారోగ్యంతో ఉన్నవారిని చూసుకోవడం వల్ల వచ్చే భావోద్వేగ అలసట, అపరాధ భావం మీ మాటల్లో కనిపిస్తున్నాయి. ఎక్కువగా ఏడవడం, ప్రతికూల ఆలోచనలు భవిష్యత్తుపై భయం ఆందోళన లేదా డిప్రెషన్ ప్రారంభ సంకేతాలు కావచ్చు.ఇది చికిత్స చేయగలిగే పరిస్థితి.కొన్ని చిన్న చర్యలు ఉపశమనం ఇస్తాయి. భయ పెట్టే ఆలోచన వచ్చినప్పుడు"ఇది నిజమేనా? దానికి ఆధారం ఏమిటి?" అని మీరే మీను ప్రశ్నించుకోండి.సానుకూలంగా ఆలోచించడం ప్రారంభించండి. పని గంటలను తగ్గించి విశ్రాంతి, నడక, వ్యాయామం, ధ్యానం, నలుగురితో మాట్లాడటం వంటి వాటికి సమయాన్ని కేటాయించండి. అవసరం అయితే మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది. □

# గృహమే సాయి మందిరం !



శ్రీ ప్రహ్లాద్ హుల్యాల్కర్ గారి తాత గారు, తండ్రి గారు కూడా సాయి భక్తులే. ఒకనాడు వారింటికి షిరిడీ యాత్రచేసి ప్రసాదమును ఇచ్చుటకు ఒక స్నేహితుడు వచ్చినాడు. ప్రహ్లాద్ గారి భార్య అతనితో 'షిరిడీ నుండి సాయిబాబాను మా ఇంటికి ఎందుకు తీసుకురాలేదు? అని నవ్వుతూ అడిగింది. ఆ స్నేహితుడు కూడా నవ్వుతూ 'మార్గ మధ్యములో ఉన్నారు' అని చెప్పాడు. ఇది జరిగిన ఒకటి రెండు రోజులయినది. ఒకనాటి రాత్రి ప్రహ్లాద్ గారి భార్యకు స్వప్నంలో 'నీ భర్త సోదరుడు వచ్చుచున్నాడు, నీవు వెంటనే ఒక రొట్టె పెట్టి దృష్టి దోషము తొలగించు అను స్వరము వినబడినది. ఆమె అట్టే చేసినది. ఇంకా కాషాయ వస్త్రములు ధరించిన సాయిబాబా వారి గృహములో ప్రవేశించాడు. స్వప్నము ముగిసినది. అది జూన్ 22వ తారీకు (1977). మధ్యాహ్నం అందరూ నిద్రిస్తున్నారు. ఇంతలో ఎవరో తలుపు తట్టినట్టయినది. అందరూ నిద్ర లేచినారు. తలుపు తెరవగా ఇంటి ముదు రెండు కార్లు ఆగి ఉన్నాయి. సుమారు 25 మంది వచ్చారు. వారిలో ఒకరు మిమ్మలను చూచుటకు వచ్చా ము. అన్నాడు. వారినందరిని గృహము లోపలకు ఆహ్వానించి కూరునచండబెట్టారు. ఆబాజీ పన్సీకర్ అనే వ్యక్తి ప్రహ్లాద్‌తో 'మాస్టరనఈట! ఈ సాయిబాబా విగ్రహమును మందిరములో ప్రతిష్టించవలెనని తెచ్చితిమి. ఇంకను మందిరములో ఏర్పాట్లు పూర్తి కాలేదు. నేటి నుండి రెండవ రోజున మంచి మూహూర్తమున్నది. కనుక ఈ ఒక్క రాత్రికి ఈ విగ్రహమును మీ ఇంట్లో ఉంచాలనే తలంపుతో తెచ్చినాము అన్నాడు. అందుకు ప్రహ్లాద్ సంతోషముతో అంగీకరించాడు. సాయినాథుని విగ్రహాన్ని అక్కడ ఉంచి వెళ్లిపోయారు వచ్చినవారు. ఆ కుటుంబంలోని పిల్లలు ఆ విగ్రహాన్ని అక్కడ ఉంచి వెళ్లి పోయారు వచ్చినవారు. ఆ కుటుం బంలోని పిల్లలు ఆ విగ్రహాన్ని చూస్తూ 'బాబా నీవు మావాడివైతే మా ఇల్లు విడిచిపెట్టి వెళ్ళవు అన్నారు. మందిరములో అనేక అడ్డంకులు కలుగుతున్నాయి. ఈలోగా ఎందరో ప్రహ్లాద్ గారి ఇంటికి వచ్చి సాయిని దర్శించసాగారు. అందరూ కలిసి అబాపాన్సీకర్‌ను కోరగా సాయి విగ్రమను ప్రహ్లాద గారి ఇంట్లోనే ఉంచుటకు అంగీక"రించెను. ప్రహ్లాద్‌గారి భార్య, పిల్లలు కోరినట్టు సాయి బాబా, ప్రహ్లాద్ గారింటికి వచ్చాడు.

**- యం.పి.సాయినాథ్**

# చింతచిగురు తియ్యపచ్చడి

**కావలసిన పదార్థాలు:** చిలగడ దుంపలు: పావుకిలో
చింతచిగురు: అరకప్పు పచ్చిమిరపకాయలు: నాలుగు
ఆవాలు: అరటీస్పూను మెంతులు: పావుస్పూను పచ్చిశనగపప్పు, మినప్పప్పు: స్పూను
చొప్పున ఎండుమిరపకాయలు: నాలుగైదు
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ఇంగువ: కొద్దిగా
కొత్తిమీర: నాలుగు రెబ్బలుపసుపు: చిటికెడు
ఉప్పు: తగినంత



చింత చిగురు తియ్యపచ్చడి తయారీ విధానం : ముందుగా బాణల్లో కొద్దిగా నూనె వేసి కాగాక పచ్చి శనగపప్పు, మినప్పప్పు వేయాలి. బంగారు రంగులోకి మళ్లుతుండగా...ఆవాలు, మెంతులు కూడా జోడించి చిటపటలాడనివ్వాలి. ఇంతలో ఎండుమిరపకాయల్ని మధ్యకు విరిచి పోపులో వేయాలి. అవి కూడా ఎర్రబడి తేలుతుంటే చిటికెడు ఇంగువను చటుక్కున వేశామంటే ఘుమఘుమలాడే సువాసన వస్తుంది. అప్పుడు పొయ్యి ఆపేసి ఆ మిశ్రమాన్ని ప్లేట్లోకి తీసుకొని ఆరబెట్టుకోవాలి.ఇంతలో చిలగడ దుంపల్ని శుభ్రంగా చెక్కుదీసి తురుముకోవాలి. చింతచిగురుని కూడా కడిగి ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్‌లోకి ఇందాక వేయించి పెట్టుకున్న పోపు మిశ్రమాన్ని తీసుకొని కచ్చాపచ్చాగా పొడి పట్టాలి. ఇప్పుడే పసుపుతో పాటు, పచ్చడికి సరిపడా ఉప్పు వేయడం మర్చిపోకూడదు. ఇప్పుడు బాణల్లో నూనెవేసి చిలగడ దుంపల తురుము, చింతచిగురు వేయించుకోవాలి. వాటిని కూడా మిక్సీలో ఉన్న మిశ్రమానికి జోడించి వేసి మరీ మెత్తగా కాకుండా ఓ పట్టు పట్టి ఆపేసి చివర్లో పచ్చిమిరపకాయల పోపు పెట్టి, కొత్తి మీర చల్లుకుంటే.. ఇక మనం పట్టు పట్టడమే తరువాయి! □

# ఇంట్లోనే హెర్బల్ బ్లీచ్.. ఇలా !

**ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్ల వైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక చేసుకుంటే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**

చర్మం బాగు కావాల్సినవి ..
పుల్లటి పెరుగు పావుకప్పు ఆరోగ్యమస్తు ..
పసుపు పావు టీస్పూన్ కూర్చొని నిలో చందనం
పౌడర్ పావు టీస్పూన్ అదే మూలం..
నిమ్మరసం ఒక టీస్పూన్, తేనె 2 టీస్పూన్లు,
నిమ్మ తొక్కల పొడి పావు టీస్పూన్ పాపం...
నారింజ తొక్కల పొడి పావు టీస్పూన్ బ్లీచ్ వేసుకునే విధానం.. పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని చేసుకొని, పొడిగా తుడుచుకొని.. ఆపై ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల పాటు నెమ్మదిగా, మృదువుగా మర్దన చేయాలి. ఇలా వారానికి ఒకసారి వేసుకోవచ్చు. అయితే సున్నిత చర్మతత్వం ఉన్న వారు ఈ బ్లీచ్ వాడే విషయంలో సొంత నిర్ణయం తీసుకోవడం కాకుండా.. ముందుగా ఓసారి సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. □




# తెర

## 'ఆయా షేర్' సాంగ్ రిలీజ్



కల్ట్ హిట్ దసరా తర్వాత నేచురల్ స్టార్ నాని, విజనరీ మేకర్ శ్రీకాంత్ ఓదెల బిగ్ కాన్వాస్‌పై బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ కోసం రెండవసారి కలిశారు. SLV సినిమాస్ ఆధ్వర్యంలో సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని ప్రపంచ స్థాయి స్థాయిలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ ప్రోమో వైరల్ అయ్యింది, అంచనాలను భారీగా పెంచింది. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం 'షేర్" రాకను సూచిస్తూ ఆకలి, ఆధిపత్యం, టెర్రిటోరియల్ పవర్‌తో నిండిన అంథమ్‌లా వినిపిస్తుంది. నాని ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ పాటలో హైలెట్ గా నిలిచింది. జడలతో కూడిన హెయిర్ స్టైల్, గడ్డం, రెడ్ బ్లేజర్‌తో రగ్గడ్ లుక్‌లో ఆయన వారియర్, ఐకాన్‌లా కనిపిస్తున్నారు. నాయకుడిగా ఆయన స్వాగ్ అదిరిపోయింది. సుధన్ మాస్టర్ కొరియోగ్రఫీ ఈ పాటకు మరింత మ్యాడ్ ఎనర్జీని జోడించింది. నాని డాన్స్ అదిరిపోయింది. హుక్ స్టెప్ నుంచి ఫ్లోర్ మూవ్స్ వరకు అన్నీ వైరల్ అవుతున్నాయి. బిర్యానీ హాండీలతో వచ్చే ఎంట్రీ నుంచి చివర్లో సింహాసనంపై కూర్చునే ఎగ్జిట్ వరకు ప్రతి ఫ్రేమ్ లో ఆయన ప్రెజెన్స్ నెక్స్ట్ లెవల్‌లో వుంది.శ్రీకాంత్ ఓదెల ఇక్కడ సృష్టించిన విజువల్ యూనివర్స్ అద్భుతంగా, రఫ్‌గా కనిపిస్తున్నాయి. భారీ స్థాయి, ఇంటిమేట్ ఎమోషన్స్ రెండింటినీ కలిపిన ఈ వరల్డ్, ఈ జానర్‌లో ఇప్పటివరకుఎన్నడూ చూడదని అద్భుతంగా కనిపిస్తోంది. అనిరుధ్ రవిచందర్ ఆల్బమ్‌ను వైరల్ బ్యాంగర్‌తో ప్రారంభించగా, మిగతా పాటలపై అంచనాలు ఇప్పుడు నెక్స్ట్ లెవల్ కి చేరాయి.ఈ చిత్రంలో మోహన్‌బాబు, బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయాల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు

## 'భోగి' షాకింగ్ మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్



'భోగి' షాకింగ్ మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్ రిలీజ్, 2026 ఆగస్టు 28న థియేట్రికల్ రిలీజ్ చార్మింగ్ స్టార్ శర్వా తొలిసారిగా యాక్షన్ మావెరిక్ సంపత్ నందితో కలిసి భారీ పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా భోగి సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ ృ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం శర్వా కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక మైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోంది. ఈరోజు మేకర్స్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫస్ట్ లుక్‌లో శర్వా ఇప్పటివరకు కనిపించని రగ్గడ్, ఫెరోషస్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రగ్గడ్ గడ్డం, మీసం, కర్లింగ్ జుట్టుతో రా రఫ్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. భారీ మాచెట్‌లాంటి ఆయుధం వెనుక కూర్చుని ఉన్న శర్వా లుక్, సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తుంది. ఎంబర్స్, స్పార్క్స్‌తో నిండిన డార్క్ బ్యాక్‌డ్రాప్ సినిమాకి A Blood Fest ట్యాగ్‌లైన్ పర్ఫెక్ట్ యాప్ట్.ఈ సినిమాకోసం శర్వా పూర్తిగా ట్రాన్స్‌ఫార్మేషన్ అయ్యారు. ఇది ఆయనలోని కొత్త కోణాన్ని చూపించే కంప్లీట్ రీ ఇన్వెన్షన్. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వా"బీస్ట్ మోడ్‌లోకి అడుగుపెడుతున్నారని స్పష్టమవుతోంది.డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ సెట్‌పై ముఖ్యమైన యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌లను డిజైన్ చేశారు.ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది

## 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మార్చి 6న విడుదల



ప్రముఖ నటుడు శివాజీ నిర్మాతగా, హీరోగా శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. ఇంతకు ముందు శివాజీ గారితో పలు హిట్ చిత్రాల్లో నటించి హిట్ జోడిగా ఖ్యాతి పొం దిన శివాజీ, లయలు ఈ సినిమాలో మరోసారి జోడిగా కనిపిస్తున్నారు. శివాజీ, ప్రముఖ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ ఈటీవీ విన్‌లు కలిసి నిర్మించిన ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటిలు తమ సంస్థల ద్వారా మార్చి 6న థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాహీరో, నిర్మాత శివాజీ మాట్లాడుతూ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.మార్చి 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లో రిలీజ్ కానుంది. లక్కీ కాంబినేషన్ ఈటీవీ విన్, బన్నీవాస్, వంశీ నందిపాటి ఆధ్వర్యంలో ఈ సినిమా విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాను మొదటగా థియేటర్ కోసమే ప్రారంభించాం. .ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ ఖిఖి ఈ సినిమాలో శివాజీ, లయ గారు చాలా గ్యాప్ తరువాత కలిసి నటించడం హ్యాపీగా ఉంది. కథానాయిక లయ మాట్లాడుతూ ఓటీటీలో వస్తుంది ఈ సినిమా అనగానే ఒక హ్యాపీనెస్‌తో పాటు ఎక్కడో ఒక అసంతృప్తి ఉండేది. చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే థియేటర్ అనే అలవాటు.. బన్నీవాస్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదల చేయడానికి కారణం దర్శకుడు అనిల్ రావిపూడి గారు. ఈ సినిమాను చూసిన ఆయన ఇది పక్కా థియేట్రికల్ సినిమా, థియేటర్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ శివాజీ, లయది హిట్ కాంబినేషన్ మరోసారి ఈ జంట ఈసినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ జంట అప్పుడు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఇలాగే ఉన్నారు. లయ నా అభిమాన నటి. నా అభిమాన నటి సినిమాతో అసోసియేట్ అవ్వడం ఆనందంగా ఉంది.


## ప్రపంచ శాంతి కోసం 'కింగ్ బుద్ధ'



ప్రపంచ శాంతి కోసం థాయ్‌లాండ్ కి చెందిన 60 మంది బౌద్ధ బిక్షువులు(మాంక్స్) 22 నుంచి కర్ణాటక రాష్ట్రం స్వర్ణభూమి నుండి తెలంగాణ రాష్ట్రం నాగార్జున సాగర్ బుద్ధభూమి వరకు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ నుంచి తుర్కయాంజిల్ వరకు 17 కిలోమీటర్ల పాదయాత్రలో కింగ్ బుద్ధ హాలీవుడ్ డైరెక్టర్ సత్యారెడ్డి మరియు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం కింగ్ బుద్ధ చిత్రాన్ని హాలీవుడ్ లో నిర్మిస్తున్న డైరెక్టర్ సత్యారెడ్డి మెడలో గౌతమ బుద్ధుడి లాకెట్‌ను ధరింప"జేసిన సీనియర్ మాంక్స్ కింగ్ బుద్ధ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఘనవిజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సత్యారెడ్డి మాట్లాడుతూ... "అమెరికాలో ప్రారంభించిన కింగ్ బుద్ధ (We Want World Peace)' హాలీవుడ్ చిత్రాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్నాము. ఇప్పటివరకు 10 దేశాల్లో షూటింగ్ పూర్తయ్యిందని, ఇంకా 15 బౌద్ధ దేశాల్లో చిత్రీకరణ జరపాల్సి ఉంది. ఈ చిత్రంలో హాలీవుడ్, బాలీవుడ్, సౌత్ ఇండియా ప్రముఖ నటులు నటిస్తున్నారు. ప్రపంచంలోని 100కి పైగా భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనే లక్ష్యం" అన్నారు. సత్యారెడ్డి మాట్లాడుతూ గత తన 'ఉక్కు సత్యాగ్రహం" శతదినోత్సవ చిత్రంలో విప్లవకవి గద్దర్ గారు తనకి బౌద్ధిజం నేర్పించారని,అందుకే ఆ సినిమాలో బుద్ధుని సీన్లు పెట్టమని చెప్పారు.

## 'హైకూ' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్

విజన్ సినిమా హౌస్ బ్యానర్ మీద డాక్టర్ డి. అరుళ నందు, మాథ్యూ అరుళనందు నిర్మిస్తున్న చిత్రం"హైక్యూ. ఈ సినిమాలో ఏగన్, శ్రీదేవి, అడ్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ మూవీకి యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్నారు. జో ఫేమ్ హరిహరణ్ రామ్ అడిషనల్ స్క్రీన్ ప్లేని అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మొదటి షెడ్యూల్ సక్సెస్ ఫుల్‌గా పూర్తయింది. ఈ మేరకు చిత్రయూనిట్ ఆనందంతో ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.ఈ ఫస్ట్ షెడ్యూల్‌లో ఏగన్, శ్రీదేవి, అడ్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ మీద కీలక సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ సజావుగా, సమయానికి ముగిసిందని టీం చెబుతోంది. ఈ కమిట్మెంట్‌ను చూస్తుంటే.. ఈ మూవీ జర్నీపై మరింత నమ్మకం ఏర్పడిందని, ఎంతో ఆశాజనంగా అనిపిస్తోందని మేకర్స్ తెలిపారు.మొదటి షెడ్యూల్‌లోని ఫుటేజ్‌తో సంతృప్తికరంగా ఉన్నామని టీం చెబుతోంది. ముఖ్యంగా సినిమాటోగ్రాఫర్ ప్రియేష్ గురుస్వామి అందించిన మ్యాజికల్ విజువల్స్ అందరినీ ఆకట్టుకున్నాయట. క్వాలిటీ మేకింగ్, టీం ఎఫెర్ట్స్ పట్ల నిర్మాతలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇక రెండో షెడ్యూల్‌ను త్వరలో చెన్నైలో ప్రారంభించనున్నారు. చెన్నైలోని పరిసర ప్రాంతాల్లో కథలోని కీలకమైన భాగాలను చిత్రీకరిస్తామని తెలిపారు. "హైక్యూ సెప్టెంబర్ 2026లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



## మార్చి 13న రాబోతోన్న 'బ్యాండ్ మేళం'

కోర్ట్ ఫేమ్ హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ రూపొందించిన చిత్రం'బ్యాండ్ మేళం' సతీష్ జవ్వాజీ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. శివాజీ మాట్లాడుతూ.. .. 'బ్యాండ్ మేళం' మంచి లవ్ స్టోరితో తెరకెక్కింది. ఇందులో కూడా నన్ను ఓ పాత్ర చేయమని అడిగారు. కానీ రొటీన్ అవుతుందని వద్దని చెప్పాను. శ్రీదేవీ చాలా మంచి నటి. రోషన్ మంచి టాలెంట్ ఉన్న యాక్టర్. భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్తాడు. 'బ్యాండ్ మేళం'తో వీరంతా మరోస్థాయికి వెళ్లబోతోన్నారు. మన్ మాట్లాడుతూ.. .. కోన గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. 'దూకుడు'తో నా కెరీర్ ఇంకా కొనసాగుతూనే వెళ్తోంది. కోన గారి చేతికి గోల్డ్ ఉండటం కాదు.. ఆయన హ్యాండే.. గోల్డెన్ హ్యాండ్. 'బ్యాండ్ మేళం' కోసం నేను ఈ రోజు ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. కోన వెంకట్ మాట్లాడుతూ.. .. గుండెలోంచి వచ్చే ప్రేమ కథకు ఎలాంటి ఆదరణ దక్కుతుందని"నిన్ను కోర్టు"తో తెలిసింది. ఈ నిన్ను కోర్టు వల్లే ఇప్పుడు"బ్యాండ్ మేళం నిర్మించాను. నాని ఫిల్మోగ్రఫీలో"నిన్ను కోర్టు ఓ మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచింది. శివ నిర్వాణ ఈ కథను గుండెతో చెప్పాడు. నాకు సతీష్ ఈ కథను చెప్పినప్పుడు కూడా అదే ఫీలింగ్ కలిగింది. ఈ కథలోని సంఘర్షణ చాలా కొత్తగా ఉంటుంది. క్లైమాక్స్ అందరినీ కట్టి పడేస్తుంది. నందినీ రెడ్డి మాట్లాడుతూ.. ..'బ్యాండ్ మేళం'టీజర్ నచ్చింది. డైరెక్టర్ ఈ రోజు కాకుండా సినిమా రిలీజ్ రోజు, సక్సెస్ రోజు మాట్లాడతారని అనిపిస్తోంది.



## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన కొల్ల అప్పలనాయుడు



సంతకవిటి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కీర్తిశేషులు గొర్లె నారన్నాయుడు మరియు గొర్లె సరస్వతమ్మ నాయరాలు ఆశీస్సులతో వారి మనుమడు, మనవరాలు ఆధ్వర్యంలో బిల్లాణి గ్రామంలో రిషి ఆర్థోక్లినిక్ ఎముకలు, కీళ్ళు, వెన్నెముక వైద్య నిపుణులు రిషికుమార్ మరియు ప్రముఖ స్త్రీ సమస్యల వైద్య నిపుణురాలు తరుపున సాయి శృతి మందిరం, గొర్లె వారి కుటుంబ సభ్యులు బిల్లాణి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు. ప్రారంభించారు. టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల పీఏసీఎస్ చైర్మన్ చెలికాని మహేష్ బాబు, బిల్లాణి సర్పంచ్ పాలవలస శంకరరావు, కొరికాన సింహాచలం, గొర్లె జనార్ధనరావు, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల కొరకు ఉచిత వైద్య శిబిరం




కంచిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, సంరక్షణ నియమావళి-2011 మేరకు శ్రీకాకుళం జిల్లా 'విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆదేశాలు మేరకు బుధవారం 'సీతయ్య ఫౌండేషన్' వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులకు మరియు నిరుపేదలు మొత్తం 120 మందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య సేవలు అందిపుచ్చుకుంటూ మరియు సోంపేట ఆరోగ్యవరం వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

## ఆయిల్ పామ్ తోటల క్షేత్రస్థాయి పరిశీలన



మెళియాపుట్టి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త పాతపట్నం నియోజకవర్గ పరిధిలో మెళియాపుట్టి, హిరమండలం, సారవకోట, కొత్తూరు, జలుమూరు రైతులకు ఉద్యాన శాఖ, శ్రీనివాస ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై అవగాహన కల్పించినట్లు ఉద్యాన శాఖ అధికారి మంగమ్మ, ప్రియాంక, ఆయిల్ ఫామ్ జనరల్ మేనేజర్ వీరబాబు తెలిపారు. పాతపట్నం నుంచి 60 మంది రైతులను తీసుకువెళ్లడం జరిగిందని, ప్రస్తుతం పంట పండిస్తున్న రైతులతో పాతపట్నం రైతులకు నేరుగా మాట్లాడించడం జరిగిందని ఆయిల్ ఫామ్ పంటలలో ఎదురవుతున్న సమస్యల గురించి, పంట సాగు చేయు విధానం గురించి, పంటలో వచ్చే చీడపీడల గురించి, నీటి యాజమాన్యం గురించి మరీ ముఖ్యంగా మార్కెట్ సదుపాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రస్తుతం ఆయిల్ ఫామ్ అత్యంత ఆదాయం వచ్చే పంట అని ఎకరాకు సుమారుగా అన్ని ఖర్చులు మినహాయించుకుని నికరంగా లక్షన్నర రూపాయలు వరకు మిగులుతుందని రైతులు తెలిపారు. పంట నాటుకున్న తర్వాత మూడు సంవత్సరాల తరువాత ఆదాయం వస్తుందని తెలిపారు. మొక్కలు ప్రభుత్వం ఉద్యాన శాఖ నుండి శ్రీనివాస ఆయిల్ ఫామ్ కంపెనీ ద్వారా పూర్తి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ సంవత్సరం నుంచి రవాణా చార్జీలు కూడా కంపెనీ భరించి రైతు పొలం వద్దకే చేర్చుతుందని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ తోటల్లో ఎరువులు వేసుకోవడానికి ప్రభుత్వం నుండి సబ్సిడీలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఐదు ఎకరాలు పైన వేసుకున్న ప్రతి ఒక్క రైతుకు లేదా రైతులకు బోరు వేసుకున్నందుకు 35 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పంట మిన పది రోజుల్లో ఆరోజు మార్కెట్ ధరను బట్టి నేరుగా రైతులు అకౌంట్లోనే డబ్బులు పడతాయని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారులు షర్మిల, శరత్ కుమార్ రెడ్డి, దివాకర్, శ్రీనివాస ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ప్రసాదరావు మృతి



ఆముదాలవలస, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) ఆముదాలవలసలో సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొందిన హనుమంతు ప్రసాదరావు (70) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆముదాలవలస మెట్టక్కివలసలో ఉన్న తన నివాసంలో హనుమంతు ప్రసాదరావుకు ఛాతిలో నొప్పి వస్తుందంటూ కుటుంబ సభ్యులకు తెలపడంతో స్థానికంగా ఉన్న వైద్యులకు సమాచారం ఇవ్వడంతో వైద్యులు వచ్చే సరికి మృతి చెందారు. ఈయనకు బార్య, కుమారుడు, ఇద్దరు కూమార్తైలు ఉన్నారు. ఈయన 45 ఏళ్ళుగా న్యాయవాది వృత్తి చేపట్టి వివాద రహితుడుగా గుర్తింపు పొందారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొందిన పిఎన్ పంతులు వద్ద శిక్షణ పొందిన ఆయన ఆముదాలవలసలో కోర్టు రావడంతో ఆముదాలవలసలో స్థిరపడి పేదల సమస్యలపై పోరాడి, వాటిని పరిష్కరించిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. హనుమంతు ప్రసాదరావుది స్వగ్రామం జలుమూరు మండలంలోని తమ్మయ్యపేట గ్రామం. వృత్తి రీత్యా ఆమదాలవలసలో స్థిరపడ్డారు. ఈయన మృతికి పలువురు న్యాయవాదులు మృతదేహంపై పువ్వులు ఉంచి సంతాపం తెలిపారు.

## అసోసియేషన్ భవనంకు స్థలం కేటాయించండి

### ఎమ్మెల్యే కూనకు వినతి పత్రం అందజేత



ఆమదాలవలస, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ ప్రాక్టీస్ నర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ గుంటూరు, విశాఖపట్నం ప్రాంతాల్లో స్థలం గాని, భవనం కాని ప్రభుత్వం కేటాయించే విధంగా కృషి చేయాలంటూ ఏపీ టాక్స్ ప్రాక్టీ షనర్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు, పియుసి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను, ఆమదాలవలసలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ అసోసియేషన్ గుంటూరు కేంద్రంగా సేవలందిస్తున్నారని తెలిపారు. సరైన అసోసియేషన్ తరఫున ఎన్నో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అసోసియేషన్ తరఫున యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోసం గతంలో జీఎస్టీ అకౌంట్స్‌పై శిక్షణ అందించి వంద మంది వరకు ఉపాధి అవకాశాలను కల్పించామని గుర్తు చేశారు. శిక్షణ కార్యక్రమాలు అందజేసేందుకు సరైన భవనం, స్థలం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తు చేశారు. 2016 నుండి గుంటూరు కేంద్రంగా ఏపీ ట్యాక్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ అభ్యున్నతికి కృషి చేస్తోందని అలాగే ప్రభుత్వాలు జారీ చేసే జీవోలు నిబంధనలను ట్యాక్స్ చెల్లింపుదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పన్నుల వసూళ్లలో శాఖలను సమన్వయ పరచడంతో పాటు చెల్లింపు దారులకు సకాలంలో రిటర్న్లు దాఖలు చేయడంలో తమ అసోసియేషన్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్యాక్స్ ప్రాక్టీస్ నర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆదినారాయణ రెడ్డి మాజీ అధ్యక్షుడు దామరవల్ల శ్రీనివాస్, ప్రతినిధులు జొన్నలగడ్డ శివ నరసింహులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీతి ఆయోగ్ బృందం పర్యటన

సీతంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

సీతంపేట భామిని మండలంలో నీతి ఆయోగ్ బృందం గురువారం పర్యటించనున్నది. కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఆయుష్ అగర్వాల్ అధ్యక్షంలో భామిని మండలం నల్లరాయిగూడ గ్రామంలో పర్యటించనున్నారు. మోడల్ స్కూల్ సీతంపేట మండలంలో అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు ఐటిడిఏ అధికారులు సిద్ధం చేశారు.

## డిజిపురం పాఠశాలలో సాగర ఘోష గోడపత్రిక ఆవిష్కరణ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏపీసీపీఎస్ మార్చి 1న తలపెట్టిన సీపీఎస్ ఉద్యోగుల సాగర ఘోష గోడపత్రికను సంఘ ప్రధానకార్యదర్శి కరిమి రాజేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులు పెద్దఎత్తున ఈ సాగర ఘోష కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి మన సమస్యలను, మన వాణి వినిపించడానికి అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీ, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్పు లక్ష్మణమూర్తి, బడే నారాయణరావు, మార్కొండేయులు పాల్గొన్నారు.

## నేడు శ్రీపోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



రాజాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి జాతర అనంతరం నేడు హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈవో బలివాడ మాధవరావు తెలిపారు. మాధవరావు మాట్లాడుతూ జాతరలో ప్రత్యేకంగా 18 హుండీలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే అమ్మవారి దర్శనం టికెట్లు వచ్చిన ఆదాయం కూడా లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం సి.ఎఫ్.ఒ, అలాగే కార్య నిర్వాహణ అధికారిణి పి.శ్యామలరావు, ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో జరుగుతుందని సూచించారు.

## వంశధార, మహేంద్రతనయ నదులపై ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయండి



పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త పాతపట్నం నియోజకవర్గ ప్రజలు ప్రధానంగా వ్యవసాయంపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారని, ప్రస్తుతం పంటలు పండక చాలా మంది రైతు కుటుంబాలు చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకు ఉపాధి కోసం వలస వెళ్లిపోతున్నారని బుధవారం ఎమ్మెల్యే మామిడి గోవింద్ధరావు అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మూడు పంటలు పండే భూములను వంశధార ప్రాజెక్టుకు, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ కు రైతులు త్యాగం చేయడం జరిగిందని, మిగిలిన శివారు భూములకు సాగునీటి సదుపాయంలేక వర్షాధారంపైనే ఆధార పడుతున్నారని, ఈ భూములకు ఎత్తిపోతల పథకాలే దిక్కని కనుక తక్షణమే ప్రభుత్వం స్పందించి వంశధార, మహేంద్రతనయ నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లను మంజూరు చేయాలని కోరారు. 2014-2019 మధ్యలో అప్పటి టిడిపి ప్రభుత్వం పలు ఇరిగేషన్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిందని, కానీ తరువాత వచ్చిన వైసీపి ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వలన చాలా ప్రాజెక్ట్‌లు మరమ్మతులకు గురయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తూ, అలాగే అవసరం ఉన్నచోట కొత్త ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.

## వివాహ నిమిత్తం రూ.15వేలు అందజేసిన 22వ వార్డు కౌన్సిలర్



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: గత మున్సిపల్ ఎన్నికలో ఇచ్చిన హామీల భాగంగా 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ యాదవ్ తన వార్డులో గల సత్యనారాయణ స్వామి ఆలయ అర్చకులు, నిరుపేద కుటుంబానికి చెందిన ఒరియా బ్రాహ్మణులు అయిన శరత్‌చంద్రపండా, రంజూ పండాల కుమార్తె వివాహం నిమిత్తం తన వంతు సాయంగా రూ.15000లు అందిస్తూ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గతంలో కూడా ఇదే విధంగా తన వార్డులో చాలా మందికి ఆదుకున్నారని ఇకముందు కూడా అదే ఒరవడి కొనసాగించి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, తన మీద నమ్మకంతో తనకు గత ఎన్నికలో గెలిపించిన ప్రజలకు, తన కోసం అహర్నిశలు శ్రమించే తన వార్డులో గల యువతకు, వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాళ్ల అర్జున్, కాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.20 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం ఆధునికీకరణకు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ ఛాంబర్, మీటింగ్ హాల్ నిర్మాణానికి 55లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ నిర్మాణానికి, గేట్ల ఏర్పాటుకు కోటిన్నర రూపాయలు కేటాయించారు. కార్యాలయ భవనం ఆధునికీకరణకు 25 లక్షల రూపాయలు, అలానే చీపుర్లుపాడు వద్ద మార్కెట్ యార్డు మంజూరుతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధికి 90 లక్షలు మంజూరు చేశారు. మొత్తం మూడు కోట్ల ఇరవై లక్షల రూపాయలు కేటాయిస్తూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చింది. వీటితో త్వరలో పనులు చేపట్టి మారుమూల ప్రాంతాలకు అభివృద్ధి వెలుగులు తీసుకుని రానున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలితంగానే నిధులు మంజూరయ్యాయని, ఆయన పదవి అందుకున్న నాటి నుంచి నేటి వరకూ టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పది విద్యార్థుల మేలుకొలుపు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు రాత్రి వేళల్లో పాఠశాల పరిధి ప్రాంతాలైన కొత్తపల్లి, చరణ్‌దాసుపురం, జలారి, మదనాపురం, చిన్నసాన, గుడివాడ, రామకృష్ణాపురం ప్రాంతాలలో గల పదవ తరగతి విద్యార్థులు మరియు ఇతర తరగతులు చదువుతున్న విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడమే కాకుండా వారి సందేహాలను నివృత్తి చేసారు. పదవ తరగతి విద్యార్థులకు మెలకువలు నేర్పించడంతో పాటు ఉదయం ఐదు గంటలకు వారి ఇండ్లకు వెళ్లి మేల్కొలుపు నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ఎక్కువ మార్కులు పొందటానికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భనలో వచ్చే విద్యా సంవత్సరానికి నాలుగు క్రొత్త ప్రవేశాలను కూడా పొందినట్లు హెచ్ఎం శాంత కుమారి తెలిపారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి నాయకులు, గ్రామస్తులు ప్రశంసించారు. కార్యక్రమంలో బీవీ శాంత కుమారి, జి.గోవిందరావు, షణ్ముఖ మాస్టర్, తిరుపతి మాస్టర్, లక్ష్మణరావు మరియు గోపి గంగూలీలు పాల్గొన్నారు.

## అరుణోదయ విద్యార్థుల ఆపన్నహస్తం



పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండలంలోని కొరసవాడ అరుణోదయ పాఠశాలలో విశాఖపట్నం స్వరమాధురి అంధుల ఆర్కెస్ట్రా వారు బుధవారం హృదయాలను హత్తుకునే సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి అపూర్వమైన ప్రతిభను చూసి విద్యార్థులు ఎంతో ప్రేరణ పొందారు. వీరికి తోడ్పాటు అందించాలనే మహత్తరమైన భావంతో పాఠశాల విద్యార్థులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని అందించారు. చిట్టి చేతులు కలిసినప్పుడు పెద్ద సేవ సాధ్యమవుతుందని మరోసారి నిరూపించారని, విద్యార్థులందరూ ఐక్యతతో మొత్తం 20 వేల రూపాయలను సేకరించి పాఠశాల తరపున అంధ కళాకారులకు గౌరవప్రదంగా బహుకరించారని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. పిల్లలలో దయ, మానవత్వం, సేవాస్ఫూర్తి పెంపొందించడం అరుణోదయ పాఠశాల లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సేవాభావాన్ని అభినందిస్తూ స్వరమాధురి అంధుల ఆర్కెస్ట్రా వారు విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దు రామారావు, మొర్రి లోకేశ్వరరావు మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు.

## సాగర ఘోషను విజయవంతం చేయాలి




కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త మార్చి 1న విశాఖపట్నంలో తలపెట్టిన సీపీఎస్ ఉద్యోగుల సాగర ఘోష గోడపత్రికను సంఘ ప్రధానకార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ పరిపాలన అధికారి నారాయణరావులు స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులు పెద్దఎత్తున సాగర ఘోష ద్వారా ప్రభుత్వానికి మన సమస్యలను, మన వాణి వినిపించడానికి అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు బోకర నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట మన్యంలో అకాల వర్షం

సీతంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మన్యంలో బుధవారం సాయంకాలం ఉరుములతో కూడిన అకాల వర్షం కురిసింది. జీడి మామిడి రైతులకు కొంత ఉపశమనం కలిగినప్పటికీ చింత, కొండ చీపుర్లు, రైతులు కొంత మేరకు నష్టం వాటిల్లిందని ఆందోళన చెందుతున్నారు. ఒకసారిగా వాతావరణం మార్పు చెందడంతో ఆస్మా రోగులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది. మంచు కూడా అధికంగా కురుస్తుండడంతో ఆస్మా రోగులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

## అన్నప్రసాద కార్యక్రమానికి రూ.10వేలు విరాళం



పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: స్థానిక శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం ఆవరణలో పలు అభివృద్ధి పనులు దాతల సహకారంతో వేగంగా జరుగుతున్నాయి. రానున్న మంగళవారం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని పాతపట్నంకి చెందిన దాత చైతన్య రూ.10 వేల విరాళంగా ఇచ్చారు. వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ చైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు, కమిటీ సభ్యులు కోరారు. అభివృద్ధి పనులకి దాతలు ముందుకు రావాలని, సలహాలు సూచనలు ఇచ్చి ఆలయ ప్రతిష్టను మరింత ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

## కర్తలి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే



కంచిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కొల్లూరు పంచాయతీలో కర్తలి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరిగింది. వ్యక్తిగత కుటుంబ స్థాయి వివరాలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రమేష్ రెడ్డి చెప్పారు. ఈ సర్వే ద్వారా అర్హులు ఎంత మంది వున్నా ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. కొల్లూరు పంచాయతీలో మొత్తం 70, కర్తలి గ్రామంలో 50 సర్వే ఇప్పుడు వరకు పూర్తయ్యింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, వీఆర్‌ఓ గోవింద్, వీఆర్‌ఏ ప్రవల్లిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం అబద్ధాల ప్రచారం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పవిత్రమైన అసెంబ్లీని అబద్ధాలకు వేదికగా మార్చుతోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం ఓ ప్రకటన ద్వారా తీవ్రస్థాయిలో విమర్శించారు. తిరుమల లడ్డులో నెయ్యి అంశంపై ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చర్చంతా కేవలం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాజకీయంగా బురద చల్లడానికేనని మండిపడ్డారు. దేవుడిని సైతం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం చంద్రబాబు నైజమని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కలుషిత నీటి కారణంగా డయేరియా (అతిసారం) ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో డయేరియా (అతిసారం) ప్రబలి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, ముమ్మాటికీ ప్రభుత్వ పాలనా వైఫల్యమేనని ఆమె పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ లోపం, తాగునీటి క్లోరినేషన్ చేయకపోవడమే ఈ మరణాలకు కారణమని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందులు, సిబ్బంది లేకపోవడంతో పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలవుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఆరోగ్య రంగం స్వర్ణయుగాన్ని చూసిందని గుర్తు చేశారు. ఇంటింటికీ సర్వే చేసి, రోగ నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు అందాల్సిన కనీస వైద్య సేవలు నేడు కూటమి ప్రభుత్వంలో అందని ఆకాశంగా మారాయన్నారు. తక్షణమే ప్రభుత్వం తమ రాజకీయ కక్షసాధింపు చర్యలు మానుకొని, ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

## నాటుసారా తయారీ, రవాణాను అరికట్టాలి : ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

శ్రీకాకుళం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి బుధవారం మెళియాపుట్టి మండలంలోని వసుంధర చెక్ పోస్టును తనిఖీ చేసి, అక్కడి సిబ్బంది పనితీరును పరిశీలించారు. చెక్ పోస్ట్ పనితీరుని మరింతగా మెరుగు పరచడానికి అక్కడి సిబ్బందికి, చెక్ పోస్ట్ మానిటరింగ్ ఆఫీసర్ కోట కృష్ణారావుకి తగు సూచనలు చేశారు. అనంతరం పాతపట్నం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పాతపట్నం, మెళియాపుట్టి ఒడిశా సరిహద్దు ప్రాంతాలు అయినందున నాటు సారా ఒడిశా రాష్ట్రం నుండి దిగుమతి కాకుండా 24 గంటలు మొబైలు స్క్వాడ్లతో కలిసి గస్తీ నిర్వహించాలన్నారు. ఈ స్టేషన్ పరిధిలోని పాతపట్నం మండలంలో గల నాటుసారా తయారీ బి కేటగిరి గ్రామాలైన బొన్ని, కోణంగి, పూతికగూడ మరియు చాపరాయిగూడలోని నాటు సారా తయారీ మరియు అమ్మకాలు మళ్ళీ మొదలవకుండా తగు చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులతో సంప్రదించి నాటు సారా ముద్దాయిలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు తగు చర్యలు తీసుకోవాలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినట్లు స్టేషన్ సిఐ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. తరువాత స్థానిక పార్వతి వైన్స్ షాపులో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తనిఖీలు నిర్వహించి తగు సూచనలు చేశారు.

## కన్యాకుమారి వేదికగా పెద్దసీది పాఠశాల జింగ్లిష్ త్రైమాసిక పత్రిక ఆవిష్కరణ




పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో పాతపట్నం మండలంలోని పెద్దసీది ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్లబ్ రూపొందించిన జింగ్లిష్ త్రైమాసిక పత్రిక ఫిబ్రవరి సంచికను తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారిలోని వివేకానంద విగ్రహం వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ పత్రికలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వయంగా రాసిన ఆంగ్ల కవితలు, ఆసక్తికరమైన కథలు, విజ్ఞానదాయకమైన వ్యాసాలు పొందుపరిచారు. వివేకానందుని స్ఫూర్తి విద్యార్థులకు అందాలనే ఉద్దేశంతో ఈ పవిత్ర స్థలాన్ని ఆవిష్కరణ వేదికగా ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాతపట్నం మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కొండాల చక్రపతి, హిరమండలం మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు, ఆంగ్ల ఉపాధ్యాయులు, ప్రముఖ రచయిత ఎల్.ఎన్ కొల్లి, ఉపాధ్యాయ బృందం ఏ.తేజేశ్వరరావు, ఎం.కుసుమమాల, యు.పుష్పలత, ఎస్.చిన్నమ్మి, డి.జయలక్ష్మి, పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు పెంచేందుకు, వారిలోని రచనా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పెద్దసీది పాఠశాల చేస్తున్న ఈ ప్రయత్నంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## వల్లేవలసలో శక్తి టీం అవగాహన కార్యక్రమం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త మండలం వల్లేవలస గ్రామం జడ్పీ హైస్కూల్లో టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. బాలికలు వారి యొక్క చదువుపై దృష్టి పెట్టి బాగా చదవడానికి, వారు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులలో ఉన్నప్పుడు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 181 మరియు 112, మరియు 1091, నెంబర్ల యొక్క వినియోగం గూర్చి, వేధింపులు గృహహింస, అంతేకాకుండా 1930 సైబర్ మోసానికి గురైనట్లయితే ఈ నెంబర్‌కు మరియు మారకద్రవ్యాలు సరఫరా వినియోగం కోసం 1972 మరియు, 1098 బాల్య వివాహాలు బాల కార్మికుల కొరకు విద్యార్థినిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.గిరిధర్, కె.గణేష్, కె.రమణమ్మ, ఎం.హైమావతి, కృష్ణారావు పాల్గొన్నారు.

## చివరి చూపు లేదనుకున్నారు... కేంద్ర మంత్రి చొరవ చూపారు

### దుబాయ్‌లో మరణించిన దేవునల్తాడ వాసి మోహనరావు..అన్నీ తానై నిలిచి చివరి చూపు చేరువ చేసిన రామ్మోహన్ నాయుడు.. బుధవారం దేవునల్తాడలో జరిగిన అంత్యక్రియలు





శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: పొట్టకూటి కోసం దుబాయ్ వలస పోయాడు. అనారోగ్య కారణాలతో తనువు చాలించాడు. రెక్కాడితే కాని డొక్కాడని ఆ కుటుంబం పెద్ద దిక్కు మరణంతో ఏమి తోచని సమయం, కడ చూపు కూడా కరువవుతుంది అన్న భయం.. అలాంటి సమయంలో సమస్య కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెంతకు చేరడం.. ఆ కుటుంబానికి అన్నీ తానై నిలిచి భరోసా కల్పించారు. దుబాయ్ నుండి మృతదేహాన్ని తెప్పించి చివరి చూపును సైతం చేరువ చేశారు. వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామానికి చెందిన బుడగట్ల మోహనరావు (42) రిగ్గర్‌గా దుబాయ్‌లో పని చేస్తున్నాడు. ఫిబ్రవరి తొమ్మిదవ తేదిన సహచరులు పనికి రమ్మంటే ఒంట్లో నలతగా ఉందని రూమ్‌లోనే ఉండిపోయాడు. తీరా వారు వచ్చి చూసేసరికి విగతజీవిగా పడి ఉన్నాడు. ఆ బాధలోనే దేవునల్తాడలో ఉన్న భార్య కుమారులు ధనలక్ష్మి, రాజేష్, నితిన్‌లకు సమాచారం ఇచ్చారు. సమాచారాన్ని అయితే చేరవేశారు కానీ చివరి చూపు ఎలా అందివాల్లో అక్కడివారికి తెలియరాలేదు. తోడ్పాటు అందించాల్సిన కంపెనీ సైతం చేతులు ఎత్తేయడంతో మోహనరావు కడచూపు తమకు దక్కదేమో అని ఆందోళన చెందారు. ఇదే సమయంలో గ్రామానికి చెందిన టిడిపి నేత అప్పోజి సహకారంతో సమాచారాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెంతకు చేరవేశారు. గత సోమవారం దీనిపై సమాచారం అందుకున్న రామ్మోహన్ నాయుడు కుటుంబానికి ధైర్యాన్ని ఇస్తూ భాధ్యతను తీసుకున్నారు. భారతదేశ విదేశాంగ శాఖ, దుబాయ్ ఎంబసితో సంప్రదింపులు ముమ్మరం చేశారు. మృతదేహం తరలింపులో మోహనరావు కుటుంబానికి ఎటువంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా అన్నీ తానై చూసుకున్నారు. ఈ నేపథ్యంలో దుబాయ్ నుండి డిల్లీ, డిల్లీ నుండి విశాఖ, బుధవారం నాడు విశాఖ నుండి దేవునల్తాడ వరకూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా మోహనరావు మృతదేహం చేరుకుంది. తమ కుటుంబ పెద్దదిక్కును కడసారిగా చూసుకుని తమ సంప్రదాయాల ప్రకారం అంతిమ కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా దేవునల్తాడ గ్రామస్తులు, మోహనరావు కుటుంబీకులు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

**CHANGE OF NAME**
I, CHODIPILLI SERISHA C/o Chodipilli Gnana Bhaskara Rao, R/o D.No.13-21-88, Dammala Veedhi, Srikakulam Town & District, Andhra Pradesh 532001. Have changed my from DUMMU SERISHA DK LSHWAR RAO (Old name) to CHODIPILLI SERISHA (New name). Shall hencefoth I will be called as CHODIPILLI SERISHA (New name) for all purposes.

26-02pg10.qxd:26-02pg10.qxd 1/1/02 7:06 AM Page 1



## ప్రో లీగ్ హాబర్ట్ లెగ్‌లో..
# భారత్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26 హాబర్ట్ లెగ్ నుండి భారత్ ఆస్ట్రేలియాపై 3-1 షూటౌట్ విజయం సాధించింది. చివరి క్వార్టర్‌లో కెప్టెన్ జెరెమీ హేవార్డ్ 49వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. భారత్‌కు చెందిన శిలానంద్ లక్రా రెండు నిమిషాల తర్వాత సమం చేశాడు. బుధవారం జరిగిన ఈ పోటీలో భారత్ యువ గోల్ కీపర్ మోహిత్



హున్నెనహళ్లి శశికుమార్ ఆరంభంలో గోల్స్ సేవ్ చేసి ఆతిథ్య జట్టును ఆదుకున్నాడు. పెనాల్టీ కార్నర్లు మరియు సర్కిల్ ఎంట్రీల ద్వారా భారత్ అవకాశాలను సృష్టించింది. కానీ అమన్‌దీప్ లక్రా, అభిషేక్ చేసిన ప్రయత్నాలు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. షూటౌట్ విజయంలో శశికుమార్ యాంకర్. రెండవ, మూడవ క్వార్టర్లలో రెండు జట్లు అవకాశాలను మార్పిడి చేసుకున్నాయి. మన్మీత్ సింగ్, అరైజీత్ సింగ్ హుందాల్ ద్వారా భారత్ ఆస్ట్రేలియాను ఎదుర్కొంది. ఈ దశలో శశికుమార్ ప్రత్యేకంగా నిలిచి గోల్‌లైన్ స్టాప్, మూడవ క్వార్టర్ చివరిలో వరుస సేవ్‌లు వంటి కీలక జోక్యాలను చేశాడు. 51వ నిమిషంలో లక్రా గోల్ చేసిన తర్వాత, భారత్ చివరి దశలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది. అయితే, ఇరు జట్లు ప్రతిష్టంభనను ఛేదించలేకపోయాయి. దీంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. వన్‌ఆన్‌వన్ డిసైడర్‌లో, శీలానంద్ లక్రా, మణీందర్ సింగ్ మరియు విష్ణుకాంత్ సింగ్ భారత్ తరపున తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చారు. ఆ తర్వాత శశికుమార్ మూడు సందర్భాలలో ఆస్ట్రేలియాను దెబ్బతీసి గోల్‌గా మార్చి 3-1తో షూటౌట్ విజయాన్ని సాధించాడు.

# రంజీ ట్రోఫీ ఫైనల్ ముగిసిన రెండో రోజు ఆట
## జమ్మూ 527తో భారీ స్కోర్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటకజమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్, రెండో రోజు మరో



నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57), అబిద్ ముస్తాక్(20) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్ స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలొక వికెట్ పడగొట్టారు.




**న్యూఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా సత్తా చాటింది. ఓపెనర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టాప్ ఐదు స్థానాల్లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్ ఆరంభం ఉన్నప్పటికీ, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అభిషేక్ దాన్ని తిరిగి నిలుపుకున్నాడు. బుధవారం విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ కంటే అతను 62 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 2 స్థానాలు ఎగబాకి 3 స్థానానికి చేరుకుని కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించాడు. బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో కిషన్ 3 స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా తన జట్టును సూపర్ ఎయిట్స్‌లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన తర్వాత నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందాడు. టీమిండియాకు చెందిన శివమ్ దుబే కూడా సత్తా చూపి 7వ స్థానానికి చేరుకోగా, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మొహమ్మద్ నబీ 8వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, యుఎఇపై మూడు వికెట్లు పడగొట్టడం మరియు భారత్‌పై 2/12 గణాంకాలు వంటి అద్భుతమైన ప్రదర్శనలతో ప్రొటీస్ పేసర్ కార్బిన్ బాష్ 21 స్థానాలు ఎగబాకి మూడవ స్థానానికి చేరుకోగా, భారత బౌలర్ జస్ప్రీత్ బుమ్రా (ఎనిమిదవ) చెప్పుకోదగ్గ పురోగతి సాధించారు.

## సింగపూర్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు
# మానవ్-మనుష్, దియా-షా జోడీ

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి సింగపూర్ స్మాష్-2026లో ఆరో సీడ్ భారత పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్-మనుష్ షా జోడీ, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుని తమ స్థానాలను బుక్ చేసుకున్నారు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మానవ్-మనుష్ ద్వయం 16వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన గిల్హెర్మ్ థియోడోరో-లియోనార్డో ఇజుకా జంటను 11-7, 11-5, 11-9 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఈ



భారత జంటకు పోటీలో మొదటి రౌండ్ బై లభించింది. సెమీఫైనల్స్ లో స్థానం కోసం వారు ఇప్పుడు బెల్జియంకు చెందిన మార్టిన్ అల్లెగ్రో-అడ్రియన్ రాసెన్‌ఫోస్సే జోడీతో తలపడనుంది. కాగా మరో మ్యాచ్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. టోర్నమెంట్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత, ఆరో సీడ్ అయిన చిటాలే మరియు షా, సింగపూర్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీలు పాంగ్ కోయెన్ మరియు జెంగ్ జియాన్‌లను 11-8, 11-4, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఇంతలో, ఆకాష్ పాల్ మరియు అతని ఆస్ట్రేలియా భాగస్వామి మిన్హ్యూంగ్ జీ మిక్స్‌డ్ డబుల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో 0-3 తేడాతో ఓడిపోయారు. మహిళల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చిటాలే-యశస్విని ఘోర్పడే కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. నాల్గవ సీడ్ జోడీ మియు నాగసాకి-షిన్ యుబిన్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయారు. కాగా, మానికా బాత్రా మరియు శ్రీజ అకుల ముగ్గురూ తమ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

# దక్షిణాఫ్రికా దెబ్బకు ఆత్మరక్షణలో భారత్
## తుది జట్టులో భారీ మార్పులు



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన భారీ ఓటమి టీమిండియాను ఆత్మరక్షణలో పడేసింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఓడిపోవడం వల్ల భారత్ సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో జట్టు ప్రదర్శనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో టాపార్డర్ వైఫల్యం, లెఫ్టార్మ్ బ్యాటర్లు ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో తడబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి తుది జట్టులో భారీ మార్పులు చేయాలని బిసిసిఐ ఆలోచన చేస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న కొన్ని ఎంపికలపై ఇప్పటికే విమర్శలు వస్తున్న తరుణంలో, జింబాబ్వేపై గెలవడమే కాకుండా సెమీస్ రేసులో నిలవాలంటే టీమిండియా వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది. ప్రస్తుత టోర్నీలో యువ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. తిలక్ వర్మ స్థానంలో అనుభవజ్ఞుడైన సంజూ శాంసన్‌ను తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ సంజూను జట్టులోకి తీసుకుంటే, అతడిని నేరుగా నంబర్ 3 స్థానంలో ఆడించాలని, అది కుదరని పక్షంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుని మూడో స్థానంలో రావాలనే దిశగా చర్చలు జరుగుతున్నాయి. రైట్ హ్యాండ్ బ్యాటర్ అయిన సంజూ రాకతో జట్టులో వైవిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. అలాగే భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను జింబాబ్వేతో చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆడనుంది. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్లకు వరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ శాంసన్ జట్టులోకి రావడం భారత్‌కు ఎంతో మేలు చేసే అవకాశం ఉన్నాయి. పైగా చెన్నైలో శాంసన్‌కు ఉన్న రికార్డు కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. ఇక బౌలింగ్ విభాగంలోనూ మార్పుల అవసరం బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ విభాగంలోనూ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తిరిగి జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అక్షర్ గతంలో క్లిష్ట సమయాల్లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడు.

# డాలర్ వర్సెస్ రూపాయి 90.96



**ముంబయి, ఫిబ్రవరి 25:** డాలరుతోరూపాయి మారకం విలువలు మరికొంత క్షీణించాయి. బుధవారం ఇంటర్‌బ్యాంకింగ్ ఫోరెక్స్ ట్రేడింగ్ కౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 90.96గా చెలామణి అయింది. విదేశీ ఫండ్స్ ఎక్కువ విత్‌డ్రా కావడం, ముడిచమురుధరల పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయడం వల్లనే రూపాయి మరింత క్షీణించి డాలర్ డిమాండ్‌పెరిగిందని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. అయితే దేశీయ ఈక్విటీ మార్కెట్లు కొంతమేర సానుకూలంగా మారడంతోరూపాయా క్షీణతను స్వల్పస్థాయిలోనే కట్టడిచేసారు. తొలుత రూపాయి 90.94 వద్దట్రేడింగ్‌ప్రారంభించింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 90.96గా స్థిరపడింది. ముందురోజుకంటే ఒక పైసా క్షీణించింది. మంగళవారం రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించి డాలరుకు 90.95గా కొనసాగాయి. ఇక అమెరికా ఇరాన్‌లమధ్య నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలుకూడా కొంత కరెన్సీ చెలామణిలో ప్రభావితం అవుతాయి. అలాగే ప్రస్తుత ట్రేడ్ సుంకాల అనిశ్చితి కూడా కొంత తోడయింది. డాలర్‌సూచీలో ఆరుకరెన్సీలపరంగా పటిష్టపడింది. 97.79గా కొనసాగింది. రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ జోక్యంతో కొంతమేర నిలిచింది. ఆర్బీఐ డాలర్లకొనుగోళ్ల కౌంటర్‌ను ప్రారంభించడంతో రూపాయి 90.70 వరకూ వెళుతుందని కరెన్సీ నిపుణులు చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్లు తక్కువ మొత్తం అంటే 102.53 కోట్లు మాత్రమే పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు.

## వాణిజ్యం

# అనిల్ అంబానీ ఇల్లు ఇడి జప్తు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అడాగ్ పారిశ్రామికవేత్త అనిల్ అంబాని ముంబయి నివాసం అబోడ్‌ను జప్తుచేసినట్లు ప్రకటించారు. ఈ ఇంటి విలువలు రూ.3716 కోట్లుగా ఉంటాయని ఈడీ అంచనావేసింది. రూ.15వేల కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటివరకూ అనిల్ అంబాని గ్రూప్ కంపెనీలనుంచి అటాచ్‌చేసినట్లు ఈడీ తేల్చింది. సుప్రీంకోర్టు ఈనెలలోనే ఈడీని దర్యాప్తుచేయాలని ఆదేశించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, మాతృసంస్థలు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబాని కంపెనీలపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఆదేశించింది. అంబాని కౌన్సెల్‌ముకుల్ రోహత్గి ఇచ్చిన హామీని పరిగణనలోనికి తీసుకుని ఈ దర్యాప్తునకు ఆదేశించింది. అనిల్ అంబాని దేశం వీడి వెళ్లరని, తన క్లయింట్ దర్యాప్తును




ప్రభావితంచేసే విధంగా ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురారని రోహత్గి సుప్రీం బెంచ్‌కు హామీ ఇచ్చినసంగతి తెలిసిందే. అలాగే దర్యాప్తులో భాగంగా బ్యాంకు అధికారుల ప్రమేయం ఎంతమేర ఉందనే అంశంపైనా దర్యాప్తుచేయాలని సిబిఐని ఆదేశించింది. ఈ కేంద్ర ఏజెన్సీల దర్యాప్తులు ఇప్పటివరకూ మందగమనంతోనే నడిచాయని పూర్తిస్థాయి సమగ్ర విచారణ వేగవంతంచేయాలని ఆదేశించింది. సిబిఐ, ఈడీలు ఎప్పటికప్పుడు తమ దర్యాప్తు ప్రగతిని కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు విచారణ ప్రారంభించింది. ఆర్‌కామ్, అనిల్ అంబానిలపై ఈ దర్యాప్తుజరిగింది. మోసం, కుట్ర, అవినీతి అంశాలపై విచారణజరుగుతోంది. మొత్తం రూ.40వేలకోట్ల రూపాయలమేరకు భారతీయ, విదేశీ బ్యాంకులనుంచి 2010నుంచి 2012మధ్యకాలంలో రుణాలు తీసుకున్నారని వీటిలో ఐదు ఖాతాలు ఇప్పటికే మోసపూరితమైనవని ఆ బ్యాంకులు వెల్లడించినట్లు నివేదికల్లో ఉన్నాయి. మొదట ఎస్‌బిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఫిర్యాదుచేసింది. ఇదేతరహా ఫిర్యాదులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా చేసాయి.



# అస్థిరత ఉన్నప్పటికీ లాభాల్లోనే మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో మూడోరోజు స్వల్ప లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ఆరంభంలో మంచి లాభాలు కనిపించినప్పటికీ ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు రోజంతా ఒడిదొడుకులకు లోనయ్యాయి. చివరికి ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 50.15 పాయింట్ల స్వల్ప లాభంతో 82,276.07 వద్ద, నిఫ్టీ 57.85 పాయింట్ల లాభంతో 25,482.50 వద్ద స్థిరపడ్డాయి. మార్కెట్లలోని అస్థిరతకు అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడమే ప్రధాన కారణమని అంచనా. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర భారం మోపింది. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ లాంటి ఐటీ షేర్లతోపాటు టాటా స్టీల్ లాంటి మెటల్ కంపెనీల షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్‌లు నష్టాల్లోకి జారుకోకుండా నిలిచాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ అత్యధికంగా 2.23 శాతం నష్టపోయింది. ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్‌లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్ 2.8 శాతం లాభంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టాటా స్టీల్, టీసీఎస్, ఇండిగో, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు కూడా లాభాలను నమోదుచేశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్‌లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.58 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.96 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ మెటల్ ఇండెక్స్ అత్యధికంగా రాణించగా నిఫ్టీ ఐటీ, ఫార్మా సూచీలు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఈ సెషన్‌లో అత్యధికంగా నష్టపోయింది. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.48 శాతంచొప్పున పెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడిఫ్యూచర్స్ రూ.1,61,110గా కొనసాగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.88గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా చూస్తే బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్‌సెటిల్‌మెంట్లకు 23 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 71 డాలర్లుగా కొనసాగింది. బిఎస్ఇలోమొత్తం 4370 స్టాక్స్ ట్రేడ్ అయితే 2012 స్టాక్స్ లాభాల్లో ముగిసాయి. 2191 క్షీణించగా 167 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. 52 వారాల గరిష్టంలో 114 కంపెనీలషేర్లు ఉంటే 52 వారాల కనిష్టంలో 323 కంపెనీలు నమోదయ్యాయి. బిఎస్ఇలోమొత్తం లిస్ట్ అయిన కంపెనీల టర్నోవర్ రూ.4,67,38,126.81 కోట్లుగా నమోదయింది.

# 30 గ్లోబల్ మార్కెట్లకు భారతీయ ఇన్వెస్టర్లు!
## ఎన్ఎస్ఇ-ఐఎక్స్ కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి పరిధిలోని ఎన్ఎస్ఇ అంతర్జాతీయ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ ఐఎక్స్)ద్వారా భారతీయ ఇన్వెస్టర్లకు అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. సుమారు 30 గ్లోబల్‌మార్కెట్లలో భారతీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులుపెట్టుకునేందుకు అనుమతులు ఇస్తోంది. వాటి వివరాలను కూడా వచ్చే మూడునుంచి ఆరునెలలలోపు వెల్లడిస్తామని ఎ న్ఎస్ఇ ఐక్స్ ఎండి సిఇఒ వి బాలసుబ్రహ్మణియన్ తెలిపారు. ఎన్ఎస్ఇ ఐక్స్ గ్లోబల్‌యాక్సెస్ ప్లాట్‌ఫామ్‌ను ఇటీవలే ప్రారంభించారు. మరిన్ని గ్లోబల్‌మార్కెట్లను అనుసంధానంచేసేందుకు చర్చలు జరుగుతున్నాయని, ప్రత్యేకించి జి7 దేశాల మార్కెట్లు చేర్చాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే యూరోప్, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్ మార్కెట్లలో కూడా భారత్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేవిధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా డిజిటల్‌మోడ్‌లోనే ఈ ప్రక్రియలు ఉంటాయి. ఎలాంటి డీమాట్ ఖాతాలు అవసరం లేదు. ఎక్స్ఛేంజి టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సైకిల్‌ను అనురిస్తుందని సిఇఒ తెలిపారు. జీరో స్టాంప్ డ్యూటీ, జీరో ఎస్‌టిటి, జీరోసిజిటి వంటి రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. డాలర్‌లోనే ట్రేడింగ్ జరుగుతుందని, దీనివల్ల చెలామణి, మార్పిడిలలో రిస్క్‌లు ఉండవని తెలిపారు. ఈ విండో 21 గంటలపాటు రెండు సెషన్లలో ఉంటుందని, ఆసియా, యూరోప్, యుఎస్ఎ మార్కెట్లలో కూడా సేవలుంటాయని తెలిపారు. ఈ లావాదేవీలన్నింటినీ అంతర్జాతీయ ఆర్థికసేవల కేంద్రాల అధారిటీ పర్యవేక్షిస్తుందని ఎన్ఎస్ఇ ఐఎక్స్ సిఇఒ వెల్లడించారు.



# జియో బ్లాక్‌రాక్ నుంచి కొత్త ఎన్ఎఫ్ఓ

**ముంబయి, ఫిబ్రవరి 25:** మూచువల్‌ఫండ్‌లలో జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక భారీక్యాప్ ఫండ్ సిద్ధం అవుతోంది. ఈ జియోబ్లాక్‌రాక్ లార్జ్ క్యాప్ ఫండ్ ఎన్ఎఫ్ఓకు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అనుమతించింది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా బీఎస్ఈ 100 ఇండెక్స్ ఉంటుంది. ఈ ఫండ్ మేనేజర్లుగా తన్వి కచేరియా, సాహిల్ చౌదరీ వ్యవహరించనున్నారు. ఎన్ఎఫ్ఓ కోసం అప్లై చేసేందుకు కనీసం రూ. 500 లంప్ సమ్ పెట్టుబడి కావాల్సి ఉంటుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఇక సిప్ విషయంలో కూడా కనీసం రూ. 500 సిప్‌తో చేరొచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి లేదు. సిప్ అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. 80 నుంచి 100 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడులు పెడుతుంది. 20 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీలు కాని ఈక్విటీ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 20 శాతం వరకు డెట్, ఇతర మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. 10 శాతం వరకు ఇన్విట్స్‌కు కేటాయిస్తుంది. తమ ఇన్వెస్టర్ల సంఖ్య 10 లక్షల మార్కును దాటిందనిగత జనవరిలోనే జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్మెంట్ ప్రకటించింది. ఇందులో 18 శాతం వరకు ఫస్ట్ టైమ్ ఇన్వెస్టర్లే కావడం గమనార్హం. ఈ ఏఎంసీ తొలి ఎన్ఎఫ్ఓను గతేడాది జులైలో తీసుకురాగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది.

# సోలార్ దిగుమతులపై అమెరికా 125.87 % సుంకాలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత్‌నుంచి దిగుమతి అయ్యే సౌర ఉత్పత్తులు ప్యానెల్స్‌పై అమెరికా 125.87శాంసుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ ఉత్పత్తులను సహేతుకంకానీ సబ్సిడీలపై అందిస్తోందని అమెరికా వాదిస్తోంది. క్రిస్టలైన్ సిలికాన్ ఫోటోవాల్టాయిక్ సెల్స్‌పైనా విభిన్న సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇండోనేసియా, లావోస్‌నుంచి తెచ్చి అసెంబ్లింగ్ చేసినవాటిపైనా ఈ సుంకాలు వర్తిస్తాయని వెల్లడించింది. అమెరికా వాణిజ్యశాఖ ఇందుకు సంబంధించి సోలార్ ఫోటోవోల్టాయిక్‌సెల్స్‌పై సుంకాలు వేస్తామని ఇండియా, ఇండోనేసియా, లావోస్ దేశాలనుంచి వచ్చేవాటిపై ఈసుంకాలు తప్పవని ప్రకటించింది. ప్రస్తుతం విధించిన 10శాతం సుంకాలుకు సంబంధం లేదని, ఈ సుంకాలు వేరుగా ఉంటాయని ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. సోలార్ ప్యానెళ్ల దిగుమతులు అమెరికాకు 2024లో 792.6 మిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. అదే 2022లో 83.86 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ విచారణలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, జులై 6వ తేదీనుంచి ఈ సుంకాలు అమలుకువసానతయని ప్రకటించింది. ఈమూడుదేశాలనుంచి వచ్చే ఉత్పత్తులపై యాంటి డంపింగ్ డ్యూటి విధింపుపైనా అమెరికా వాణిజ్యశాఖ పరిశీలనచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.